



# విజయభాను






విశాఖపట్నం, శనివారం 21-07-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 295 పేజీలు : 8 వెల : 1 రూపాయి


# మీరిచ్చిన హామీలు మరిచారా?

- లోక్‌సభలో ప్రారంభమైన చర్చ
- ఏపీకి ప్రత్యేక హోదా పదేళ్లు కావాలని కోరింది మీ పార్టీ కాదా?
- విభజనలో సగం పాపం మీకూ ఉంది
- విభజనతో లాభపడింది తెలంగాణ.. నష్టపోయింది ఆంధ్రా..
- మద్దతిచ్చిన పార్టీలవారందరికీ ధన్యవాదాలు
- టీడీపీ ఎంపీ గల్లా జయదేవ్



దిల్లీ: విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు ఇచ్చిన ప్రత్యేకహోదా హామీ అమలులో విఫలమైన కేంద్ర ప్రభుత్వ వైఖరిని దేశవ్యాప్తంగా అందరికీ తెలియజెప్పాలన్న ఉద్దేశంతో తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై లోక్‌సభలో చర్చ ప్రారంభమైంది.

తెలుగుదేశం ఎంపీ గల్లా జయదేవ్ చర్చను ప్రారంభించారు. తొలుత భరత్ అనే నేను సినిమా స్టోరీ లైన్‌ను ఆయన వినిపించారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకోవడం ఎంత ముఖ్యమో ఆ సినిమాలో చూపించారని వివరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తీర్మానానికి మద్దతిచ్చిన పార్టీలందరికీ ధన్యవాదాలు. తొలిసారి లోక్‌సభకు ఎన్నికైన నాకు ఇంత గొప్ప అవకాశం దక్కినందుకు సంతోషంగా ఉంది.

అపనమ్మకం, ప్రాధాన్యం ఇవ్వకపోవడం, న్యాయపరమైన డిమాండ్లు, ధర్మపోరాటం అనే నాలుగు అంశాలపై ఏపీ అవిశ్వాసం ప్రవేశపెట్టింది. పార్లమెంటులో ప్రధాని ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడం జాతీయ సమస్య. అధిపత్యానికి, నైతికతకు జరుగుతున్న పోరాటం ఇది. అంతేగానీ కేంద్రానికి, ఏపీకి మధ్య ధర్మపోరాటం కాదు.

దేశంలో భాగమైన ఏపీకి కేంద్రం సరైన ప్రాధాన్యత ఇవ్వడం లేదు.

### కొత్తగా ఏర్పడింది తెలంగాణ కాదు.. ఏపీ

రాష్ట్ర విభజన తర్వాత కొత్తగా ఏర్పడింది ఆంధ్రప్రదేశ్... తెలంగాణ కాదు. విభజనలో భాగంగా ఆస్తులు తెలంగాణకు.. ఆంధ్రప్రదేశ్‌కు అప్పులు ఇచ్చారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు హైదరాబాద్‌లో అన్ని ప్రాంతాల వారు పెట్టుబడులు పెట్టారు. విభజన తర్వాత ఆ నగరం తెలంగాణలోనే ఉండిపోయింది. దీంతో ప్రధాన ఆదాయ వనరును ఏపీ కోల్పోయింది. ఏపీ పునర్విభజన బిల్లు ఆమోదం పొందడంలో కాంగ్రెస్‌తో పాటు భాజపా ప్రధాన పాత్ర పోషించింది.

ఇదే సభలో ఆ బిల్లును ఎలా ఆమోదించారో దేశం మొత్తం చూసింది. సమైఖ్యంగా ఉన్నప్పుడు ఆంధ్రప్రదేశ్ పొరుగు రాష్ట్రాలతో సమానంగా ఉండేది. ఇప్పుడు అన్నింటికంటే వెనుకబడి ఉంది. వ్యవసాయంలో కాస్త మెరుగ్గా ఉన్నా..

పారిశ్రామిక, సేవల రంగంలో అట్టడుగునే ఉంది. తలసరి ఆదాయంలోనూ తరువాయి 2లో..





## రాహుల్ నా కొడుకులాంటి వాడు

### రాహుల్ ప్రవర్తనను తప్పుపట్టారు .. ఇరు పక్షాల సభ్యులూ బాధ్యతగా వ్యవహరించాలి

### లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్



న్యూఢిల్లీ : అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా శుక్రవారం రాహుల్ గాంధీ సభలో ప్రవర్తించిన తీరును లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహాజన్ తప్పుపట్టారు. ప్రధానిని కౌగిలించుకోవడం, మళ్లీ వచ్చి కన్ను కొట్టడం హుందాగా లేదన్నారు. ప్రధానితో అలా ప్రవర్తించి ఉండాల్సింది కాదన్నారు. ప్రధాని స్థానంలో ఎవరున్నా ఆ పదవిని గౌరవించడం ముఖ్యమని, ఇది సభ్యులందరికీ వర్తిస్తుందన్నారు. అధికార, విపక్ష సభ్యులు బాధ్యతగా వ్యవహరించాలని హితవు పలికారు. రాహుల్ గాంధీ ఎంతో భవిష్యత్ ఉన్న నేతని, ఆయన తన కొడుకు లాంటి వాడంటూ రాహుల్ తప్పుల్ని ఎత్తిచూపడం తన బాధ్యతని స్పీకర్ అన్నారు. కాగా, విపక్ష నేత మల్లిఖార్జున ఖర్గేకు స్పీకర్ చురకలు వేశారు. సభలో? లేని కొత్త సంప్రదాయాలను సభ్యులకు నేర్పిస్తున్నారని ఆయనపై మండిపడ్డారు.

## శహభాష్ గల్లా.. చంద్రబాబు ప్రశంసల వర్షం



హైదరాబాద్: విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయంపై కేంద్రం తీరును ఎండగట్టిన తెదేపా గుంటూరు ఎంపీ గల్లా జయదేవ్‌ను ఏపీ ముఖ్యమంత్రి నారా తరువాయి 2లో..

## హోదా కుదరదు.. అభివృద్ధిపై దృష్టి పెట్టండి

### కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్

న్యూఢిల్లీ: ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా ఇవ్వలేమని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు.

లోక్‌సభలో శుక్రవారం అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా గురించి ఆంధ్రప్రదేశ్ మాట్లాడడం మానుకోవాలన్నారు. ఏపీ అభివ ృద్ధి కోసం, రాజధాని అమరావతి నిర్మాణం కోసం విడుదల చేసిన నిధుల వివరాలను మంత్రి తెలియజేశారు. కావాలంటే అధిక నిధులను విడుదల చేస్తామని ఆయన చెప్పారు.

ప్రత్యేక హోదా ఇవ్వాలని టీడీపీ డిమాండ్ చేస్తున్నదని, అయితే హోదా ఇవ్వడంలో కొన్ని ఇబ్బందులు ఉన్నాయని, 14వ ఫైనాన్స్ కమిషన్ కింద రాష్ట్రానికి 32 శాతం నిధులను విడుదల చేస్తామని, కానీ మేం అంతకన్నా ఎక్కువే విడుదల చేశామని, ఏపీ కోసం ప్రత్యేక ప్యాకేజీని కూడా రిలీజ్ చేసినట్లు రాజ్‌నాథ్ తెలిపారు.

ప్రత్యేక హోదా డిమాండ్‌ను వదిలేసి, రాష్ట్రాభివ ృద్ధిపై టీడీపీ ద ృష్టిపెట్టాలని ఆయన ఆ పార్టీని కోరారు. ఏపీ ఈ దేశంలో భాగమే అని, విభజన వల్ల ఆ రాష్ట్రం ఎదుర్కొంటున్న ఇబ్బందులు తరువాయి 2లో..








## సభలో మోదీని ఆలింగనం చేసుకున్న రాహుల్!

- మోదీతో సహా సభలోని సభ్యులంతా షాక్..
- ఆ తర్వాత చిరునవ్వులు



న్యూఢిల్లీ: భాజపా ప్రభుత్వంపై తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా పలు ఆసక్తికరమైన సంఘటనలు చోటు చేసుకున్నాయి. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల గాంధీ ప్రసంగం చేస్తుండగా.. ప్రధాని మోదీ చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. రాఫెల్ ఒప్పందంలో కుంభకోణం జరిగిందని ఆరోపించిన రాహుల్ గాంధీ.. తాను స్వయంగా ఫ్రాన్స్ అధ్యక్షుడుని కలిసి ఈ ఒప్పందం గురించి అడిగానని అన్నారు. ఇలాంటి ఒప్పందమేమీ భారత్‌తో చేసుకోలేదని ఫ్రాన్స్ అధ్యక్షుడు తనతో చెప్పారని రాహుల్ తెలిపారు. ఈ వ్యాఖ్యలు వినగానే ప్రధాని మోదీ నవ్వాపుకోలేకపోయారు.

ప్రధాని నరేంద్రమోదీపైనా, ఆయన ప్రభుత్వంపైనా రాహుల్‌గాంధీ తీవ్ర విమర్శలు గుప్పించారు. తన ప్రసంగం అంతా పూర్తయిన తర్వాత రాహుల్ చేసిన పనికి సభలోని వారే కాదు, ప్రత్యక్ష ప్రసారం చూస్తున్న వారూ ఆశ్చర్యపోయారు. ప్రసంగం ముగిసిన అనంతరం తరువాయి 2లో..




# ఆటో కార్మికులపై ఆర్టీఓ, ట్రాఫిక్ పోలీస్ దాడులకు నిరసనగా

## ఈనెల 24న భారీ ప్రదర్శన, సభ

విశాఖపట్నం : ఆటోకార్మికులపై జరుగుతున్న దాడులకు నిరసనగా జులై 24న నగరంలో భారీర్యాలీ, సభ జరుగుతుందని ఈరోజు ఎన్.పి.ఆర్.భవన్(సిఐటియు ఆఫీస్)లో జరిగి రౌండ్‌టేబుల్ సమావేశం తీర్మానం చేసింది. ఈ సందర్భంగా విశాఖ ఆటో రిక్షా కార్మికసంఘం(సిఐటియు) ప్రధానకార్యదర్శి డి.అప్పలరాజు, విశాఖజిల్లా ఆటో రిక్షా కార్మికసంఘం నాయకులు ఎస్.కె.రెహ్మాన్, ఆంధ్రప్రదేశ్ ఆటో డ్రైవర్స్& వర్కర్స్ ఫెడరేషన్ నాయకులు పడాలగోవింద్, సిఐటియు నగర నగర అధ్యక్షులు ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూ ప్రతిరోజు రాత్రి 12గంటలు దాటగానే పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడంతో అనేక ఇబ్బందులు పడుతున్నాం. లీటర్ పెట్రోల్ 42రూ॥లు, డీజిల్ 35రూ॥కి ఇవ్వచ్చు కాని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రల పన్నులకు కలిపి పెట్రోల్‌పై అదనంగా 40రూ॥లు, డీజిల్‌పై 36రూ॥లు అదనంగా వసూలు చేస్తున్నారు. ఆటో కార్మికులపై ఆర్‌టిఓ అధికారులు జులై నెలలో స్పెషల్‌డ్రైవ్ పేరుతో విశాఖనగరంలో ఆటోలను ఆర్టీఓ అధికారులు ఎక్కడపడితే అక్కడ 6గురు కంటే ఎక్కువగా ఉంటే ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌పోర్టు కమీషనర్‌గారు వాహనాలను సీజ్ చేయమని ఆర్టీఓ అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. ఎక్కడో జరిగిన ప్రమాదాలకు మన ఆటో కార్మికులే కారణమని ఆటోలను సీజ్‌చేస్తున్నారు. ఇప్పుడు ఆటో రోడ్లపై నడపాలంటే ఏ సందులో నుండి ఏ ఆర్టీఓ అధికారి వస్తున్నారో తెలియని పరిస్థితి. ఆటోలో అదనంగా వున్న పాసింజర్లను దించేసి తక్షణమే ఆటోలపై కేసులు పెట్టి డిపోలకు, యార్డులకు తరలించి 3రోజుల పాటు ఆటోలను మనం ఫైన్లు కట్టినా విడుదల చేయమని ఆర్టీఓ అధికారులు మొండిగా ప్రవర్తిస్తున్నారు. అధికారులను మనం ఎంత బతిమాలిన ఆటోలో ఉన్న పాసింజర్లు, వృద్ధులు, పిల్లలు, వికలాంగులును నడిరోడ్డుపై దించి ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారు. విశాఖనగరంలో మన ఆటోకార్మికులం సుమారుగా 40వేల మంది రోజుకి కొన్ని లక్షలమంది ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. రోజువారి ఫైనాన్స్‌లు, బ్యాంకులోన్లు, నెలవారివడ్డీలు అప్పులతో ఆటోలను కొనుక్కొని మన రెక్కల కష్టంతో జీవిస్తున్న మనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్రతకనివ్వడం లేదు. ప్రతిరోజు



ఒకవైపు ట్రాఫిక్‌పోలీస్‌వారు ఈ-చలానా పేరుతో మన ఆటో కార్మికులకు తెలియకుండా ఆటోలకు ఫోటోలు తీసి ఏఒక్క తప్పు చేయకపోయినా మినిమంగా 1035రూ॥లు ఫైన్లు కట్టాలని నోటీసులు ఇళ్ళకు పంపుతున్నారు. ఒకవైపు ప్రతిరోజు ఆర్టీఓ డిపార్టుమెంట్‌వారు తెల్లవారకముందే రోడ్లపైకి వచ్చి వేలాదిరూపాయలు అక్రమ కేసులు వ్రాసి మన ఆటో కార్మికులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారు. సార్ ఇదేమిన్యాయం అని అడిగితే ఫైన్ అయిన కట్టండి, లేకపోతే ఆటో అయిన వదిలి వెళ్ళిపోండని మొండిగా వ్యవహరిస్తున్నారన్నారు. మనపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా నగరంలో జులై 24న జరిగే భారీ ప్రదర్శన, సభలో ఆటో కార్మికులంతా పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమానికి విశాఖ ఆటోరిక్షా కార్మికసంఘం(సిఐటియు) నగర అధ్యక్షులు పి.రాజ్‌కుమార్, విశాఖజిల్లా ఆటోరిక్షా కార్మికసంఘం నాయకులు కె.సింహాద్రి, ఆటో యూనియన్ నాయకులు లంకగోవింద్, దుర్గా మల్లేష్, అధిక సంఖ్యలో స్టాండ్ నాయకులు పాల్గొన్నారు.

# నేటి నుంచి 'సత్యభామ' యువ నృత్యోత్సవం

### - 22న మంజుభార్గవికి 'సత్యభామ' జీవన సాఫల్య పురస్కారం

విశాఖపట్నం:'సత్యభామ' యువ నృత్యోత్సవం పేరిట నటరాజ్ మ్యూజిక్ అండ్ డ్యాన్స్ అకాడెమీ నిర్వహించే ఆరవ అంతరవ అంతర్జాతీయ భారతీయ నృత్య సంరంభం శుక్రవారం సాయంత్రం నుంచి మూడు రోజులపాటు కళాభారతిలో జరుగనుంది. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు, ది డ్యాన్స్ ఇండియా ఆంగ్ల మాసపత్రిక సంపాదకులు బత్తిన రంగ విక్రమ్ కుమార్ (విక్రమ్ గౌడ్) సంచాలకత్వంలో జరిగే ఈ ఉత్సవాలలో దేశం నలు చెరగుల నుంచి హాజరయ్యే కళాకారులు కూచిపూడి, భరతనాట్యం, కథక్, మోహినీయాట్టం ప్రదర్శనలివ్వనున్నారు. ఉత్సవాల ముగింపు రోజైన 22వ తేదీన శిఖరాయమానమైన కూచిపూడి నాట్య కారిణి 'పద్మశ్రీ' డాక్టర్ కె. శోభా నాయుడును 'సత్యభామ జీవన సాఫల్య పురస్కారం'తో నిర్వాహకులు,అతిథులు సత్క రిస్తారు. ప్రతి రోజూ సాయంత్రం 6:30 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఉత్సవాలలో మొత్తం 30 ప్రదర్శనలు ఏర్పాటు చేసినట్టు ఉత్సవ సంచాలకులు విక్రమ్ వివరించారు. తాము ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి నిర్వహించే ఈ ఉత్సవాలను కళాప్రియులు ఉచితంగా తిలకించే అవకాశం కల్పించామని ఆయన పేర్కొన్నారు.

ప్రేక్షకులు సకాలంలో సీట్లలో కూర్చొని తమ మొబైల్ ఫోన్లను నిశ్శబ్దమాధ్యమంలో ఉంచి కార్యక్రమం ఆద్యంతం క్రమశిక్షణతో నిర్వహించే యజ్ఞంలో సహకరించాల్సిందిగా ఆయన కోరారు.

## కష్టపడి చదివితే ఉన్నత శిఖరాలను అధిరోహించగలం

భీమునిపట్నం : స్థానిక అంబేద్కర్ స్కూల్‌లో శుక్రవారం విద్యార్థులకు తమ స్ఫూర్తి గురించి అవగాహన సదస్సు నిర్వహించారు. కష్టపడి చదివి నట్లయిన ఉన్నత శిఖరాలను అధిరోహించగలమని 24లి7 చారిటబుల్ ట్రస్ట్ శివ ప్రసాద్,హరిచందన అన్నారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ కష్టపడితేనే ఫలితం దక్కుతుందని అన్నారు. హరిచందన కష్టపడి చదివి ఈ రోజు ఢిల్లీ లో హెయిర్ లైన్స్ లో

టెక్నిషియన్ జాబ్ లో అవకాశం వచ్చినట్లు తెలిపారు. ఆమె ను ప్రతి ఒక్కరు స్ఫూర్తి గా తీసుకోవాలని కోరారు. హరిచందన మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి కష్టపడి చదివాను. కాబట్టి ఈ రోజు ఈ జాబ్ సంపాదించుకున్నానని చెప్పారు. విద్యార్థులతో ఈ విధంగా మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు ప్రధానోపాధ్యాయులుకు వుయ్ కేర్ యు సంస్థ తరపున ధన్యవాదాలు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో వుయ్ కేర్ యు సంస్థ ఇన్ ఛార్జ్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి, సభ్యులు వెంకటలక్ష్మి,సూరి,మేరి తదితరులు పాల్గొన్నారు.

# లారీ యజమానులు సహకరించాలి

### జాయింట్ కలెక్టర్ మల్లికార్జున

కాకినాడ: లారీ సమ్మె సందర్భంగా నిత్యావసర సరుకుల రవాణాకు అత్యవసర సేవలకు అంతరాయం లేకుండా చూడాలని జాయింట్ కలెక్టర్ మల్లికార్జున లారీ యజమానుల సంఘం ప్రతినిధులు కోరారు శుక్రవారం ఉదయం కలెక్టరేట్ కోర్టు హాలులో జెసి,ఎ. మల్లికార్జున రవాణా పోలీసు పౌరసరఫరాల మార్కెటింగ్ తదితర శాఖల అధికారులు జిల్లా లారీ యజమానుల సంఘం ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిత్యావసర సరుకుల రవాణాకు సమ్మె చేస్తున్న లారీ యజమానుల సంఘాలు ఎటువంటి అవాంతరాలు కలుగకుండా సహక రించాలని ఎవరైనా ఆటంకాలు ఇబ్బందులు కలుగు చేస్తే ఎస్మా చట్టం కింద చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు నిత్యవసర సరుకులను ఎవరైనా ఆటంకపరచాలని పూను కుంటే అదుపులోకి తీసుకోవాలని పోలీసులను ఆదేశించారు సరుకుల స్టేజి- 2 రవాణా దాదాపు పూర్తయిందని అవసరమైనచోట్ల మునిసిపాలిటీలు ఇతర శాఖల ట్రాక్టర్ల సేవలను వినియోగించుకోవాలని డిఎస్ఓకు సూచించారు అవసరమైతే కూరగాయలు ఎరువులు రవాణాకు ఆర్టీసీ గూడ్స్ వాహనాలను అందుబాటులో ఉంచాలని ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌ను కోరారు ఇతర ప్రాంతాల నుండి దిగుమతి చేసుకునే మిర్చి టమోటా బంగాళదుంప రవాణా చేసే వాహనాలను సమ్మె నుండి మినహాయించాలని లారీ యజమానుల సంఘాన్ని కోరారు పెట్రోల్ డీజిల్ ఎల్పిజి సిలిండర్ల రవాణాకు విజయవాడ విశాఖపట్నం రాజమండ్రిలో ట్రాన్స్పోర్ట్ సంఘాలు మినహాయింపు పాటిస్తున్నాయని అలాగే కాకినాడలో కూడాలారీ ఓనర్లు సహకరించాలని కోరారు రైతులకు ఎరువులు విత్తనాల సరఫరాకు విఘాతం కలగకుండా చూడాలన్నారు లారీ ఓనర్ల సంఘాల సమ్మె డిమాండ్ల పరిష్కారం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ స్థాయిలో ఉన్నందున జిల్లా సంఘం సమర్పించిన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. ఈ సమావేశంలో ఉప రవాణా కమిషనర్ సిరి ఆనంద్, ఆర్.టి.సి రీజనల్ మేనేజర్ సి హెచ్ రవికుమార్, కాకినాడ ఆర్.డి.ఓ రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

## మూతపడిన అగ్నిమాపక కేంద్రం


రావికమతం : మండలంలోని గర్నికం అగ్నిమాపక కేంద్రం మూతపడింది. మండలంలో 24 పంచాయతీల పరిధిలో ఎక్కడ అగ్ని ప్రమాదం జరిగినా నిరుపయోగంగా మారింది. ఈ కేంద్రాన్ని వినియోగంలోనికి తెచ్చేందుకు ఇటు అధికారులు, అటు ప్రజాప్రతినిధులు ఎటువంటి ప్రయత్నం చేయకపోవడం దారుణం. గర్నికం కేంద్రంలో వాహనం మరమ్మత్తులకు గురైంది. పరికరాలు కూడా అంతంత మాత్రంగానే పని చేస్తున్నాయి. ట్యాంకులో నీరు నిల్వ ఉండక ఎక్కడ అగ్ని ప్రమాదం జరిగినా నూతుల వద్దకు పరుగులు తీసేవారు. కాంట్రాక్టు ముగియడంతో గుత్తేదారు లారీ తీసుకొని వెళ్లిపోయారు. కొత్తగా కాంట్రాక్టర్ తీసుకున్న గుత్తేదారుడు ఇంత వరకు కానరాలేదు. నీళ్ల ట్యాంకు లేకపోవడంతో సిబ్బంది కూడా రావడం లేదు. ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు జరిగితే చోడవరం నుంచి కాని మాడుగుల నుంచి కానీ వాహనాలు వచ్చి అదుపు చేయాల్సి వస్తోంది. అక్కడి నుంచి వాహనం వచ్చేలోగా ఆస్తులు అగ్నికి ఆహుతవుతున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రావికమతం అగ్నిమాపక కేంద్రం పని చేసేలా చూడాలని పలువురు కోరుతున్నారు.

## పెరుగుతున్న రావణాపల్లి నీటి మట్టం

### వచ్చే నెల మొదటి వారంలో సాగు నీరు విడుదల

గొలుగొండ : రావణాపల్లి రిజర్వాయర్‌లో గత ఏడాది కన్నా ఈ ఏడాది నీటి నిల్వలు పెరిగాయి. మండలంలో నర్సీపట్నం, గొలుగొండ మండలాలకు చెందిన 14 గ్రామాలకు చెందిన సుమారు 2668 ఎకరాలకు సాగు నీరు అందించేందుకు రిజర్వాయర్ నిర్మాణం చేపట్టారు. అయితే వచ్చే నెల మొదటి వారంలో సాగు నీరు విడుదలకు నీటిపారుదలశాఖాధికారులు, రైతులు, చైర్మన్ లాలం చిన అప్పారావులు కలిసి చర్చించినట్లు జేఈ చెప్పారు. అయితే ఏటా ఖరీఫ్‌లో సాగు నీరు ఆగస్టు నెలలో మొదటి ఆదివారం నీరు విడుదల చేస్తుంటారు. ప్రతీ ఏటాలానే ఈ ఏడాది నీటిమట్టం ఆశాజనకంగా ఉండటంతో వచ్చే నెల మొదటి ఆదివారంలో నీటి విడుదలకు అధికారులు రైతులు సిద్ధమౌతున్నారు. అలాగే ప్రస్తుతం వరి ఆకు మడులు వరి నాట్లు వేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో రైతులు నీటి విడుదల చేస్తే దమ్ములు పట్టేందుకు సిద్ధంగా ఉన్నారు. రిజర్వాయర్‌లో రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు కృషితో సుమారు రూ.కోటి నిధులతో చెరువు గర్భంలో పూడిక తొలగించడంతో ఈ ఏడాది నీటిమట్టం పెరిగిందని ఇరిగేషన్ జేఈఈ రవికుమార్ తెలిపారు.

# వరల్డ్ చెస్ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్ పోటీలకు నింజాస్ క్రీడాకారులు



నర్సీపట్నం : వరల్డ్‌చెస్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు విశాఖజిల్లా నర్సీపట్నం నింజాస్ అకాడమీకి చెందిన ముగ్గురు బాక్సర్లు ఎంపికయ్యారు. మండలంలోని వేములపూడి మోడల్ పాఠశాలకు చెందిన పాడిశెట్టి శ్రీవినీలా(45కేజీ విభాగం), నర్సీపట్నం ప్రభుత్వ బాలికల హైస్కూల్‌కు చెందిన బత్తుల మిహిం, నాగశ్రీ గంగోత్రి (55కేజీలు), కోలుగుల కృష్ణవేణి(65కేజీలు) ఎంపికైన వారిలో ఉన్నారు. గతంలో జాతీయ చెస్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ పోటీల్లో ప్రతిభ కనబర్చి మెడల్స్ తీసుకువచ్చి ఈ వరల్డ్ చెస్ బాక్సింగ్ టోర్నమెంట్‌కు ఎంపికైనట్లు కోచ్ కె.అబ్బు తెలిపారు. నర్సీపట్నం మున్సిపల్ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, నింజాస్ అకాడమీ చైర్మన్ వెలగా నారాయణ రావు, వారిని అభినంధించారు. ఆంధ్రప్రదేశ్ టీమ్ మొత్తం నలుగురు బాలికలు జూనియర్, సీనియర్స్ పాల్గంటున్నారని తెలిపారు. అందులో ముగ్గురు నర్సీపట్నం బాక్సర్లు అవడం మంచి అవకాశమన్నారు. టోర్నమెంట్ పశ్చిమబెంగాల్ లోని కలెకత్తా స్పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా సెంటర్‌లో ఈ నెల 23 నుంచి 29 వరకు జరుగుతాయన్నారు. టోర్నమెంట్ ఇండియన్ చెస్ బాక్సింగ్ అసోసియేషన్ నిర్వహిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా డైరెక్టర్లు రత్నకుమారి, బాతుల శ్యామల పాల్గొన్నారు.

## కులధృవీకరణ పత్రాలు అందజేయాలి

నర్సీపట్నం : నర్సీపట్నం నియోజకవర్గంలో తూర్పు కాపులకు కుల దృవీకరణ పత్రాలు ఇవ్వడంలో రెవెన్యూ అధికారులు తాత్సారం చేస్తున్నారని తూర్పు కాపుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అప్పన వెంకటరమణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం జిఒ జారీ చేసినప్పటికీ తూర్పు కాపులకు సర్టిఫికేట్లు ఇవ్వడం లేదన్నారు. జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో సర్టిఫికేట్లు జారీ చేస్తున్నప్పటికీ నర్సీపట్నంతో పాటు పాయకరావుపేట నియోజకవర్గంలో కూడా దృవీకరణ పత్రాలు ఇవ్వడం లేదన్నారు. దీని వల్ల విద్యార్థులు, ఉద్యోగులు అనేక అవకాశాలను కోల్పోవాల్సి వస్తుందన్నారు. కావున అధికారులు స్పందించి తూర్పు కాపులకు దృవీకరణ పత్రాలు ఇవ్వాలని కోరారు.

**మొదటి పేజీ తరువాయి**

## మీరిచ్చిన హామీలు మరిచారా?

ఏపీ వెనుకబడే ఉంది.

***మోదీ.. మీరిచ్చిన హామీలు గుర్తులేవా..?***

కాంగ్రెస్ తెలుగుతల్లిని రెండుగా చీల్చి రాష్ట్ర విభజన చేసిందని మోదీ అప్పట్లో అన్నారు. కాంగ్రెస్ తల్లిని చంపేసి బిడ్డను బతికించిందని వ్యాఖ్యానించారు. అయితే విభజన పాపంలో భాజపాకు సగం పాత్ర ఉంది. గతంలో ప్రధానిగా ఉన్న మన్మోహన్ సింగ్ రాజ్యసభలో ఇచ్చిన హామీపై ప్రస్తుత ప్రధాని మోదీకి గౌరవం ఉందా?. ప్రత్యేక హోదా ఐదేళ్లు కాదు.. పదేళ్లు కావాలని మీ పార్టీ సభ్యులే డిమాండ్ చేసిన సంగతి గుర్తుందా?. తిరుపతి, నెల్లూరు సభల్లో మీరిచ్చిన హామీలు గుర్తున్నాయా?. 14వ ఆర్థిక సంఘం ప్రత్యేక హోదా ఏ రాష్ట్రానికి ఇవ్వొద్దని చెప్పిందని కేంద్రం చెబుతోంది. ఇది పూర్తిగా అసంబద్ధం. మేమెప్పుడూ అలా చెప్పలేదని 14వ ఆర్థిక సంఘానికి ప్రాతినిధ్యం వహించిన గోవిందరావు చెప్పారు. ప్రధాని, ఆర్థిక మంత్రి అవాస్తవ విషయాలను గమనించాలి. మీకు చేతులు జోడించి నమస్కరిస్తున్నా.. మాకు ప్రత్యేక హోదా ఇవ్వండి.

***పటేల్ విగ్రహానికి రూ.3,500కోట్లు.. రాజధానికి వెయ్యి కోట్లా..***

భాజపా మమ్మల్ని ఈశాన్య రాష్ట్రాలతో సమానంగా చూస్తోంది తప్ప.. దక్షిణాది రాష్ట్రాలతో కాదు. పోలవరానికి ఇచ్చే నిధులు విభజన చట్టంలోని సెక్షన్-90 కింద ఇచ్చేవి. ఏపీకి ఇచ్చిన ప్రతి రూపాయి కూడా విభజన చట్టంలో భాగంగా ఇచ్చినదే. ఆ నిధులన్నీ కచ్చితంగా ఇచ్చి తీరాల్సినవే. ఎంతో ఉదారంగా సాయం చేశామని చెప్పడం శుద్ధ అబద్ధం. మహారాష్ట్రలో ఛత్రపతి శివాజీ విగ్రహానికి రూ.3వేల కోట్లు, గుజరాత్‌లో పటేల్ విగ్రహానికి రూ.3,500కోట్లు ఇచ్చారు. మా రాజధాని నిర్మాణానికి ఇచ్చింది మాత్రం వెయ్యి కోట్లు. పోలవరానికి రూ.58,600 కోట్లయితే.. రూ.6వేల కోట్లు మాత్రమే ఇచ్చారు. దిల్లీ కంటే పెద్దది, ఉత్తమమైన రాజధాని నిర్మిస్తామని ప్రధానే స్వయంగా హామీ ఇచ్చారు. ఆయనిచ్చిన హామీతో రైతులంతా ముందుకొచ్చి ఉదారంగా భూములిచ్చారు.

***సమయం విషయంలోనూ వివక్ష వద్దు***

గల్లా జయదేవ్ మాట్లాడుతున్న సమయంలో స్పీకర్ సుమిత్రా మహాజన్ కలగజేసుకుని.. ప్రసంగం ముగించాలని సూచించారు. ఇప్పటికే ఎక్కువ సమయం తీసుకున్నారని అన్నారు. దీనిపై జయదేవ్ స్పందిస్తూ.. సమయం విషయంలోనూ తమను వివక్షకు గురి చేయొద్దని కోరారు.

## హోదా కుదరదు.. అభివృద్ధిపై దృష్టి పెట్టండి

తెలుసని, ఏపీకి మద్దతు ఇస్తామని రాజ్‌నాథ్ చెప్పారు.

***సభ్యుల ఆందోళన.. స్పీకర్ ఆగ్రహం***

అవిశ్వాసంపై రాజ్‌నాథ్ ప్రసంగిస్తుండగా తెదేపా సభ్యులు అడ్డు తగిలారు. ఆయన ప్రసంగానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్పీకర్ పోడియం వద్దకు చేరుకొని వారు నినదించడంతో సభలో గందరగోళం నెలకొంది. దీంతో సభను 15 నిమిషాల పాటు (4.30 గంటలకు) వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ సుమిత్రా మహాజన్ ప్రకటించారు. సభ ప్రారంభమైన తర్వాత తెదేపా సభ్యులపై స్పీకర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. అనంతరం రాజ్‌నాథ్ తన ప్రసంగాన్ని కొనసాగించారు.

## శహభాష్ గల్లా..

చంద్రబాబు నాయుడు ప్రశంసించారు. గల్లా ప్రసంగంపై ఆయన స్పందిస్తూ ట్వీట్ చేశారు. 'ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయాన్ని అవిశ్వాస తీర్మానంపై జరిగిన చర్చలో గల్లా జయదేవ్ సమగ్రంగా చూపించారు. ఐదు కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్ష మేరకే మేం ఈ పోరాటం చేస్తున్నాం. ఏపీ ప్రత్యేక హోదా కింద 2014లో ప్రధాని మోదీ ఏమైతే హామీలు ఇచ్చారో వాటిని పూర్తి చేయమని మేం డిమాండ్ చేస్తున్నాం' అని చంద్రబాబు నాయుడు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. విభజన సమయంలో ఏపీకి జరిగిన అన్యాయంపై గల్లా గళమెత్తారు. అవిశ్వాస తీర్మానంపై చర్చ సందర్భంగా గల్లా మాట్లాడుతూ మీరు ఇచ్చిన హామీలను మరిచిపోతారా? అంటూ భాజపా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

## సభలో మోదీని ఆలింగనం చేసుకున్న రాహుల్!

తాను ఉన్న చోటు నుంచి ప్రధాని మోదీ వద్దకు వెళ్లిన రాహుల్ ఆయనను ఆలింగనం చేసుకున్నారు. ఈ హఠాత్పరిణామంతో మోదీ కూడా ఆశ్చర్యపోయారు. మోదీని ఆలింగనం చేసుకుని తిరిగి వెళ్లిపోతున్న అనంతరం రాహుల్‌ను వెనక్కి పిలిచిన మోదీ.. కరచాలనం చేసి ఆయన భుజంపై తట్టారు. తర్వాత తన స్థానంలోకి వెళ్లి కూర్చొన్న రాహుల్ తోటి సభ్యులు ఏదో అడగటంతో కన్ను కొడుతూ కనిపించారు. ప్రధాని నరేంద్రమోదీని, రాహుల్ ఆలింగనం దృశ్యాలు ప్రస్తుతం సామాజిక మాధ్యమాల వేదికగా హల్‌చల్ చేస్తున్నాయి.


***అది చైనాకు కూడా సాధ్యం కాలేదు..***

సంస్కరణలతో భారత్‌ను ప్రపంచ పెట్టుబడుల ఆకర్షణ కేంద్రంగా మార్చాం. గత ప్రభుత్వ హయాంలో జీడీపీ నేల చూపులు చూసేది, ద్రవ్యోల్బణం పైకి చూసేది. మా ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ పరిస్థితిని మార్చాం. మా హయాంలో 150 బిలియన్ డాలర్ల ఎఫ్‌డీఐలు వచ్చాయి. దేశంలో 120కి పైగా మొబైల్ తయారీ యూనిట్లు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఆర్థిక నేరగాళ్ల ఆట కట్టించేందుకు బిల్లు తెచ్చిన ప్రభుత్వం మాదే. క్షిపణి సాంకేతిక నియంత్రణ మండలిలో భారత్ చోటు దక్కించుకుంది. అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనాకు కూడా అది సాధ్యం కాలేదు.

***కఠిన చట్టాలు తెండి..***

దేశానికి ప్రజాస్వామ్యం తెచ్చింది తామేనని కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారు. మాగ్నా కార్టా కంటే ముందే బసవన్న ప్రజాస్వామ్యం భావనను పరిచయం చేశారు. ఈశాన్య భారతంలో శాంతిభద్రతలు నియంత్రణలో ఉన్నాయి. సరిహద్దుల్లో చొరబాట్లను నియంత్రించాం. వామపక్ష తీవ్రవాదాన్ని అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. నాగాల ఉద్యమానికి సంబంధించి పరిష్కారం కోసం ప్రయత్నిస్తున్నాం. పఠాన్‌కోట్‌లో ఉగ్రవాదుల చొరబాటు యత్నాన్ని సైన్యం సమర్థంగా తిప్పికొట్టింది. ఇవాళ సభ్యులు కొందరు మూకస్వామ్యం గురించి ప్రస్తావించారు. శాంతి భద్రతలు రాష్ట్రాల పరిధిలోనివి. మూకస్వామ్యాన్ని అడ్డుకునేందుకు అవసరమైతే కఠిన చట్టాలు తీసుకురండి అని రాష్ట్రాలకు రాజ్‌నాథ్ సింగ్ సూచించారు.

# కార్టూనిస్ట్ రాముకి అంతర్జాతీయ అవార్డు



అమలాపురం : కెనడా దేశంలో తెలుగు వారిచే నడపబడుతున్న తెలుగుతల్లి అంతర్జాల మాస పత్రిక ప్రపంచవ్యాప్తంగా వివిధ కళాకారులకు నిర్వహించిన పోటీలలో వ్యంగ్య చిత్రలేఖనం (కార్టూనింగ్) విభాగంలో అమలాపురం రూరల్ బండారులంక గ్రామానికి చెందిన ప్రముఖ కార్టూనిస్ట్ మాడా రాము కార్టూన్ ఎంపికైంది. శ్రీమతి రాయవరపు జయలక్ష్మి నరసింగరావు స్మారక అవార్డుకు ఎంపిక చేసిన 12 మంది తెలుగు కార్టూనిస్ట్‌లలో రాము కూడా ఉన్నారు. అంతర్జాలం యొక్క ఆధిపత్యం నిర్వీర్యం మవుతున్న గ్రంథాలయ వ్యవస్థపై సామాజిక స్పృహతో వ్యంగ్యంగా గీసిన రాము కార్టూన్‌కి ఈ అవార్డ్ లభించింది. ఈ కార్టూన్ తెలుగుతల్లి కెనడా మాసపత్రికలో జులై 2018 సంచికలో ప్రచురితమైంది. వృత్తిరీత్య అమలాపురం ఆదిత్య జూనియర్ కళాశాలలో ఇంగ్లీష్ అధ్యాపకునిగా పనిచేస్తున్న రాము ఇప్పటి వరకు 4000కు పైబడి కార్టూన్స్ గీసి, అనేక జాతీయ రాష్ట్ర స్థాయి బహుమతులను అందుకున్నాడు. అంతర్జాతీయ అవార్డునందుకున్న కార్టూనిస్ట్ మాడా రాముని కోనసీమ చిత్రకళాపరిషత్ వ్యవస్థాపక అధ్యక్షులు కొరసాల సీతరామస్వామి, ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ నల్లమిల్లి శేషారెడ్డి, ప్రిన్సిపాల్ పిఎస్‌వి. చలపతిరావు, సాహితి మిత్ర మండలి అధ్యక్షులు రేకపల్లి శ్రీనివాసమూర్తి, వాకర్స్ క్లబ్ అంతర్జాతీయ గౌరవ సలహదారుడు డా॥ డి.రామచంద్రరావు, కోనసీమ దేవాంగ సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు చింతా శంకరమూర్తి తదితరులు రాముని అభినందించారు.

# రాయితీపై కాకిజొన్న విత్తనాలు

రోలుగుంట : మండలంలోని రైతులకు 75శాతం రాయిపై కాకిజొన్న విత్తనాలను సరఫరా చేస్తున్నామని మండల పశువైద్యాధికారి అనిల్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రోలుగుంట మండలానికి సంబంధించి 2టన్నుల విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఒక్కొక్క రైతుకు ఐదు కిలోల కాకిజొన్న విత్తనాలను 75శాతం రాయితీపై రూ.73లపై అందిస్తున్నామని తెలిపారు. మండలంలో ఈ విత్తనాలు కావలసిన రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు తమ ఆధార్ నంబర్‌తో విత్తనాలను పొందాలని కోరారు.

# అకడమిక్ డీన్‌గా ఎం.వి.ఆర్ రాజు

ఉత్తర్వులు అందజేసిన వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



ఆంధ్రవిశ్వవిద్యాలయంః ఏయూ అకడమిక్ డీన్‌గా సైకాలజీ విభాగ ఆచార్యులు ఎం.వి.ఆర్ రాజు నియమితులయ్యారు. శుక్రవారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తన కార్యాలయంలో ఆచార్య రాజుకు ఉత్తర్వులు అందజేసి అభినందించారు. అనంతరం ఆచార్య ఎం.వి.ఆర్ రాజు అకడమిక్ డీన్‌గా పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఆచార్య రాజును వర్సిటీ అధికారులు, ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై అభినందించారు.



*యోగా విభాగాధిపతిగా రమేష్ బాబు*

ఏయూ యోగా కేంద్రం విభాగాధిపతిగా డాక్టర్ కె.రమేష్ బాబు నియమితులయ్యారు. శుక్రవారం ఉదయం వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తన కార్యాలయంలో రమేష్ బాబుకు నియామక ఉత్తర్వులను అందజేసి అభినందించారు.

ఆచార్య రమేష్ బాబు అనంతరం యోగా కేంద్రంలో పదవీ బాధ్యతలను స్వీకరించారు. డాక్టర్ రమేష్ బాబును పలువురు ఆచార్యులు అభినందించారు.

## వ్యర్థ పదార్థాల పునర్వినియోగంపై కార్యశాల



విశాఖపట్నం : నైపుణ్య మంత్రిత్వ శాఖ వారి ఆధ్వర్యంలో జరుగుతున్న స్వచ్ఛతా పక్షోత్సవాలలో భాగంగా, ఆరిలోవలోని స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్ లో శుక్రవారం వ్యర్థ పదార్థాల పునర్వినియోగంపై కార్యశాల నిర్వహించారు. ప్రముఖ సమాజ సేవకుడు బీ.వెంకట రమణ ముఖ్య అతిథిగా పాల్గొని, దేశంలో ఇబ్బడిముబ్బడిగా రోజురోజుకూ పెరిగిపోతున్న చెత్తను విభిన్నంగా వినియోగించుకోగలిగితే స్వచ్ఛతా కార్యక్రమాలకు చేయూతనిచ్చే వాళ్ళం కాగలమని అన్నారు. అధ్యాపకుడు రవి ఆధ్వర్యంలో ఎలక్ట్రికల్ శిక్షణ తీసుకుంటున్న విద్యార్థులు థర్మోకోల్, గుండీలు, ఎండుగడ్డి, సైకిల్ ఊచలు వంటి పారేసిన పదార్థాలతో చేసిన సబ్ స్టేషన్ మోడల్ ను ఆవిష్కరించారు. అహూతులందరిచే స్వచ్ఛతా ప్రతిజ్ఞ చేయించారు. 300 మంది విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 21 నుంచి హాస్పటల్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ సదస్సు

- 21 నుంచి హాస్పటల్ సేఫ్టీ మేనేజ్‌మెంట్ సదస్సు
- అంకోశా ఆడిటోరియంలో రెండు రోజుల పాటు నిర్వహణ
- ఎఫ్ఎస్ఏఐ వైజాగ్ ఛాప్టర్ ఛైర్మన్ లీలా ప్రసాద్




విశాఖపట్నంః ఆసుపత్రుల్లో ఫైర్, సేఫ్టీ మేనేజ్‌మెంట్‌పై ఫైర్ అండ్ సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వైజాగ్ చాప్టర్ ఆధ్వర్యంలో ఈ నెల 21, 22వ తేదీల్లో రెండు రోజుల పాటు సెమినార్ నిర్వహించనున్నట్లు సదస్సు ఛైర్మన్ కె.లీలా ప్రసాద్ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన సదస్సుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. జిల్లా పరిషత్ దరి అంకోశా ఆడిటోరియంలో ఈ సదస్సు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ మంత్రి కామినేని శ్రీనివాస్ హాజరవుతారన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సెమినార్‌లో ఫ్యానల్ డిస్కషన్‌లో దేశవ్యాప్తంగా ఈ రంగంలో నిపుణులైన 9 మంది పాల్గొని తమ ఐడియాలను వెల్లడిస్తారన్నారు. ప్రధాని మోడీ సురక్షిత్ భారత్ స్లోగన్‌కి అనుగుణంగా తమ సంస్థ సురక్షిత్ హాస్పటల్ అనే నినాదంతో దేశ వ్యాప్తంగా ఈ సదస్సులు నిర్వహించడం జరుగుతోందన్నారు. 21 తేదీ ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందన్నారు. హాస్పటల్‌లో సేఫ్టీ అనేది చాలా ముఖ్యమని అన్నారు. ప్రమాదాలు జరగకుండా హాస్పటల్ నిర్మాణ దశ నుంచి ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవాలి, ప్రమాదాలు జరిగినప్పుడు ఏవిధంగా ముందుకు వెళ్ళాలి, ఫైర్ అండ్ సేఫ్టీ ఎక్విప్‌మెంట్ ఏ విధంగా అమర్చాలి అనే అంశాలపై నిపుణులు సలహాలు, సూచనలు ఇస్తారన్నారు. ఇండియా 2001 నుంచి 2014 వరకు జరిగిన అగ్ని ప్రమాదాల్లో మూడు లక్షల మంది చనిపోయారన్నారు. భువనేశ్వర్, బొంబాయిలతో సహా విశాఖలో ఘోషాల్ ఆసుపత్రుల్లో అగ్ని ప్రమాదాలు సంభవించాయన్నారు. చాలా పేరుగాంచిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఇంకా ఫైర్, సేఫ్టీ ఎక్విప్‌మెంట్‌లు లేవన్నారు. తాము నిర్వహిస్తున్న సదస్సుకు ఫైర్, సేఫ్టీ విభాగం సహాయ, సహకారాలు అందజేస్తున్నారన్నారు. ఎక్విప్‌మెంట్ బిగించిన తరువాత దాని నిర్వహణ కూడా ఎలా చేపట్టాలి అనే అంశంపై కూడా ఈ సదస్సులో తెలియజేయడం జరుగుతుందన్నారు. ఇది అందరికీ ఉపయుక్తమైన సదస్సు అని తెలిపారు. ఫైర్ అండ్ సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ ఇండియాలో మొత్తం 20 చాప్టర్‌లు ఉన్నాయని, ఆరు వేల మందికి పైగా సభ్యులు ఉన్నారని తెలిపారు. వైజాగ్ చాప్టర్‌ను 2011లో ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఫైర్ అండ్ సెక్యూరిటీ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వైజాగ్ ఛాప్టర్ అధ్యక్షులు డి.రాజ గోపాలరెడ్డి, కార్యదర్శి సురేంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద విద్యార్థులకు సహాయం చేయడంలో ముందుండాలి



భీమునిపట్నం : నిరుపేద విద్యార్థులకు సహాయం చేయాలని జననీ సేవా సంఘం అధ్యక్షులు లయన్ వాయునందన రావు అన్నారు. స్థానిక జివిఎంసి ఉన్నత పాఠశాలలోని 60మంది విద్యార్థులకు ఉచిత బస్ పాస్ లను పొందడానికి అవసరమయిన ఆర్థిక సహాయం ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులకు సహాయం చేయడంలో భాగస్వాములు కావాలనీ అన్నారు. అనంతరం ఆర్టీసీ సిబ్బంది విద్యార్థులకు ఉచిత ఆర్టీసీ బస్ పాస్ లను అందించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జననీ సేవాసంఘం సభ్యులు సత్తరపు భవాని, సాయి, ఆర్టీసీ సిబ్బంది ఎల్.మురళి, ప్రకాష్, హెచ్.ఎం సింహాచలం, ఉపాధ్యాయులు సుజాత కుమారి, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

భీమునిపట్నం : తగరపువలస దగ్గర వలందపేట గ్రామ సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మ ృతి చెందాడు. పోలీసులు ఇచ్చిన వివరాల ప్రకారం ఆనందపురం మండలం, కల్లివానిపాలెంకు చెందిన డెక్కతి ఉట్టోడు(30) తన కుమార్తె కొండమ్మను తీసుకుని ద్విచక్రవాహనంపై తగరపువలస బయలుదేరారు. కాగా వలందపేట దగ్గరకు వచ్చేసరికి సన్యాసప్పడు అనే వ్యక్తి అడ్డదారిలో ఐరన్ లోడు తో రిక్షా తీసుకుని వస్తున్నాడు. అయితే ఎదురుగా వస్తున్న రిక్షా ను ఉట్టోడు వస్తున్న ద్విచక్రవాహనం బలంగా ఢీకొనడంతో అతను ధరించిన శిరస్త్రాణం జారిపడి అతను తలకు బలమైన గాయమయి అక్కడికక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఇతను ఎలక్ట్రీషియన్ గా పనిచేస్తున్నట్లు,ఇతనికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారని పోలీసులు తెలిపారు.

# సన్నంతల్లి చిన్నమ్మకు నిరుద్యోగుల సంతాపం




విశాఖపట్నంః నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తామని, నిరుద్యోగ భృతి కల్పిస్తామని ఎన్నికల ముందు ప్రభుత్వాలు వాగ్దానాలు గుప్పించి తీరా ఉద్యోగాల విషయం అడుగుతుంటే లేనిపోని అపవాదులు సృష్టించి జైళ్లపాలు చేస్తున్నారు. ఈ దౌర్జన్యం నశించాలని నిరుద్యోగులు అందరూ కలిసి ఛలో విజయవాడ కార్యక్రమాన్ని తలపెట్టారు.

ఈ కార్యక్రమానికి వెళ్తున్న డివైఎఫ్ఐ కార్యకర్తలు నిశ్చయించుకున్నారు. డివైఎఫ్ఐ కార్యకర్తల్లో కొందరిని ముందస్తుగా అరెస్టు చేసి మరికొందరివి విజయవాడ వెళ్తుండగా పోలీసులు దౌర్జన్యంగా అరెస్టు చేశి జైలుకు తరలించారు. అందులో డివైఎఫ్ఐ నాయకులు సన్నం మాధవ్ ఒకరు. తనయునిపై పోలీసులు దౌర్జన్యం తెలసుకుని, మనస్తాపం చెందిన ఆయన తల్లి సన్నం చిన్నమ్మ మంచం పట్టి అకాలమరణం చెందింది. ఈ విషయం తెలుసుకున్న సహ నిరుద్యోగులు రూ. 25 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇచ్చారు. ముందుగా చిన్నమ్మ ఫోటోవద్ద నివాళి అర్పించి, అరెస్టు పర్వంపై నిరసన తెలిపారు. అనంతరం తల్లి మృతికి బాధ్యులైన వారిపై వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నగర కార్యదర్శి యుఎస్ఎన్ రాజు, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి ఎస్. అప్పలరాజు, ప్రియాంక, నిరుద్యోగ నాయకులు ఎస్. లక్ష్మి, భరత్, తదితరులు పాల్కొన్నారు.

## ఆధునీకరించిన ఫ్యాకల్టీ క్లబ్ ప్రారంభం



ఆంధ్రవిశ్వవిద్యాలయంఃఫ్యాకల్టీ క్లబ్‌ను ఆధునీకరించారు. శుక్రవారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు ఆధునీకరించిన వసతులను ప్రారంభించారు.

ఫ్యాకల్టీ క్లబ్ సొంత నిధులు 3.5 లక్షలతో క్యాంటీన్ ఆధునీకరించి, శౌచాలయాలు, ప్రధాన సమావేశ మందిరం శీతలీకరించి, సభ్యులకు ఉపయుక్తంగా టెలివిజన్, ఫ్లోరింగ్, సిట్టింగ్ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె. నిరంజన్, ఫ్యాకల్టీ క్లబ్ ప్రెసిడెంట్ పి.విశ్వనాథం, సెక్రటరి పి.ప్రేమానందం, ట్రెజరర్ డి.అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో ఆచార్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆటల్లోను ముందుండాలి



భీమునిపట్నం : స్థానిక ఎస్ఎస్ఎయుపి పాఠశాల ఆవరణలో వుయ్ కేర్ యు సంస్థ ఆధ్వర్యంలో వర్మరాజు విద్యార్థులకు ఆట సామాగ్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఆర్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు వర్మరాజు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆటల్లోను ముందుండాలని అన్నారు. వుయ్ కేర్ యు సంస్థ కోఆర్డినేటర్ వెంపాడ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నేటి విద్యార్థుల కు చదువే ధ్యేయంగా ఉంటున్నారని చదువుతో పాటు ఆటల్లో కూడా ముందు ఉండాలని అన్నారు. అంతే కాదు ఈ రోజుల్లో చాలా మంది పిల్లలు టివి లకు సెల్ ఫోన్ లకు అంకిత మవుతున్నారని తెలిపారు.

అలాచేయకుండా కేరమ్ బోర్డు, చెస్ తదితర ఆటల్లో ఉండాలనే అభిప్రాయం తో ఈ ఆటసామాగ్రి ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం తగరపువలస ఏరియా లలో ఉన్న పాఠశాలలకు సుమారు రూ 20వేలు విలువ చేసే ఆటసామాగ్రి పంపిణీ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మండలం లోని మజ్జివలస గ్రామ టీడీపీ ఎమ్మెల్యే నీలాపు సూర్యనారాయణ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు గణపతిరావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రెడ్డిపిల్లి అప్పలరాజు, వి.వి గిరి,చిన్నారావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

టెండరు ప్రకటన నెం. eT-WAT-South-11-2018, తేదీ. 16.07.2018

**పని పేరు:** అరిగిపోయిన (వార్న్ అవుట్) ట్యాంపింగ్ టూల్స్ ఒరిజినల్ సైజునకు EWAC అల్లాయ్స్ యొక్క ఫ్లక్స్ కోర్డ్ వైరు బ్రాండు CPOA 517, 1.6MM వ్యాసం లేదా RDSO/ లక్నో వారి గుర్తింపు పొందిన/సిఫారసు చేయబడిన తత్ సమాన తయారీని ఉపయోగిస్తూ ప్రతిపాదించిన రీకండీషనింగ్ చేయుట.

**పని విలువ సుమారు:** ₹ 94,30,437.86, బయానా: ₹ 1,88,610.00, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 24 (ఇరవై నాలుగు) నెలలు

**టెండరు ముగింపు తేదీ మరియు సమయం:** 23.08.2018న 1330 గంటలకు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించబడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు / సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహాసీయటమైనది.

డివిజనల్ రైల్వే మేనేజరు (ఇంజనీరింగ్), వాల్తేరు

PR-253/J/18-19

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

విద్యుద్దీకరణ పని

(1) టెండరు ప్రకటన నెం. VSKP-ELECTG-18-19-WC-7-1, తేదీ. 16.07.2018

**పని పేరు:** వాల్తేరు డివిజన్‌లోని RV లైను నందు నెల్లిమర్ల, గొట్లాం, కూనేరు, జిమిడిపేట & లడ్డా స్టేషన్లు వద్ద మొదటి ఫుట్ ఓవర్ బ్రిడ్జి యొక్క విద్యుద్దీకరణ.

**టెండరు విలువ:** ₹ 7,20,830/-, బయానా: ₹ 14,420/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 2,360/-, పని పూర్తి చేయు కాలం: 90 రోజులు.

**పంపు సెట్లు & డి.జి సెట్లు ఆపరేషన్**

(2) టెండరు ప్రకటన నెం. VSKP-ELECTG-18-19-WC-7-2, తేదీ. 16.07.2018

**పని పేరు:** సీనియర్ సెక్షన్ ఇంజనీర్సు/సౌత్, డీజిల్ లోకోషెడ్, మర్రిపాలెం, నార్త్ పరిధీలో విశాఖపట్నం, నెల్లిమర్ల పంపుహౌస్ విజయనగరం సెక్షన్‌లో మరియు దూసి, శ్రీకాకుళం రోడ్, కోటాబొమ్మాళి మరియు నౌపడ శ్రీకాకుళం సెక్షన్‌లోను 2 సంవత్సరాలపాటు పంపు సెట్లు మరియు డిజిసెట్లు ఆపరేషన్ చేయుట.

**టెండరు విలువ:** ₹ 88,68,492/-, బయానా: ₹ 1,77,370/-, టెండరు డాక్యుమెంట్ ఖరీదు: ₹ 5,900/-, పని పూర్తి చేయు కాలం: 2 సంవత్సరములు.

టెండరు ముగింపు తేదీ & సమయం: 23.08.2018న 1330 గంటలు. **టెండరు తెరచు తేదీ & సమయం:** 23.08.2018న 1530 గంటలకు.


ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు పూర్తి సమాచారం లభించు వెబ్‌సైట్ http://www.ireps.gov.in

ఏదైన సవరణ జారీ చేయబడినదేమో తెలుసుకొనుటకు టెండరుదారులు వెబ్‌సైట్ గమనించగలరు.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీరు (G), వాల్తేరు

PR-254/J/18-19

# ఇంజనీరింగ్ కోర్సుల సీట్లు పెంపుదల చేయాలి



ఆంధ్రవిశ్వవిద్యాలయంః ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో సీట్లు పెంపుదల చేయడానికి కృషిచేయాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసెంబ్లీ మందిరంలో నిర్వహించిన బోర్డ్ ఆఫ్ స్టడీస్ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రతీ విభాగానికి అవసరమైన మౌళిక వసతులు, అదనపు భవనాల నిర్మాణాన్ని చేపట్టామన్నారు. సివిల్ ఇంజనీరింగ్, కంప్యూటర్ ఇంజనీరింగ్ విభాగాలకు నూతన భవనాలను ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. త్వరలో ప్రవేశాల సంఖ్యను పెంపుదల చేయడానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. అకమిక్ సెనేట్ సమావేశంలో వీటిని ప్రవేశ పెట్టే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు. అధ్యాపకుల నియామక ప్రక్రియ జరిగితే పూర్తిస్థాయిలో బోధన సిబ్బంది సమకూరి, బోధన మరింత పటిష్టంగా జరుగుతుందన్నారు.

వర్సిటీని సందర్శించే విజిటింగ్, హానరరీ ప్రొఫెసర్‌లను ప్రోత్సహించాలన్నారు. వర్సిటీకి వచ్చే విజిటింగ్ ప్రొఫెసర్లకు టిఏ, డిఏ అందించడం జరుగుతుందన్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ఆచార్యులకు ఈ సదుపాయాన్ని కల్పిస్తూ ప్రోత్సహించాలన్నారు.

పరిశోధన వ్యాసాలను పరిశీలనకు పంపే ఆచార్యులు అసోసియేట్ ప్రొఫెసర్, ప్రొఫెసర్ హోదాను కలిగి ఉండాలన్నారు. అసిస్టెంట్ ప్రొఫెసర్‌ల పేర్లు సూచించవద్దన్నారు. విశ్రాంత ఆచార్యులను పరిశీలనకు సూచించడం సరికాదన్నారు.

పీజీ, పిహెచ్‌డిలలో ప్రవేశాలకు అర్హతపై పూర్తి స్పష్టత ఉండాలన్నారు. దీనిని స్పష్టంగా నిర్వచించాలన్నారు. దీనిపై ఎటువంటి సందిగ్ధతకు తావివ్వవద్దన్నారు. రీసెర్చ్ గైడ్‌గా సూచించే విషయంలో ఎంతో జాగ్రత్త వహించాలన్నారు. నియమావళిని ఉల్లంఘించి ఎవ్వరినీ రీసెర్చ్ గైడ్‌గా సూచించవద్దన్నారు. కోర్సుల్లో సమానత(ఈక్వెవేలన్స్)పై స్పష్టత ఇవ్వాలన్నారు. సదరు అబ్యర్థి డిగ్రీ వర్సిటీ విభాగాలో అందించే కోర్సుకు సమానమా కాదా అనే విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలన్నారు. త్వరలో వర్సిటీ ఐఓస్ఓ గుర్తింపుకు వెళుతోందన్నారు. దీనికి అవసరమై రికార్డులను పూర్తిస్థాయిలో నిర్వహించాలన్నారు.

ఐక్యూఏసితో సమన్వయం చేస్తూ వీటిని పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని సూచించారు.

కార్యక్రమంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వీసీ ఆచార్య ఏ.రాజేంద్ర ప్రసాద్, రెక్టార్ ఆచార్య కె.గాయిత్రి దేవి, రిజిస్ట్రార్ ఆచార్య కె.నిరంజన్, అకడమిక్ డీన్ ఆచార్య ఎం.వి.ఆర్ రాజు తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, బిఓఎస్ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

# కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో బాలికలకు ఆత్మరక్షణ శిక్షణ




బాలికలకు శిక్షణ ఇచ్చిన ఎస్ఐ డి.శ్రీనువాసరాజు

సబ్బవరం: మండలంలోని సబ్బవరం కస్తూరిభా గాంధీ బాలికల పాఠశాలలో శుక్రవారం కన్నతలిష్ఠ వెల్ఫేర్ సొసైటీ మరియు వివేకానంద స్ఫూర్తి సేవా సంస్థ ఆధ్వర్యంలో బాలికలకు ఆత్మరక్షణ శిక్షణ, చైతన్య కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ట్రాఫిక్ ఎస్ఐ డి.శ్రీనువాస రాజు పాల్గొని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా మహిళ లపై దాడులు, అఘాయిత్యాలు పెరుగు తున్నాయని, మహిళల ఆత్మరక్షణకు ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు ఆపాలంటే బాలికలే మానసికంగా, శారీరకంగా, దృఢ సంకల్పంతో వుండాలన్నారు. ఏమైనా అఘాయిత్యాలు జరిగితే 1098కు కాల్ చేయాలని బాలికలను కోరారు.

కన్నతల్లి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు ప్రభాకర్ మాట్లాడుతూ బాలికలు ఆత్మరక్షణ కోసం తగు సూచనలు వివరించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద స్ఫూర్తి సేవా సంస్థ అధ్యక్షుడు శ్రీనువాసవర్మ, కెజిబివి పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### వివక్షపై వేటు!

కేరళలోని ప్రఖ్యాతిగాంచిన శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశంపై ఉన్న నిషేధం రాజ్యాంగ హక్కుకు భంగకరమంటూ సుప్రీంకోర్టు రాజ్యాంగ పీఠం ఇచ్చిన తీర్పు చరిత్రాత్మకమైంది. పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు అందజేసే, లింగ వివక్షను నిర్మూలించే ఆధునిక కాలపు ఆలోచనాధోరణికి రాజ్యాంగ పీఠం తీర్పు అనుగుణమైందిగా భావించవచ్చు. శబరిమలలోని అయ్యప్ప దేవస్థానంలోకి ఐదేండ్ల నుంచి యాభై ఏండ్ల మధ్య వయసు గల మహిళలకు ప్రవేశం లేదు. ఈ అంశంపై చాలాకాలంగా వివాదం రగులుతున్నది. ఈ వివాదంపై విచారణను సుప్రీంకోర్టు రాజ్యాంగ పీఠానికి అప్పగించింది. మొత్తం వివాదంలో రాజ్యాం గ పీఠం పరిశీలించిన ప్రధానాంశం- ఈ ఆలయ నిషేధం మహిళల పట్ల వివక్ష చూపడం అవుతుందా, రాజ్యాంగ హక్కులకు భంగకరమా అనేది. వాదోపవాదాలు విన్న తరువాత రాజ్యాంగ పీఠం మహిళా సమానత్వాన్ని ధ్రువీకరించింది. దేవాలయం ప్రైవేటు ప్రదేశం కాదని, సార్వజనిక స్థలమని తేల్చిచెబుతూ, మగవారు వెళ్ళగలిగే చోటికి మహిళలు కూడా వెళ్ళవచ్చునని స్పష్టం చేసింది. రాజ్యాంగంలోని 25(1) అధికరణం ప్రకారం ప్రతి ఒక్కరికి నచ్చిన ధర్మాన్ని, మతాన్ని అనుసరించే హక్కుందని స్పష్టంచేశారు. మహిళల ప్రార్థించుకునే హక్కు శాసనంపై కూడా ఆధారపడి లేదని, అది రాజ్యాంగ హక్కు అంటూ, ఆలయంపై ఎవరికీ ప్రత్యేక అధికారం ఉండదని కూడా విశదీకరించారు. మతాన్ని, ఆచార వ్యవహారాలను ఆధారం చేసుకొని మహిళలపై వివక్ష చూపే విధానాలు చెల్లవని రాజ్యాంగ పీఠం తీర్పుతో స్పష్టమైపోయింది. ఆధునిక యుగంలో మతం, లౌకిక ప్రభుత్వాల పాత్ర విషయమై అనేక ఘర్షణలు, చర్చలు, అనుభవాల అనంతరం స్పష్టత ఏర్పడ్డది. మత విశ్వాసాలు, సామాజిక ఆచారాలు ఆధునిక సమానత్వ భావనలకు విరుద్ధంగా ఉన్నప్పుడు ప్రభుత్వాలు, న్యాయస్థానాలు అణగారిన వర్గాలకు అండగా నిలుస్తాయి. మన దేశంలో దళితుల ఆలయ ప్రవేశంపై వచ్చిన చట్టాలు ఇందు కు ఉదాహరణ. మహారాష్ట్రలోని హాజి అలీ దర్గాలో మహిళల ప్రవేశంపై గల నిషేధం రాజ్యాంగంలోని 14, 15, 25 అధికరణాలకు విరుద్ధమని ముంబయి హైకోర్టు తీర్పునిచ్చిం ది. ఆ తరువాత ఈ వివాదం సుప్రీంకోర్టుకు చేరింది. మగవారితో సమానంగా మహిళలను కూడా ప్రవేశానికి అనుమతిస్తామని 2016 అక్టోబర్‌లో దర్గా ట్రస్టు సుప్రీంకోర్టులో అంగీకరించక తప్పలేదు. శబరిమల వివాదంలో కూడా కేరళలోని వామపక్ష కూటమి ప్రభుత్వం కూడా ఆధునిక కాలానికి తగినట్టుగా ప్రగతిశీల వైఖరి ప్రదర్శిస్తూ న్యాయస్థానం ముందు మహిళల ఆలయ ప్రవేశానికి అనుకూలతను ప్రకటించింది. కేరళలో ప్రభుత్వం మారినప్పుడల్లా ఈ వివాదంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరి మారిపోతూ ఉన్నది. 2007లో ఎల్‌డీఎఫ్ (వామపక్ష ప్రజాస్వామ్య ఫ్రంట్) ప్రభుత్వం శబరిమల ఆలయంలో ఒక వర్గం మహిళలకు ఆలయంలో ప్రవేశించి, ప్రార్థనలు జరుపుకొనే అవకాశం నిరాకరించడం న్యాయం కాదని అభిప్రాయపడ్డది. 2016 ఫిబ్రవరిలో కాంగ్రెస్ నాయకత్వంలోని యుడీఎఫ్ ప్రభుత్వం మహిళల ప్రవేశంపై నిషేధాన్ని సమర్థించింది. అది ఎంతో కాలంగా ఉన్న ఆలయ ఆచారమని పేర్కొన్నది. ఆ తరువాత ఏర్పడిన వామపక్ష కూటమి ప్రభు త్వం 2016 నవంబర్‌లో మహిళల ప్రవేశాన్ని సమర్థించింది. ఇటీవల రాజ్యాంగపీఠం ముందు కూడా వామపక్ష కూటమి ప్రభుత్వం అన్నివర్గాల మహిళలను అనుమతించాలనే వైఖరికి కట్టుబడి ఉంటామని పేర్కొన్నది. మెజార్టీ మతస్తులు కూడా సామాజిక మార్పు ఆవశ్యకతను గుర్తించాలె. ఇతర మతాలతో పోల్చి చూసుకొని వెనుకకు పరుగెట్టడం వల్ల నష్టపోయేది తామేనని గుర్తించాలె. ఆధునిక కాలంలో మతం మనిషి వ్యక్తిగత విశ్వాసాలకే పరిమితమై ఉంటుంది. సామాజిక ఆచారాలు కాలానుగుణంగా మారకతప్పదు. శబరిమల వివాదంలో పిటిషనర్ల తరఫు న్యాయవాది ఇందిరా జైసింగ్ పేర్కొన్నట్టు- ఆచారాలు రాజ్యాంగానికి అనుగుణంగా ఉండాలె. మత విశ్వాసాల కన్నా రాజ్యాంగబద్ధతదే పైచేయిగా ఉంటుంది. ఇది మెజార్టీ, ఉదారవాద ప్రజాస్వామిక వ్యవస్థలో అన్ని సామాజికవర్గాల ప్రజలకు మత స్వేచ్ఛ ఉంటుం ది. మతపరమైన అంశాల్లోకి వీలైనంత వరకు రాజ్యం చొరబడకూడదు. సమాజం ప్రగతిశీలం అయ్యే కొద్దీ కాలం చెల్లిన ఆచారాలను సాధారణంగా ఆయా మతస్తులే వదులుకుంటారు. అయి తే మతాచారాలలో అభ్యుదయకరమైన మార్పులను ప్రవేశపెట్టడానికి ఆయా మతాలలోని అభ్యుదయవాదులు ముందుకు వచ్చినప్పుడు ఈ పరివర్తన సులభమవుతుంది. వీరికి మద్దతు ఇచ్చి సామాజిక పరివర్తనకు దోహదపడటం ఆధునిక వ్యవస్థల బాధ్యత.

## విజయసాయి రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం



భీమునిపట్నం భీమిలి డివిజన్ టి.డి.పి అధ్యక్షులు గంటా నూకరాజు,ప్రదాన కార్యదర్శి గొలగాని నరేంద్ర కుమార్ ఆద్వర్యం లో గంటా క్యాంపు కార్యాలయం నుండి ర్యాలీగా బయలుదేరి స్థానిక గంటస్థభం వద్ద వై.ఎస్ ఆర్ సి.పి.ప్రధాన కార్యదర్శి రాజ్యసభ సభ్యులు విజయసాయి రెడ్డి దిష్ట బొమ్మను ఊరేగింపు గా తీసుకొనివెళ్ళి దగ్దం చేశారు.ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు పై అనుచిత వాఖ్యలు చేసిన మీ స్థాయి ఏమిటో మీరు తెలుసు కోవాలని, రాష్ట్ర ప్రయోజనాలు కాపాడే అపార భగీరధుడు, నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాత పై నీవు చేసే విమర్శలు తిప్పికొడుతో రాబోయే రోజులలో తెలుగు జాతి యావన్మంది రాజకీయ భవిష్యత్ లేకుండా చేస్తారని మా పార్టీ తరుపున హెచ్చరిక జారీ చేస్తున్నామని అన్నారు.ఈ కార్యక్రమం లోపార్టీ ఉపాద్యక్షులు పి.యోగి, తెలుగుయువత అద్యక్షులు కనకల అప్పలనాయుడు, కె.కామేష్, ఎం.సంజీవ్, జి.పోలిరాజు కాసరపు నాగరాజు, గిడుతూ శ్రీనివాసరావు, రమణ ఎన్.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధి టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యం

### మంత్రి అయ్యన్నపాత్రుడు

నాతవరం : గ్రామాల అభివృద్ధి టీడీపీ ప్రభుత్వంతోనే సాధ్యమౌతుందని రాష్ట్ర రోడ్లు భవనాలశాఖా మంత్రి అయ్యన్నపాత్రుడు అన్నారు. శుక్రవారం గ్రామదర్శి గ్రామ వికాసం కార్యక్రమాన్ని నాతవరం మండలం ఎస్‌బి.పట్నం, గునుపూడి గ్రామాల్లో నిర్వహిం చారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటిస్తూ సమస్యలు తెలుసుకొని అనంతరం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలకు కావల్సిన సిసి రోడ్లు, వాటర్ స్కీములు, అంగన్వాడీ బిల్డింగ్‌లు, వ్యక్తిగత మరుగుదొడ్లు ఏర్పాటు చేశామన్నారు. డ్వాక్రా గ్రూపులకు రుణాలు మాఫీ ఇంతవరకు 8 వేల రూపాయలు ఇవ్వడం జరిగిందని, ఇంకా రూ.2వేలను వచ్చే ఆగస్టు నాటికి రుణం మాఫీ చేయడం జరుగు తుందన్నారు. సంవత్సరానికి 15 రూపాయలు బీమా చెల్లిస్తే ప్రమాద వశాత్తు కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న వ్యక్తి మరణిస్తే వారి కుటుంబాలకు చంద్రన్న భీమా ద్వారా 5 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతీ పథకాన్ని వినియోగిం చుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు, జెడ్పీటీసీ కరక సత్యనారాయణ, తాండవ జలాశయ చైర్మన్ పారుపల్లి కొండబాబు, మండల టీడీపీ అధ్యక్షులు నందిపల్లి వెంకటరమణ, సిబిఎన్ ఆర్మీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్‌చార్జ్ ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు(బుజ్జి), టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

## క్రీడల్లో దివ్యాంగులకు ప్రోత్సాహం



విశాఖపట్నం: క్రీడా స్రవంతిలో దివ్యాంగులను భాగ స్వాములను చేస్తూ ప్రోత్సహించేందుకు విశాఖలో మొట్టమొదటిసారిగా అసోసియేషన్ ఏర్పాటు చేయడం ఆనందదాయకమని పారాబోషియా అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడు టి.శివశంకర్ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విజెఎఫ్ విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దివ్యాంగులు దేనిలోనూ తీసిపోరని నిరూపించడమే ముఖ్య ఉద్దేశ్యమన్నారు.ఈ సమావేశంలో జాయింట్ సెక్రటరీ ప్రమోద్‌కుమార్ దివ్యాంగుల శిక్షణకు రూ.25వేలు చెక్కును శివశంకర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పి.రుక్మాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

### రైతులు ఆదాయాన్ని రెట్టింపు చేసుకోవాలి



కొయ్యూరు : పాడేరు డివిజన్‌లో రాజేంద్రపాలెం కృషి కళ్యాణ్ అభియాన్ ఇవ్వడం రైతులు చేసుకున్న అదృష్టమని ఎంపిపి జి.సత్యనారాయణ అన్నారు. శు క్రవారం శింగవరం అల్లూరి మ్యూజియం ఆడిటోరియంలో కృషి కళ్యాణ్ అభియాన్ కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ, ఉద్యానవనశాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. బిసిటి ట్రస్టు శాస్త్రవేత్తలు వి.ప్రసాదరావు, జివి.సుబ్బారెడ్డిలు రైతులకు ఆదాయాన్ని రెండింతలు పొందేలా తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఎడిఎ ఎం.నవీన్ జ్ఞానమణి రైతులనుద్దేశించి మాట్లాడుతూ దేశంలోని 170 గ్రామాల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా రాజేంద్రపాలెంలోచేపట్టడం రైతుల అదృష్టమన్నారు. ఏఒ విజయలక్ష్మి మాట్లాడుతూ భూసార పరీక్షలు చేయించినవారికి కార్డులు పంపిణీ చేశామన్నారు. వాటి కనుగుణంగా ఎరువుల యాజమాన్యం చేపట్టాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం వారి శిక్షణ తరగ తులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. బిసిటి శాస్త్రవేత్త ప్రసాదరావు మాట్లాడుతూ వరిలో, ఇతర పంటలలో మేలైన వంగడాలను సాగు చేస్తూ పంట మార్పిడి పాటించాలన్నారు. పాడి పంట రెండింటిని కలిపి మిశ్రమ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చునన్నారు. మరో బిసిటి శాస్త్రవేత్త జివి.సుబ్బా రావు మాట్లాడుతూ ఈ సమయంలో జీడిమామిడి రైతులు తోటల పునరుద్ధరణ చరక్యలను చేపడితే అధిక దిగుబడులు పొంద వచ్చునన్నారు. అనంతరం మొక్కలను పంపిణీ చేశారు. ఈ కార్య క్రమంలో బిందు, వెటర్నీరీ వైద్యాధికారి రాజేంద్రకుమార్, సన్యాసిరావు, ఏపిఎం డి.శివ తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### నకిలీ ప్రేమ

యువత అంతా ప్రేమ అనే దీపం చుట్టూ
మిణుగురు పురుగుల వలే భ్రమణం
కని పెంచిన తల్లిదండ్రులను సైతం మోసం చేస్తూ
విద్య,విజ్ఞానాలను పంచే సరస్వతి ఆలయాలను
ప్రేమ కార్యాల పేరిట అపవిత్రం చెయ్యడం ఎంత ఘోరం ?
వీరిది ప్రేమ కాదు , ఇన్ ఫాచ్యుయేషన్ మాత్రమే
అశాశ్వతమైన శారీరక అందాల ఆకర్షణలో పడి
అదే ప్రేమనే భ్రమలో బ్రతుకుతూ
విలువైన కాలాన్ని, శక్తినీ వృధా చేసుకుంటూ
కలల ప్రపంచంలో బ్రతకడం బాధాకరం
విలువైన నిజాన్ని తెలుసుకున్న నాటికి
స్వప్న సౌధం కూలిపోయి భవిష్యత్తు
అంధకార బంధురమై అంతా అగమ్యగోచరం గా అనిపించును
అప్పటికే చేజారిపోయిన జీవితాన్ని చూసుకుంటూ
దు:ఖించడం తప్ప చేయగలిగిందేమియూ లేదు.

కవిత రచన :
సి.ప్రతాప్

## పంచాంగం

మాసం : నిజ జ్యేష్ట ; తిథి : నవమి సా.5.22; స్వాతి మ.1.31; రా.వ.7.17ల 8.56.

శనివారం 21-07-2018

**మేషం** : ఊహించని ధననష్టం జరిగే అవకాశం ఉంది జాగ్రత్త వహించండి. దీర్ఘకాలంగా వాయిదా పడుతూ వస్తున్న పనులు పూర్తవుతాయి. ఆది, సోమవారాల్లో కుటుంబీకులతో కలహాలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది.

**వృషభం** : స్త్రీల మాటకు సంఘంలోను, కుటుంబంలోను ఆదరణ లభిస్తుంది. మీ వ్యక్తిగత విషయాలు ఇతరుల ముందుకు ఏకరువు పెట్టడం మంచిది కాదని గమనించండి. వివాహ, ఉద్యోగ యత్నాలు ఫలిస్తాయి. కాంట్రాక్టు సంబంధించిన వ్యవహారాల్లో పునరాలోచన అవసరం.

**మిధునం** : ప్రైవేటు సంస్థల్లోని వారికి నిరుత్సాహం తప్పదు. హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్, వృత్తుల వారికి పురోభివృద్ధి. విద్యార్థులకు క్రీడ, కళారంగాల్లో మంచి గుర్తింపు లభిస్తుంది. చిట్స్, ఫైనాన్స్ రంగాల వారికి ఒత్తిడి తప్పదు.

**కర్కాటకం** : రావలసిన ధనం కోసం శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. గృహ మరమ్మతులు, మార్పులు అనుకూలిస్తాయి. భాగస్వామిక వ్యాపారాల్లో కష్టనష్టాలు ఎదుర్కోవలసి వస్తుంది. నిరుద్యోగుల యత్నాలు నెరవేరగలవు.

**సింహం** : మీ కుటుంబీకుల ఆరోగ్యం విషయంలో మెలకువ అవసరం. మీ వాహనం ఇతరులకు ఇవ్వటం వల్ల ఇబ్బందులకు గురికాక తప్పదు. కోర్టు వ్యవహారాలు, వారసత్వ సంప్రదింపులు ఒక కొలిక్కి వస్తాయి. శ్రమాధిక్యత మినహా ఆశించిన ఫలితాలుండవు.

**కన్య** :రావలసిన పత్రాలు చేతి కందుతాయి. వ్యవసాయ రంగాల వారికి ఆశాజనకం. ఆడంబరాలకు, విలాసాలకు ధనం విరివిగా వ్యయం చేస్తారు. స్త్రీలకు వాహన సౌఖ్యం, ఆహ్వానాలు వంటి శుభపరిణామాలుంటాయి. కుటుంబీకుల ఆరోగ్యంలో జాగ్రత్త అవసరం. క్రీడలపట్ల ఆసక్తి పెరుగుతుంది. విదేశాలు వెళ్లేందుకు చేసే ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

**తుల** : దైవకార్యక్రమాల పట్ల ఏకాగ్రత వహించలేరు. నూతన పరిచయాలు ఎడబాటు, ఇతత్రతా చికాకులు అధికమవుతాయి. ఇంజినీరింగ్, మెడికల్, శాస్త్ర రంగాల వారికి గుర్తింపు లభిస్తుంది. నూతన ప్రయాణాలు, తీర్థయాత్రలు అనుకూలిస్తాయి.

**వృశ్చికం** :ఉపాధ్యాయులకు గుర్తింపు లభిస్తుంది. నూతన వ్యాపారాలు ప్రగతిపథంలో సాగుతాయి. పెద్దల మాటల పెడచెవిన పెట్టి ఇబ్బందులకు గురికాకండి. దూర ప్రయాణాలు, తీర్థయాత్రలు అనుకూలిస్తాయి. బంధువుల మధ్య సయోధ్య లోపిస్తుంది.

**ధనుస్సు** :ప్రముఖుల కలయిక వాయిదా పడుతుంది. ఐరన్, సిమెంట్, కలప వ్యాపారస్తులకు పురోభివృద్ధి. స్త్రీలకు పనివారితో సమస్యలు తలెత్తుతాయి. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో ఆశాభంగం తప్పదు. బహుమతులు అందజేస్తారు.

**మకరం** : ఎరువులు, క్రిమి సంహారక మందులు, రసాయన సుగంధ ద్రవ్య వ్యాపారస్తులకు అనుకూలమైన కాలం. ధనం విరివిగా వ్యయం చేస్తారు. ఉద్యోగస్తులకు అధికారులతో ఏకీభావం కుదరదు. వైద్యరంగాల్లోని వారికి శస్త్రచికిత్సల సమయంలో ఏకాగ్రత అవసరం.

**కుంభం** : వస్త్ర, బంగారు, వెండి, లోహ వ్యాపారస్తులకు పురోభివృద్ధి. గృహంలో మార్పులు, చేర్పులు చేస్తారు. గృహంలో ఏదైనా వస్తువులు పోయే అవకాశం ఉంది జాగ్రత్త వహించండి. ప్రతి విషయంలోను నిర్మొహమాటంగా మీ అభిప్రాయాలు తెలియజేయం

**మీనం**:ప్రియతములలో ఒకరికి వీడ్కోలు పలుకుతారు. వాహన చోదకులకు ప్రమాదం జరిగేందుకు ఆస్కారం ఉంది, జాగ్రత్త వహించండి. కాంట్రాక్టర్లకు నూతన ఒప్పందాలు అనుకూలిస్తాయి. పండ్ల, పూల, కూర వ్యాపారస్తులకు మిశ్రమ ఫలితం కానవస్తుంది. కళంకారీ రంగాలలోని వారికి అభిమాన బృందాలు పెరుగుతాయి.

# శ్రీకృష్ణ పరమార్ధ తత్వం

## సంకీర్తన



కురుక్షేత్ర మహాసంగ్రామంలో శ్రీకృష్ణుడు పాండవ పక్షపాతిగా నిలుస్తారు. విజయునికి గీతను బోధించి యుద్ధానికి సంసిద్ధం చేస్తాడు. వారికి విజయం చేకూరుస్తారు. తన వద్దకు అర్థియై వచ్చిన కుచేలుని అనుగ్రహిస్తాడు.

ద్వారకలో ఉన్న శ్రీకృష్ణుడిని చూసేందుకు బ్రహ్మాది దేవతలు వస్తారు. ఓ దేవదేవా మీరు భూలోకంలోకి వచ్చి 125 సంవత్స రాలు అయ్యింది. ఈ అవతారం చాలించి, ద్వాపర యుగాం తంలో వైకుంఠానికి విచ్చేయాల్సిందిగా కోరుతారు. హరి సరేనని వారిని సాగనంపుతారు.

ఆపైన కాలం సమీపించిందని గ్రహించిన శ్రీకృష్ణుడు యాదవులను ద్వారక నుంచి ప్రభాస తీర్థానికి పంపుతాడు. సరిగ్గా ఏడవ రోజున సముద్రుడు ద్వారకను ముంచివేస్తాడు. యదుక్షయం జరుగుతుంది. కలియుగం ఆరంభం అవుతుంది. అని శ్రీకృష్ణుడు ఉద్ధవునితో అంటాడు. ఈ క్రమంలో యాదవులు మధురాపాన మత్తులై ఒకరినొకరు సముద్రపు ఒడ్డున పెరిగి ఉన్న తుంగలో కొట్టుకుని మరణిస్తారు. అటు పిమ్మట బలరామకృష్ణులు వేర్వేరు తోవలలో మహాప్రస్థానాన్ని ప్రారంభిస్తారు.

శ్రీకృష్ణుడు కొంత దూరం వెళ్లి ఒక నికుంజ పొద చాటున విశ్రమిస్తాడు. ఒక వేటగాడు పొదచాటున ఉన్న ఆ దేవదేవుని చరణ కమలాలను లేడి చెవులుగా భ్రమించి బాణం వేస్తాడు. ఆపైన తను చేసిన తప్పు తెలుసుకుని బోయవాడు నిలువెల్లా వణికిపోతూ శ్రీకృష్ణుని వద్దకు వస్తాడు. అయితే శ్రీకృష్ణుడు అతడిని సముదాయించి, ప్రాణములు వదిలి వైకుంఠ పద ప్రాప్తుడయ్యాడు. శ్రీకృష్ణ పరమాత్మ 125 సంవత్సరాల 7 మాసాలు జీవించాడు. క్రీస్తు పూర్వము 3102 నిర్యాణ సంవత్సరము కాగా ఆ రోజే కలియుగము ప్రారంభం కావడం గమనార్హం.

### *కలియుగ విశ్వరూపం ఏంటి? పరిపాలన ఎలా ఉంటుంది.?*

కలియుగ విశ్వరూపం ఏంటి? ఎలా ఉంటుందో తెలుసుకోవాలంటే.. ఈ కథనం చదవండి. కలియుగంలో రాజులు ధర్మ, సత్య, దయా హీనులై, క్రోధ మత్సరాలలో స్త్రీలను, బాలలను హింసిస్తూ, చంపుతూ ఉంటారు.

పరధన, పరస్త్రీ లోలులై రజస్తమోగుణ రహితులై తమలో తాము కలహించుకునే పరిపాలకులనే ప్రజలు కూడా వారిని అనుసరిస్తారు.

ఫలితంగా రోజురోజుకూ ధర్మం నశింపసాగింది. ధనవంతుడే రాజవుతాడు. బలవంతుడే గుణవంతుడుగా మెప్పు నందుకుంటాడు. ధనము, బలము కలిగినవాడే రాజగును. ప్రజలు అల్పాయుష్కులవుతారు. రాజులు చోరులై ప్రజలను దోపిడీ చేస్తారు.

వర్షాలు పడవు. పంటలు పండవు. భూములను ఆక్రమించి, గర్వాంధులైన నరపతులను చూసి భూమి ఫక్కున నవ్వును. ఈ భూమికి తామే నాథులమని విర్రవీగే వారిని మోహమున పితృపుత్ర సోదరులకు భ్రాంతి కలుగజేసి, అన్యోన్య వైరములచేత కలహింపబడుతారు.

కలహములు కలిగించి ఒకరిచేతిలో మరొకరు మరణించేలా చేస్తుంది.

రోజుకి రూ. 25/-
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

## భీమిలి మహిళా పాలిటెక్నిక్ కాలేజీలో మిగులు సీట్లు స్పాట్‌అడ్మిషన్ ద్వారా భర్తీ


భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్, మిగులు సీట్ల కోసం స్పాట్ అడ్ మిషన్ ద్వారా ఈనెల 23వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు ఆసక్తి గల అర్హులైన అభ్యర్థినిలు హాజరు అవ్వాలని ప్రిన్సిపాల్ పి.వి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ కళాశాలలో గల ఇ.సి.ఇ , సి.ఎం..ఇ , సివిల్ ఇంజనీరింగ్ మరియు డి.సి.సి.పి కోర్సులలో సీట్లు స్పాట్ అడ్ మిషన్ ద్వారా భర్తీ చేయ బడతాయని ,స్పాట్ అడ్మిషన్ ద్వారా చేరిన అభ్యర్థులకు, బోధన రుసుము, స్కాలర్‌షిప్ మొదలగు ప్రభుత్వ సహాయము లభించదని.అందువల్ల ఈ స్పాట్ అడ్మిషన్ ద్వారా కళాశాలలో చేరే అభ్యర్థినిలు బోధనా రుసుము రూ.4700/- పాలిటెక్నిక్ - 2018 ఎంట్రన్స్ పరీక్ష మరియు వెబ్ కౌన్సిలింగ్‌నకు హాజరు కాని విద్యార్థినిలు అదనంగా రూ.950/- రుసుము మొత్తంగ రూ.5,650/- ఈ నెల 23 వ తేదీన చెల్లించాల్సి ఉంటుంది అని ప్రిన్సిపాల్ తెలియజేసారు. ఈ స్పాట్ అడ్మిషన్ కు హాజరగు అభ్యర్థినిలు ఫీ రుసుముతో పాటు అన్ని ఒరిజినల్ సర్టిఫికెట్లు మరియు 5 సెట్స్ జెరాక్స్ కాపీలతో హాజరు కావాలని తెలిపారు..

## పి.టి.సి సిబ్బంది ఓల్డేజ్ హోం సందర్శన



విజయనగరం: విజయనగరం మండలంలో పినవేమలి గ్రామంలో ఉన్న ఎబిసిడి వృద్ధాశ్రమాన్ని జిల్లా పోలీస్ పోలీస్ శిక్షణా కేంద్రం అధికారులు, సిబ్బంది శుక్రవారం సందర్శించారు. వృద్ధమిత్ర జిల్లా సమన్వయకర్త డిఎస్పీ టి.త్రినాధ్ సూచనలతో డిటిసి సిఐ యు.శేఖర్‌బాబు, వృద్ధమిత్ర సమన్వయ కర్త నాయుడు, రమేష్, రవికుమార్ గోపి అక్కడగల వృద్ధులతో మాట్లాడారు. వారితో కొంత సమయాన్ని కేటాయించి వారి అవసరాలు, ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు. తదుపరి పండ్లు, చీరలు, లుంగీలు,తువాళ్ళు సబ్బులు, పేస్టులు, తదితర వస్తువుల కొనుగోలు నిమిత్తం 1000 నగదును అందజేశారు.

## ధైర్యలక్ష్మీకి ప్రత్యేక పూజలు



విజయనగరం: ప్రముఖ భారతీయ తత్త్వ దర్శన కేంద్రం శ్రీక్షేత్రమ్‌లో కొలువై యున్న అష్టలక్ష్మీ సమేత ఐశ్వర్య వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ధైర్యలక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు జరిగాయి. శుక్రవారం ఉదయం దేవాలయం అర్చకులు చామర్తి రమేష్ ఆధ్వ ర్యంలో వేద మంత్రాల నడుమ ధైర్యలక్ష్మీ దేవికి స్నపనము, పంచామృతాభిషేకాలు, అర్చన, ప్రత్యేక పూజలు గావించారు. ఈ ఉత్సవంలో దేవాలయం ధర్మకర్త దుర్గాబాలాజీ, ఉమాదేవి దంపతులు, నీరజ, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

యలమంచిలి రూరల్ : మున్సిపాలిటీ పరిధిలో కుళాయిల ద్వారా తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని కమిషనర్ ప్రసాద్‌రాజు తెలిపారు. ఎస్.రాయవరం మండలం సోముదేవునిపల్లి వద్ద తాగునీటి విభాగానికి విద్యుత్ మరమ్మత్తు పనులు, లైన్ల మరమ్మత్తుల కారణంగా నీటి సరపరా నిలిపివేస్తున్నామన్నారు. ఆరో వార్డు నుంచి 20వ వార్డు వరకు తాగునీటి సరఫరా నిలిచిపోతుందని తెలిపారు.

File No. REV-ULCOSLM(NOC)/180/2018-SA3(ULC3)-VSKPCO

ఎస్.ఎల్.నెం.151/2018/ సీ.స. | జిల్లా కలెక్టర్ వారి కార్యాలయం
తేదీ: 19/07/2018 | విశాఖపట్నం

**పత్రికా ప్రకటన**

విశాఖపట్నం నగర కాపురస్తులు శ్రీ ప్రదీప్ కుమార్ సింగ్ తండ్రి సురేంద్రసింగ్‌గారు ఈ క్రింద పట్టికలో తెలిపిన భూమికి (NOC) నిరభ్యంతర ధృవీకరణ పత్రము మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

| గ్రామము పేరు | సర్వే నెం. | విస్తీర్ణము |
|---|---|---|
| మద్రిపాలెం | 121/1A/1C1 | 25.083 చ.మీటర్లు (flat No. 301, Sri Hema Castle Apartment) డోర్ నెం. 58-12-19/1/10 |

పైన తెలిపిన భూమికి "నిరభ్యంతర ధృవీకరణ పత్రము" మంజూరు చేయుటకు ఎవరికయినా ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో, ఈ ప్రకటన అందిన 15 దినముల లోగా శ్రీ జాయింట్ కలెక్టర్ మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలెక్టర్ కార్యాలయము, విశాఖపట్నం వారికి లిఖిత పూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

**G.SRIJANA**
జిల్లా జాయింట్ కలెక్టర్
మరియు కాంపిటేంట్ అథారిటీ
అర్బన్ ల్యాండ్ సీలింగ్
విశాఖపట్నం

# మహాత్ముని వేయి విగ్రహాలు నెలకొల్పండి

**జిల్లా ఎస్పీ జి.పాలరాజు పిలుపు**



విజయనగరం: అక్టోబరు 2న గాంధీ 150వ జయంతోత్సవాలు సందర్భంగా మహాత్మాగాంధీ స్మారకార్థం వెయ్యి విగ్రహాలు జిల్లాలో నెలకొల్ప వలసిన భాద్యత ఆంధ్రప్రదేశ్ గాంధీ స్మారకనిధి జిల్లా ప్రతినిధులకు ఉందని, అందుకు తమ సంస్థ సహకారం కూడా ఉంటుందని సంస్థ గౌరవ అద్యక్షులు, జిల్లా పోలీసు సూపరింటెండెంటు జి.పాలరాజు సూచించారు. శుక్రవారం గాంధీ స్మారకనిధి జిలా పట్టణ శాఖల ముఖ్యనేతలు సంస్థ గౌరవ అధ్యక్షులు మరియు జిల్లా ఎస్పీ జి.పాలరాజును మర్యాద పూర్వకంగా కలిసి సంస్థ కార్యక్రమాలను ఆయనకు తెలియ జేసిన సందర్భంలో పాలరాజు పలు సూచనలు చేశారు. ఈ సందర్భముగా పాలరాజు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ కార్యాలయాలు , ఇంజనీరింగ్ కళాశాలలు లో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో విగ్రహాలు ఏర్పాటునకు కృషి చేయాలని మద్యపాన వ్యతిరేక ప్రచారంలో భాగంగా బెల్టు షాపులు నిరోదించుటకు గాను జిల్లా స్థాయిలో 430 గ్రామాలలో మహిళలను సమన్వయం చేసుకొని కమిటీలు ఏర్పాటు చేయవలసి ఉందని ఇందుకు పోలీసు శాఖ కూడా గాంధీ స్మారక నిధి సభ్యులకు సహకరిస్తుందని ఆయన భరోసా ఇచ్చారు.సంస్థ జిల్లా కన్వీనరు డా॥ డి. పారినాయుడు మాట్లాడుతూ అక్టోబరు 2న జిల్లా వ్యాప్తంగా గాంధీ 150 ఏండ్ల ఉత్సవాలు ఘనంగా నిర్వహించనున్నామని ఇందులో భాగంగా పార్వతీపురం డివిజన్‌లో 8వందల విగ్రహాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.జిల్లాలో గల ప్రభుత్వ పాఠశాలల్లో విగ్రహాలు ఏర్పాటుకు సంభందించి రాష్ట్ర విద్యాశాఖ కమీషనరుతో చర్చించినట్లు ఆయన తెలిపారు. ఇందుకు స్వచ్ఛంద సంస్థలు, దాతల సహకారం అందించాలని ఆయన తెలిపారు.జిల్లా అధక్షులు రొంగలి పోతన్న మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో గాంధీజీ నిలువెత్తు విగ్రహం ఏర్పాటుకు ప్రయత్నిస్తున్నామని పట్టణంలో గల ప్రధాన కూడళ్లలో ఏదో ఒక చోట విగ్రహం ఏర్పాటుకు అనుమతించాలని ఇప్పటికే పురపాలక సంఘం పాలక వర్గంను కోరామని ఆయన తెలిపారు. సంస్థ జిల్లా కోశాధికారి కె.ఆర్.డి.ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలులో గల విద్యార్థులకు గాంధీ జీవిత చరిత్ర తెలియ జేయనున్నట్లు తెలిపారు.పట్టణ అధ్యక్షులు దవళ సర్వేశ్వరరావు మాట్లాడుతూ కవులు, రచయితలతో రచనల రూపంలో గాంధీ జీవిత చరిత్రను, కళాకారులతో మద్యపానం వ్యతిరేక ప్రచారం నిర్వహించనున్నట్లు తెలిపారు.సంస్థ క్రియాశీల సభ్యులు మహమ్మద్ గౌష్ బాషా మాట్లాడుతూ జిల్లాలో శాంతిబద్రతల పరిరక్షణతో పాటు సామాజిక సమస్యలపై స్పందించి రాష్ట్ర డిజిపి ప్రసంసలు పొందిన ఎస్పీ తదితర పోలీసు అధికారులను గాంధీ స్మారకనిధి తరపున సన్మానించ నున్నట్లు తెలిపారు.సమావేశంలో ప్రధాన కార్యదర్శి త్రినాధ్ ప్రసాద్, దేవరాజు గోపాల కృష్ణ, మజ్జి కాంతారావు, బసవ మూర్తి, డా॥ శ్రీనివాసరావు, మహేశ్వరరావు, ప్రసాదులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌ఎఫ్‌ఐ విద్యా పరిరక్షణ యాత్రను జయప్రదం చేయండి



అనకాపల్లి : విద్యాసంవత్సరం ప్రారంభమై నెలలు గడుస్తున్న ప్రభుత్వ విద్యాసంస్థల్లో నేటికి సమస్యలు పరిష్కరించలేని కారణంగా, జూలై 18 నుండి, ఆగస్టు 2 వరకు శ్రీకాకుళం నుండి హిందూపురం వరకు విద్యా పరిరక్షణ యాత్రను నిర్వహిస్తున్నామని భారతవిద్యార్థి ఫెడరేషన్ ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కార్యదర్శి వై. రాము అధ్యక్షులు ఎ. రమేష్ తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలు వ్యతిరేకిస్తూ విద్యారంగంలో తీసుకువస్తున్న సంస్కరణకు వ్యతిరేకంగా, ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ చేపట్టిన, విద్యారంగ పరిరక్షణ యాత్రను విద్యార్థులు, మేధావులు, విద్యా శ్రేయోభిలాషులు, సహకరించాలని అన్నారు. కార్పోరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా అనుమతులు లేకుండా డబ్బులు దోచుకుంటూ, చివరకు విద్యార్థి ప్రాణాలను తీసుకునే దుస్తితికి తీసుకు వచ్చాయన్నారు. చదువుకునే పరిస్తితి నుండి, చదువు కొనుక్కునే పరిస్తితికి ప్రభుత్వాలు విద్యను అమ్ముకుంటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేసారు. అధికారంలోకి వచ్చే ముందు కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని, ఇంటికో ఉద్యోగం ఇచ్చి, రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రంగా తీర్చిదిద్దామని, చెప్పిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా, కల్లబొల్లి కబుర్లతో రాష్ట్రంలో విద్యను విద్యాహీనం చేసారన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రబుత్వాలు మెడలు వంచి ఇచ్చిన హామీలు అమలు చేయాలని భారత విద్యార్థిఫెడరేషన్ ఎస్‌ఎఫ్‌ఐ హిందుపురం వరకు, విద్యారంగ పరివేక్షణ యాత్ర చేపట్టిందన్నారు. దీనిలోభాగంగా అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల్లో విద్యార్ధిని విద్యార్థులకు విద్యలో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న దుశ్చర్యాలను విద్యార్థులకు అవగాహన కలిగిస్తున్నామని వారు అన్నారు. విభజన హామీలో ఇచ్చిన డిమాండ్లను నెరవేర్చాలని, వారు కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ. అశోక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి ప్రసన్న, ఎస్‌ఎఎఫ్‌ఐ కమిటీ సభ్యులు కె. సురేష్ జిల్లా అధ్యక్షులు ఎస్. నాయుడు అనకాపల్లి మండల కార్యదర్శి, కె. సిహెచ్ శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## జనసేన కార్యకర్తను పరామర్శించిన సీతారాం




అనకాపల్లి : అనకాపల్లి మండలం కూండ్రం గ్రామానికి చెందిన జనసేన కార్యకర్త ఎస్ రామానాయుడు అనారోగ్యంతో అనకాపల్లిలో ప్రైవేట్ ఆసుపత్రిలో ఉన్నారు. ఈయనిని జనసేన నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం పరమర్శించి, ఆర్థిక సహాయం అందజేసారు. ఆయనకు జనసేన పార్టీ అండగా ఉంటుందని సీతారాం తెలిపారు.

## బ్యాంక్ ఆఫ్ బరోడా 111వ ఫౌండేషన్ వేడుకలు



విశాఖపట్నం: బ్యాంక్ ఆఫ్ బరోడా 111వ ఫౌండేషన్ డే వేడుకలను శుక్రవారం విశాఖపట్నం రీజియన్ పరిధిలోని అన్ని బ్రాంచీలు, ఆఫీసుల యందు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగా విశాఖలోని రీజనల్ ఆఫీస్, బ్రాంచిల సిబ్బంది గవర్నమెంట్ హైస్కూల్స్ నందు స్వచ్ఛభారత్ నిర్వహించారు. అలాగే బ్యాంక్ తరపున జనరల్ మేనేజర్, రీజనల్ హెడ్ ఎం.శేషగిరిరావు, రైల్వే న్యూకాలనీలోని గవర్నమెంట్ హైస్కూల్‌నకు లైబ్రరీ, బుక్స్ అందించి ప్రారంభించారు. అలాగే సీతంపేటలోని జివియంసి ఎలిమెంటరీ స్కూల్‌కు 100కు పైగా స్కూల్ బ్యాగ్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ శైలేంద్రకుమార్‌సింగ్, బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎగిసిపడుతున్న అలలు



విజయనగరం: జిల్లాలో భోగాపురం మండలం కొండరాజుపాలెం తీరప్రాంతలో సముద్రం ఉగ్రరూపం దాల్చింది. గురువారం నుంచి కురుస్తున్న వర్షాలకు అలలు ఎగిసిపడి సముద్రం 15 మీటర్లు ముందుకు వచ్చింది. సముద్రంపై ఈదరుగాలులు వీస్తుండంతో కెరటాలు 4 మీటర్లు ఎత్తుకు ఎగిసిపడుతున్నాయి. మత్సకారుల పడవలు ఒడ్డున ఉంచినా సముద్ర అలల తాకిడి తగలడంతో సముద్రంలోకి కొట్టుకుపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**IN THE HONOURABLE COURT OF THE XIII ADDITIONAL DISTRICT JUDGE AT GAJUWAKA.**
**O.S.No.56/2017**

**Between:-**
**Chennupati Balaram Kumar and another ...Plaintiffs**
**And:-**
**M/s.Sai Constructions & Builders (SNA), Visakhapatnam Rep.by its Managing Partner Pericherla Narasimha Raju ...Defendant**
**To**
**Defendant:-**
**M/s. Sai Constructions & Builders (SNA), Visakhapatnam rep.by its Managing Partner Pericherla Narasimha Raju, S/o.Subbaraju, Hindu, aged 48 years, residing at D.No.39-8-6/2, Muralinagar, Visakhapatnam.**

**NOTICE**

Please take notice that the above plaintiff filed a suit against you, and the Honourable Court issued summons in several times through Court and R.P.but you failed to take the same. The above said case is posted on **26-07-2018** for your appearance and on that day you have to appear before the Honourable Court at **10:30 A.M.** either in person or through an advocate, otherwise the matter will be decided exparte.

(By order of the Court)

Anakapalle | **Ch.S.S.Ramachandra rao**
Dt-11/07/2018 | **Advocate, Anakapalle.**

## డి టెక్షన్ విధానం అమలు చేయండి

**- రాష్ట్ర ప్రేవేటు స్కూల్స్ డిమాండ్**

విజయనగరం : కేంద్ర ప్రభుత్వం విద్యాహక్కు చట్టం 2009ని సవరించి 5, 8 తరగతుల్లో డి టెక్షన్ విధానాన్ని స్వాగతించిందని, అలాగే రాష్ట్ర ప్రభుత్వం కూడా పాఠశాల విద్యా ప్రక్షాళనంలో భాగంగా ఈ విధానాన్ని ప్రవేశపెట్టాలని ఆంధ్రప్రదేశ్ ప్రేవేటు స్కూల్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వి.ఎస్.ఎన్.కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యా వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉన్న ఈ తరుణంలో ఇదొక మంచి పరిణామమని తెలిపారు. 6-10 తరగతులకు 80:20 విధానం రద్దు పర్చి, 100 మార్కుల పరీక్షా విధానం అమలు చేయాలని సూచించారు. సమర్థతో కూడిన విద్యార్థులను తయారుచేసేందుకు ఇది ఎంతో ఉపయోగ పడుతుందని ఆయన భావించారు. అదేవిధంగా ఫైర్ ఎన్‌ఓసి ని లేకుండా పాఠశాలలకు అనుమతి ఇవ్వాలని కోరారు. బాలల హక్కుల చట్ట ప్రకారం బాలలందరికీ నాణ్యమైన విద్య అందించే అవకాశం ఉంటుందని ఆయన తెలిపారు. ఐఐటి, ఎన్‌ఇఐటి, సివిల్‌సలలో జాతీయ స్థాయిలోపోటీపడి అగ్రస్థానాన్ని పొందేందుకు రాష్ట్రంలో మరింత విద్యా పటిష్టత పెంచాలని, పేదలు. సామాన్యులు, గ్రామీణ ప్రాంత విద్యార్థులు వినియోగించుకునేందుకు మార్పులు విధిగా తీసుకురావాలని ఆయన కోరారు.

## సకల కళల సమాహారం ఈ నగరం

**- జిల్లా పర్యాటక శాఖాధికారి ఎస్.అనిత**



విజయనగరం : సకల కళల సమాహారమని, పర్యాటకంగా కూడా ఎంతో సుందరమైనదని జిల్లా పర్యాటక శాఖాధికారి ఎస్ అనిత అన్నారు. ఆమెకు జిల్లానుండి బదిలీ అయిన నేపథ్యంలో తెలుగు భాషా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో పలు స్వచ్ఛంద సంస్థలు ఘనంగా సత్కరించాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రశాంతతకు మారుపేరైన విజయనగరంలో పనిచేయడం ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని అన్నారు. అనంతరం స్పెషల్ డిప్యూటీ కలక్టర్ బాలత్రిపుర సుందరి, తెలుగుభాషా పరిరక్షణ సమితి అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్, 28వ వార్డు కౌన్సిలర్ పిన్నింటి కళావతి కలసి అనితను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వనితాక్లబ్ అధ్యక్షురాలు ఎం సుభద్రాదేవి, ఎలయన్స్‌క్లబ్ అధ్యక్షులు పి.సూర్యనారాయణ, గురజాడ ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## భరత్‌చంద్రకు వరల్డ్ రికార్డు

విజయనగరం: బాలమేధావి భరత్‌చంద్రకు కోహినూర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ లభించింది. పట్టణంలో గాజులరేగకు చెందిన భరత్‌చంద్ర బీటిఆర్ కాలనీకి నివాసి. ఆరెతరగతి చదువుతున్నాడు. ఈ ఏడాది ఫిబ్రవరిలో కోహినూర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధులు ఆన్‌లైన్‌లో భరత్‌ను ఇంటర్వ్యూ చేశారు. కౌరవుల పేర్లు, కెమికల్‌స ఎల్విన్స్, వాటి గుర్తులు, రాష్ట్రంలో 2014 నుంచి గెలిచిన అభ్యర్థుల పేర్లు, ఇప్పటివరకు ముక్యమంత్రులుగా బాధ్యతలు నిర్వహించిన ముఖ్యమంత్రలు పేర్లు, గవర్నర్ల పేర్లు తడుముకోకుండా చెప్పడం అతని ప్రత్యేకత. గతంలో బాల విజ్ఞాన రత్న, ఆంధ్ర బాల రత్న అవార్డుఉ భరత్ కైవసం చేసుకున్నాడు. ఇప్పుడు కోహినూర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సొంతం చేసుకున్నాడు.

**IN THE HONOURABLE COURT OF III ADDITIONAL CHIEF METROPOLITAN MAGISTRATE AT GAJUWAKA**
**C.C.No.627/2017**

**Between :**
**Talaparthi Appala Naidu ...Complainant**
**And:**
**Pasupulati Sudhakara Rao ...Accused**

**SUMMONS TO THE ACCUSED**

**To,**
**Pasupulati Sudhakara Rao,**
**S/o.Late Rathaiah,**
**Residing at D.No.31-53-18/1,**
**Near Hanuman Temple,**
**Yadav Jaggarajupeta,**
**Vadlapudi Post,**
**Visakhapatnam.**

Please take notice that the above named complainant have instituted the above complaint against you and the matter stands posted for your appearance you are hereby summoned to appear in the above court in person or through a pleader duly instructed and the matter stands posted to **13-08-2018 at 10:30 AM** for your appearance in default of your appearance on that day the matter will be heard and determined in your absence basing on the material available in the court.

**(Vennela Eswara Rao)**
**M.Santhi**
**Advocate**
**Visakhapatnam.**

**IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM**
**O.S.No. 339/2011**

**Between:**
**Sri Nakka Sathish ...Plaintiff**
**And**
**Sri Mookala Sanyasi and 10 others ...Defendants**

**NOTICE TO THE 6th DEFENDANT**

**D6:- Smt. Allu Sanyasamma, W/o.Tatababu, residing at Gunnathotavalasa Village, Bobbili Mandal, Vizianagaram District.**

Please take notice that the above matter stands posted to 26-07-2018 for the appearance of the 6th Defendant before the Honourable Court of the Senior Civil Judge at Vizianagaram by **10.30 a.m.** If you fail to appear before the said Honourable court by **10.30 a.m.**, on **26-07-2018** in person or through an advocate, the above matter will be decided ex-parte in your absence and ex-parte.

**G. Rama Mohana Rao**
**Advocate**
**Sai Bhavan, Door No: 8-18/1-55,**
**Pradeep Nagar, Vizianagaram.**
**Cell No: 9397304855**

# ఆచూకీ దొరికే వరకు గాలింపు

## జిల్లాకలెక్టర్ కార్తికేయమిశ్రా



ఈ గాలింపు మత్స్యకారుల వలనే సాధ్యం అవుతుంది
మత్స్యకార నాయకుడు సత్తిబాబు


యానాం: వరద ఉధృతి అధికంగా ఉండటం వలన విద్యార్థినుల ఆచూకీ కొరకు చేస్తున్న గాలింపు దొరికేవరకు కొనసాగుతుందని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా తెలిపారు. శుక్రవారం ఉదయం రాజీవ్‌గాంధీ బీచ్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెల 14న పశుపులంక రేవులో జరిగిన పడవ ప్రమాదంలో గల్లంతైన విద్యార్థినిల ఆచూకీ కోసం ముమ్మరంగా గాలింపుచర్యలు చేపట్టగా ఇప్పటివరకు నల్గురి మృతదేహాలు లభ్య మవ్వగా మరో ముగ్గురు చిన్నారుల ఆచూకీ రెండు రోజులుగా కానరాకపోవడంతో 16 బృందాలతో విస్తృతంగా గాలిస్తుండగా వరద ప్రవాహం తగ్గుముఖం పట్టకపోవడంతో ఈ గాలింపుకు తీవ్రఅంతరాయం ఏర్పడింది.

ఆచూకీ లభ్యమ య్యేవరకు ఈ బృందాలు గాలిస్తునే ఉంటా యన్నారు. అలాగే స్థానిక మత్స్యకారులు గజ ఈతగాళ్ళ సహాయ సహకారాలతో ఈ గాలింపు సాగుతుందన్నారు. ఈ నదీ పాయలలో ఈ గాలింపు కొనసాగుతాదన్నారు. యానాం ప్రభుత్వ అధికారుల సహాయ సహకారాలు.

పసుపులంక రేవులో పడవ ప్రమాదంలో గల్లంతైన చిన్నారుల ఆచూకీ కోసం మత్స్యకారులు, గజఈతగాళ్ళ వలనే దొరికే అవకాశాలు ఉన్నాయని జిల్లా కలెక్టర్‌కు స్థానిక మత్స్యకార నాయకుడు మల్లాడి సత్తిబాబు విజ్ఞప్తిచేశారు. సుమారు 7 రోజులుగా వివిధ పాయలలో గాలింపు చర్యలు చేపడుతున్నప్పటికీ నీటిలో కూరుకుపోయిన వారి ఆచూకీ మత్స్యకారులు, గజ ఈతగాళ్ళు కనుగొంటారన్నారు. వరద ఉదృతి తగ్గేవరకు ఎంతగాలింపు కష్టసాధ్యమన్నారు. గతంలో 216 జాతీయ రహదారిలో ఆనంద రీజియన్స్ ఎండి రేవులో దూకి గల్లంతైన ఘటనలో ఆయన మృతదేహం పదకొండు రోజుల తరువాత బయట పడిన విషయాన్ని ఆయన దృష్టికి తీసుకు వెళ్ళారు. సొబందులంక మడ అడవులలో బాగా కుళ్ళిపోయి మృతదేహం లభ్యం అయ్యిందన్నారు. వరద ఉధృతి తగ్గుముఖం పట్టేవరకు ఇదే పరిస్థితి కొనసాగుతుందని. ఈ బృందాల కన్నా మత్స్యకారులు గాలింపుచర్యలు చేపడితే బాగుంటుందన్నారు.

# రైల్వేజోన్ వచ్చేవరకు పోరాడుతాం

## రైల్వేజోన్ సాధనసమితి కార్యదర్శి. జె వి సత్యనారాయణ



అనంతగిరి: విశాఖపట్నం కేంద్రంగా రైల్వేజోన్ ఇవ్వాలని ప్రధాన డిమాండ్‌తో రైల్వేజోన్ సాధన సమితి కార్యదర్శి జె.వి.సత్యనారాయణ మండలంలోని బొర్రా గుహలు రైల్వే స్టేషన్‌వద్ద శుక్రవారం ఆయన మాట్లాడుతూ సమస్య ఉందని రైల్వేజోన్ ఇవ్వడం ద్వారా నిరుద్యోగ సమస్యలు తీరుతాయని కేంద్రం ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరచి పోవడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు అనంతరం ఉత్తరాంధ్ర జర్నలిస్ట్ ఫ్రంట్ అధ్యక్షులు వర్మ మాట్లాడుతూ విశాఖపట్నం రైల్వేజోన్ ఇచ్చేవరకు కేంద్రంపై పోరాటం సాగుతుందని డిల్లీలో ఉన్న పెద్దలకు మన సమస్యలను తెలియజేయడమే మన లక్ష్యంగా అందరూ పోరాడటానికి సిద్ధం అవ్వాలన్నారు విశాఖపట్నం నుంచి అరకులోయ వరకు చేపట్టిన ఈ రైలు యాత్రను విజయవంతంగా ముగిసిందని తెలిపారు.

ఈ కార్యక్రమములో సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు బి.గంగారావు .సిపిఎం జిల్లా నగర కార్యదర్శులు వెంకట రమణ. పైడిరాజు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దీసరిగంగరాజు. మండలకార్యదర్శి కిల్లో మొసియ. బొర్రామోటార్ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

### 22 న రాజాం రచయితల వేదిక సమావేశం

రాజాం: ఈనెల 22 ఆదివారం ఉదయం 9-00 గంటలకు రాజాం రచయితల వేదిక సమావేశం జరుగుతుందని రచయితల వేదిక నిర్వాహకుడు గార రంగనాథం తెలిపారు. స్థానిక విద్యా నికేతన్ పాఠశాలలో జరిగే సమావేశంలో కేంద్ర సాహిత్య అకాడెమీ యువపురస్కార గ్రహీత బాల సుధాకర మౌళి 'వర్తమాన తెలుగు కవిత దశ- దిశ' అనే అంశంపై ప్రసంగిస్తారు. సభ్యులు స్వీయ రచనలు వినిపిస్తారని అన్నారు. కవులు, రచయితలు, తెలుగు భాషాభిమానులు అందరూ హాజరు కావాలని రంగనాథం కోరారు.

## కె.ఎన్.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో

# విద్యార్థులకు బస్‌పాస్‌లు పంపిణీ



విశాఖపట్నం: కందుల నాగరాజు చారిటబుల్ చేస్తున్న సేవలు అభినందనీయమని పీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే ద్రోణంరాజు శ్రీనివాస్ రావు అన్నారు. శుక్రవారం దొండపర్తి రైల్వే స్కూల్ విద్యార్థులకు కె.ఎన్.ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో బస్‌పాస్‌లు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా అయన హాజరై మాట్లాడుతూ కందుల నాగరాజు కుటుంబం సభ్యులతో సహా వివిధ సేవ కార్యక్రమాలు చేపడుతున్నారని, ఈ విధంగానే మరిన్ని కార్యక్రమాలు భవిష్యత్తులో చేపట్టాలని ఆకాంక్షించారు.

ట్రస్ట్ చైర్మన్ కందుల నాగరాజు మట్లాడుతూ ప్రతీ ఏడాది చేపడుతున్న సేవ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 680 మంది విద్యార్థులకు బస్‌పాస్‌లు పంపిణీచేసారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కేదరినాద్, బద్రీ నాథ్, బంగారుశెట్టి, అప్పలరాజు, ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసురావు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# మూడు నెలలుగా జీతాలు లేని మున్సిపాల్టీ

యానాం: యానాం మున్సిపాలల్టీలో పనిచేస్తున్న ఉద్యోగులకు, సిబ్బందికి మూడు నెలలుగా జీతాలు రాని పరిస్థితి నెలకొంది. దీంతో ఉద్యోగులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. మే , జూన్, జూలై నెలలకు మున్సిపాల్టీలో పనిచేస్తున్న 63 మంది ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితికి మున్సిపాల్టీ ఆర్థిక పరిస్థితులు బాగులేక తీవ్రసంక్షోభంలో కూరుకుపోయింది. జీతాలు ఇవ్వడంలేదని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావుకు, పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావుకు, మున్సిపల్ కమీషనర్ జి. గౌరీ సరోజకు ఫిర్యాదు చేసినప్పటికీ జీతాలు రాని పరిస్థితి నెలకొని ఉందని ఉద్యోగులు ఆందోళ వ్యక్తంచేస్తున్నారు. మున్సిపాల్టీకి రావలసిన పన్ను బకాయిలు, వివిధ షాపులలో రావలసి అద్దె బకాయిలు వసూలైన సొమ్మునుండి జీతాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. వసూలైన బకాయిలలో మున్సిపాల్టీ నుండి ఇస్తున్న పింఛన్లకు సరిపోతుందని దీనివలన రావలసిన జీతాలు సకాలంలో రాకపోవడం ఉద్యోగులను ఇబ్బందులు కలిగిస్తుంది. జీతాలు సకాలంలో వచ్చేలా పుదుచ్చేరి ప్రభుత్వం చర్యలు చేపట్టి సత్వరం పరిష్కరించాలని ఉద్యోగులు కోరుతున్నారు.

### పలువురు సిఐలకు ఎస్‌పిలుగా పదోన్నతి

యానాం: పుదుచ్చేరి వ్యాప్తంగా ఉన్న పలువురు సిఐలకు ఎస్‌పిలుగా పదోన్నతి కల్పిస్తు పుదుచ్చేరి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. పుదుచ్చేరి సిఐడి ఇన్‌స్పెక్టర్ చింతా కొదండరాం , ఎస్ భాస్కరన్, సి మారన్, నల్లం క్రిష్ణరాయిబాబు, బి. రంగనాథన్, ఎన్. సెల్వం, కె.ఆర్. వీరవల్లవన్‌లకు ఎస్పీలుగా పదోన్నతులు కల్పించారు. వీరికి ఆయా శాఖలలో ఎస్‌పిలుగా నియమించడంతో పాటు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పదోన్నతులు పొందిన ఎస్పీలు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి, ముఖ్యమంత్రి వి. నారాయణసామిని, స్పీకర్ వైద్యలింగంను తదితరులను మర్యాదపూర్వకంగా కలిసారు.

### మైనర్ బాలికను అత్యాచారం చేసిన ముద్దాయికి పది సంవత్సరాలు జైలు శిక్ష

కొత్తపల్లి: మైనర్ బాలిక మాయమాటలు చెప్పి అత్యాచారానికి పాల్పడిన వ్యక్తికి రాజమండ్రి అదనపు ఒకటో జిల్లా జడ్జి సిహెచ్ కిషోర్ కుమార్ పది సంవత్సరాలు కఠిన కారాగారశిక్ష రెండు వేల రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పినట్టు కొత్తపల్లి మండలం ఎస్ఐ బి కృష్ణమాచార్యులు వివరాలిలా ఉన్నాయి ఉప్పాడకు చెందిన చొక్కా ఆనంద్ అనే వ్యక్తి గ్రామానికి చెందిన మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని నమ్మించి మాయమాటలు చెప్పి అత్యాచారానికి పాల్పడ్డారని ఈ విషయంపై బాలికల బంధువులు కొత్తపల్లి పోలీసువారికి ఫిర్యాదు చేశారు. కొత్తపల్లి ఎస్సై ఎ. చైతన్య కుమార్ కేసు నమోదుచేసి కోర్టులో హాజరుపరిచారు. ఈ కేసులో పూర్వపరాలు పరిశీలించిన మీదట నేరం రుజువు కావడంతో ముద్దాయి చొక్కా నందుకు పది సంవత్సరాలు కఠిన కారాగారశిక్ష 2000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని కొత్తపల్లి ఎస్సై బి కృష్ణమాచార్యులు తెలిపారు.

### 22న బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక

అమలాపురం : శ్రీసాయిరామ్ బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక ఆధ్వర్యంలో స్థానిక భూపయ్య అగ్రహారం నాగమణి నిలయంలో ఈ నెల 22వ తేదీ ఆదివారం బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు అయ్యగారి రామమూర్తి తెలిపారు. అన్ని శాఖల వారికి, అన్ని వర్గాల వారికి అనువైన సంబంధాలను కుదుర్చేందుకు ఈ వేదిక ఎంతో దోహదపడుతుందని అన్నారు. ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవలని ఆయన కోరారు. ఈ వేదికకు గౌరవ అతిథులుగా బిఎంఐసి(రి) చైర్మన్ మాదిరాజు శ్రీనివాసు, బ్రాహ్మణ వివాహ వేదిక పరిచయ కేంద్రం గౌరవాధ్యక్షులు వైవి.జగన్నాధరావు, ఎపిబిఎస్ఎస్ఎస్ ఉపాధ్యక్షులు మాచిరాజు రవికుమార్ తదితరులు పాల్గొంటారన్నారు. వివరాలకు శ్రీసాయిరామ్ బ్రాహ్మణ వివాహ సమాచార కేంద్రం, సాయిలీల అర్థోపెడిక్ ఆసుపత్రి దగ్గర, యర్రమిల్లి వారివీధి, అమలాపురం, సెల్: 9885106021, 9573142395, 8498930783 నెంబర్లకు సంప్రదించాలని అయ్యగారి శ్రీరామమూర్తి కోరారు.

### పర్యావరణాన్ని పరిరక్షించుకునే బాధ్యత సామాజిక బాధ్యతగా స్వీకరించాలి

**చీకురుమెల్లి కిరణ్‌కుమార్**

అమలాపురం : అమలాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం పర్యావరణ పరిరక్షణలో భాగంగా అంబేద్కర్ సేవా సమితి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం జరిగింది. విద్యార్థులతో కలిసి సేవా సమితి సభ్యులు మొక్కలు నాటించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సేవా సమితి వ్యవస్థాఫక అధ్యక్షులు చీకురుమెల్లి కిరణ్‌కుమార్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత అందరిపై ఉందని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకోవడాన్ని అందరి సామాజిక బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించుకుంటే ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతులుగా జీవిస్తారని తెలియజేశారు. మొక్కలు నాటి పెంచుదాం-పర్యావరణాన్ని కాపాడుకుందామని కిరణ్‌కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేవా సమితి ఉపాధ్యక్షులు సంసాని వెంకటరత్న కుమార్, కార్యదర్శి పట్నాల వెంకటరమణ మల్లిఖార్జునరావు, హెచ్‌ఎం కెవివి.సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు ఆర్.మధు శంకర్, ఆర్.సుబ్రహ్మణ్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

### అందరికి విద్య-ఉపాది కల్పించాలి:ఎస్ఎఫ్ఐ

అన్నవరం: తు.గో.జిల్లా అన్నవరంలో భారతి విద్యార్థి ఫెడరేషన్ విద్యా పరిరక్షణ యాత్ర శుక్రవారం స్దానిక డిగ్రీ కళాశాలను చేరుకుంది. ఈ యాత్ర ఎస్ఎఫ్ఐ జిల్లా సహయ కార్యదర్శి ఎమ్.గంగా సూరిబాబు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ.అశోక్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న విద్యార్థులు అందరికి విద్య-ఉపాది కల్పించాలని డిమాండ్ చేసారు. రాష్ట్రంలోని పేద విద్యార్థులు అందరికీ విద్య నేటికీ అందరికీ అందని ద్రాక్షలాగ మిగిలిపోయిందని అన్నారు. అదేవిధంగా జిల్లా కార్యదర్శి టి.రాజా మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇవ్వడం వలన యూనివర్సిటీలు వస్తాయని,అలాగే ఉపాధి అవకాశములు పెరుగుతాయని కావున తక్షణమే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా మరియు విభజన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేసారు. ఈ యాత్రలో ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, కార్యదర్శిలు కె.రమేష్, వై.రాము, రాష్ట్ర నాయకులు వినయ్, నాయుడు, సురేష్ మండల నాయకులు శివరాజ్, ఆనంద్, చిట్టిబాబు, తరుణ్, రాము, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపీకి ప్రజలే బుద్ధి చెబుతారు

తాళ్ళరేవు: కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో నాలుగు సంవత్సరాలు చెట్టాపట్టాలు వేసుకొని తిరిగి ప్రజా సమస్యలను గాలికి వదిలేసిన టిడీపీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి ప్రజలు దిమ్మతిరిగే విధంగా ప్రజలు బుద్ధి చెబుతారని తాళ్లరేవు వైఎస్ఆర్‌సిపి వాణిజ్యవిభాగ కన్వీనర్ తిల్లపూడి నాగేశ్వరరావు జోస్యం చెప్పారు. గతంలో జరిగిన ఎన్నికలలో మతోన్మాద పార్టీ బిజెపితో పొత్తుపెట్టుకొని ప్రజలకు 600 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత ప్రత్యేక హెూదాను విస్మరించి ప్యాకేజీలకు బిజెపీతో నాలుగు ఏళ్ళు అంటకాగి రాష్ట్రాన్ని సర్వనాశంచేసి నేడే ప్రత్యేక హెూదా కావాలని యు టర్న తీసుకొని నేడు ప్రజలను మరోసారి వంచిచడానికి ముమ్మరం ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు.

వచ్చేఏడాది ఎన్నికలు రానున్న నేపథ్యంలో ప్రజలను వచ్చించేం దుకు కేంద్రంలో బిజిపిపై అవిశ్వాస తీర్మానానికి రెండు పార్టీలు కూడబల్కుకొని డ్రామాలు ఆడుతున్నాయన్నారు. ఈ రెండు పార్టీ మోసా లను రానున్న ఎన్నికలలో ఒటు ద్వారా బుద్ధి చెపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.

# మొక్కలతోనే కాలుష్యాన్ని నివారించవచ్చు

## ఎస్సై సిహెచ్ విద్యాసాగర్



రావులపాలెం: విద్యార్ధులు విద్యతోపాటు పర్యావరణానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన వనం-మనం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం గవర్నమెంటు కాలేజీల ఆవరణలో తన సిబ్బందితో కలసి ఎస్సై సిహెచ్ విద్యాసాగర్ పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ విద్యార్ధులు నేడు నాటిన మొక్కలు రేపటి తరానికి ఫలాలు అందించిన వారవుతారన్నారు. నేటి విద్యార్ధులు మొక్కలు నాటి పెంచడం వల్ల పర్యావరణాన్ని కాపాడడమేకాక, భవిష్యత్తరాలకు మంచి ఫలితాలను అందించి తరతరాలకు వాతావరణ కాలుష్యం లేకుండా చేయవచ్చని అన్నారు. నేడు వాతావరణంలో విపరీతంగా పెరిగిపోతున్న కాలుష్యం నియంత్రణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించుకోవా లన్నారు. అందుకే ప్రతి ఒక్కరు మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టి వాటిని పరిరక్షించవలసిన బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అమ్మిరాజు, కానిస్టేబుల్ వి. దుర్గా ప్రసాద్, సిహెచ్‌వి కృష్ణ, జి.రమేష్, అనూష, విద్యార్ధులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# కాబ్‌లు, కార్పొరేట్ ట్రావలింగ్ ఏజెన్సీల కోసం ఆటోలపై నిషేధం !

## జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్య అధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ



విశాఖపట్నం: నిబంధనలు ఉల్లం ఘించిన ఆటో డ్రైవర్లపై అవసరమైతే క్రిమినల్ చర్యలు తీసుకోవాలి ... అంతే తప్ప ఏ కొద్ది మందిని దృష్టిలో ఉంచుకుని మొత్తం ఆటోలపై రాత్రి వేళల్లో పూర్తిగా నిషేధం విధించడం సమంజసం కాదని జిల్లా వినియోగదారుల సంఘాల సమాఖ్యఅధ్యక్షుడు కాండ్రేగుల వెంకటరమణ ధ్వజమెత్తారు. రవాణా శాఖ చర్యలు 'అత్త మీద కోపం దుత్త మీద చూపించిన' చందంగా ఉందని దుయ్యబట్టారు, దీనివల్ల కార్పొరేట్ ట్రావలింగ్ ఏజెన్సీలు, కాబ్‌ల వ్యవస్థకు మేలు చేకూర్చినట్టవుతుందని ఆరోపించారు. ప్రయాణి కుల హక్కులకు కాలరాసే హక్కు రవాణా శాఖకు లేదని, ఈ చర్యలకు ప్రభుత్వ అనుమతి లేదని ఆయన ఆరోపించారు. రాత్రి వేళల్లో ప్రయాణికులు గమ్యాన్ని చేరుకునేందుకు ఆటోలే శరణ్యమన్నారు. రాత్రి 10-30 గంటలు దాటితే ఆర్టీసీ సేవలు ఉండవన్నారు. దూర ప్రాంతాలకు వెళ్లేవారు, అర్ధరాత్రి రైల్వే, బస్సు స్టేషన్లకు చేరుకునే ప్రయాణికులు తమ గమ్యానికి చేరాలంటే ఆటోలే దిక్కన్నారు. తరచూ తప్పు చేస్తున్న ఆటో డ్రైవర్ల, నిబంధలకు విరుద్ధంగా తిరుగుతున్న ఆటోలపై నిఘా పెంచాలని, ఆటోలపై రాత్రి 7 నుంచి తెల్లవారుజాము 5 గంటల వరకు విధించిన నిషేధాన్ని పున:పరిశీలించాలని, లేకుంటే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని వెంకటరమణ డిమాండ్ చేశారు. తక్షణం జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, ట్రాన్స్‌పోర్టు కమిషనర్ ఎస్.వెంకటేశ్వరరావు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

### చంద్రన్న భీమా పేదల పాలిట ధీమా

రావులపాలెం : చంద్రన్న భీమా పేదల పాలిట ధీమా అని సర్పంచ్ కడలి లచ్చన్న అన్నారు. మండల పరిధి లక్ష్మీపోలవరం గ్రామానికి చెందిన యాండ్ర లక్ష్మి ఇటీవల మృతి చెందిన కుటుంబానికి ఒక లక్షా 95 వేల చంద్రన్న భీమా చెక్కును సర్పంచ్ కడలి లచ్చన్న ఏఎంసి డైరెక్టర్ కోనాల వెంకటరావు, జన్మభూమి కమిటీ సభ్యులు మృతురాలి భర్త సత్యనారాయణకు అందించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ మంజూరైన సొమ్ము లబ్దిదారుని బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని, వీరి వెంట సఖిలే వీరన్న, యాండ్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ మొండి వైఖరికి నిరసనగా

# కొవ్వొత్తులు, కాగడల ప్రదర్శనతో ర్యాలీ



అన్నవరం/తొండంగి: తూ.గో.జిల్లా తుని నియోజకవర్గం తొండంగి మండలం తొండంగి గ్రామంలో ఆంధ్రప్రదేశ్ విషయంలో కేంద్ర ప్రభుత్వం అత్యంత మొండిగా వ్యవహరించి, పార్లమెంటు సాక్షిగా ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయకుండా తీవ్రమైన అన్యాయం చేసినందుకు తెలుగు ప్రజల మనోభావాలకు అద్దం పెట్టాలా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కేంద్రంపై పార్లమెంటులో ప్రవేశ పెట్టిన అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా శుక్రవారం సాయంత్రం 6.00 గం లకు మండల ప్రజా పరిషత్తు కార్యాలయం గేటు వద్ద నుంచి తొండంగి మెయిన్ రోడ్డు కృష్ణాలయం వరకు కొవ్వొత్తుల ప్రదర్శనతో నిరసన ర్యాలీ ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు యడ్ల బేతాళుడు(రాజా), తెలుగుదేశం నాయకులు, సర్పంచులు ఎంపీటీ సీలు, పార్టీ కార్యకర్తలు మరియు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# చిత్రభాను

## ధడక్ రివ్యూ



'ధడక్' చిత్రంపై ఉన్నంత అంచనాలు బాలీవుడ్‌లో మరే సినిమాకీ లేవనే చెప్పాలి. ఎందుకంటే..అలనాటి నటి శ్రీదేవి పెద్ద కుమార్తె జాన్వి కపూర్ తొలి చిత్రమిదే. శ్రీదేవి 300లకు పైగా చిత్రాల్లో నటించిన సూపర్‌స్టార్. దాంతో జాన్విపై ప్రేక్షకుల్లో భారీగానే అంచనాలు ఉంటాయి. తొలి సినిమాతోనే మెప్పిస్తుందని ఆశిస్తారు. అదీకాకుండా మరాఠీలో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న 'సైరాట్'కు ఇది రీమేక్. మరి 'సైరాట్' స ృష్టించినన్ని రికార్డులు 'ధడక్' స ృష్టిస్తుందా? తొలి చిత్రంతో జాన్వి తల్లికి తగ్గ తనయ అనిపించుకుందా?

కథేంటంటే: రతన్ సింగ్(అశుతోష్ రానా) రాజస్థాన్‌లో పవర్‌ఫుల్ రాజకీయ నాయకుడు, వ్యాపారి. తక్కువ కులానికి చెందినవారికి మర్యాద ఇవ్వకూడదని వారితో మాట్లాడకూడదని ఇంట్లో వారికి షరతులు పెడుతుంటాడు. అతని కూతురు పార్థవి(జాన్వి) మాత్రం తన తండ్రి చెప్పే మాటలకు సమ్మతించదు.

కులం ఏదైనా అందరూ మనుషులే అన్నది ఆమె నమ్మే సిద్ధాంతం. ఈ నేపథ్యంలో మధుకర్(ఇషాన్ ఖత్తర్), పార్థవిని చూస్తాడు. పార్థవి, మధుకర్‌ల వ్యక్తిత్వాలు భిన్నంగా ఉంటాయి. మధుకర్ పిరికివాడు. జాన్వి ధైర్యవంతురాలు. తొలి చూపులోనే మధుకర్ పార్థవిని చూసి ఇష్టపడతాడు. తక్కువ కులానికి చెందిన మధుకర్‌ను పార్థవి ఎప్పుడూ ఆటపట్టిస్తుంటుంది. అలా ఇద్దరి మధ్య ప్రేమ చిగురిస్తుంది. ఈ విషయం పార్థవి తండ్రికి తెలీడంతో పెద్ద గొడవవుతుంది. ఇద్దరినీ విడదీయాలనుకుంటారు. మరి పెద్దలను ఎదిరించి ఇద్దరూ ఒక్కటయ్యారా? సమాజం వీరి ప్రేమను ఒప్పుకొందా? అనేదే సినిమా.

ఎలా ఉందంటే: వేర్వేరు కులాలకు చెందిన ఒక అమ్మాయి, అబ్బాయి ప్రేమించుకోవడం, అది ఇంట్లో వారికి నచ్చక గొడవచేయడం..ఈ నేపథ్యంలో చాలా సినిమాలు వచ్చాయి. అదీకాకుండా 'సైరాట్' సినిమా చూసినవారికి ఇందులో నటీనటులు తప్ప కొత్తదనం ఏమీ కనిపించదు. కొన్ని సన్నివేశాలను 'సైరాట్' నుంచి తీసుకుని రీమేక్ చేసినవే. సినిమా చూస్తున్నంతసేపు శశాంక్ తెరకెక్కించిన 'హంప్టీ శర్మా కీ దుల్హనియా', 'బద్రీనాథ్ కీ దుల్హనియా' ఛాయలు కన్పిస్తాయి. కానీ శశాంక్ రాసుకున్న కథ, కథనం ఆయన దర్శకత్వ ప్రతిభను మరోసారి రుజువు చేస్తాయి. సున్నితమైన ప్రేమ కథకు ఘాటైన విలనిజాన్ని జోడించి అందంగా తెరకెక్కించారు.

ఎవరెలా చేశారంటే: సినిమాలో ఇషాన్, జాన్విలే ప్రత్యేకం. ఇషాన్ ఎనర్జిటిక్‌గా చాలా బాగా నటించాడు. ఇషాన్‌కు ఇది రెండో చిత్రమే అయినా చాలా కాన్ఫిడెంట్‌గా నటించాడు. జాన్వి కూడా తన నటన, అందంతో మెప్పిస్తుంది. సినిమాలో ఆమె కళ్లతో పలికించే హావభావాలు, అమాయకత్వం ఆకట్టుకుంటాయి. కొన్ని సన్నివేశాల్లో జాన్వి తన పాత్రకు మించిన ప్రదర్శనతో ఆకట్టుకుంటుంది. సినిమాకు మరో ప్లస్ పాయింట్ సంగీతం. పాటలు మళ్లీ మళ్లీ వినాలనిపించేలా ఉన్నాయి. నిర్మాణ విలువలు ధర్మ ప్రొడక్షన్స్‌కు తగట్టుగా రిచ్‌గా ఉన్నాయి.

## W/O రామ్' రివ్యూ



స్టార్ వారసురాలిగా ఎంట్రీ ఇచ్చిన మంచు లక్ష్మి నటిగా తనకంటూ ప్రత్యేక ఇమేజ్‌ను సంపాదించుకున్నారు. ఇప్పటికే విలక్షణ పాత్రలో మెప్పించిన ఆమె తాజాగా %ఔ/ూ% రామ్ సినిమాతో మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చారు. తెలుగు తెర మీద అరుదుగా కనిపించే క్రైం ఇన్వెస్టిగేషన్ థ్రిల్లర్ జానర్‌లో తెరకెక్కిన ఈ సినిమాతో విజయ్ ఎలకంటి దర్శకుడిగా పరిచయం అయ్యాడు. టీజర్, ట్రైలర్‌లతోనే ఇంట్రస్ట్ క్రియేట్ చేసిన W/O రామ్ ప్రేక్షకులను ఏమేరకు ఆకట్టుకుంది..? నటిగా మంచు లక్ష్మి మరోసారి ఆకట్టుకున్నారా..?

గాయపడిన ఆరునెలల గర్భవతి 'దీక్ష' (మంచు లక్ష్మి) హాస్పిటల్‌లో కోలుకుంటుంది. కళ్లు తెరిచిన దీక్షకు తన భర్త రామ్ (సామ్రాట్), కడుపులోని బిడ్డ చనిపోయారని తెలుస్తుంది. అప్పటి వరకు ప్రమాదంగా భావిస్తున్న పోలీసులకు తన భర్తది హత్య చేశారని, హుడీ వేసుకున్న వ్యక్తి తనను గాయపరిచి తన భర్తను లోయలో పడేశాడని చెపుతుంది. ఎన్ని రోజులు గడిచినా పోలీసుల ఇన్వెస్టిగేషన్ ముందుకు కదలకపోవటంతో తానే స్వయంగా ఇన్వెస్టిగేషన్ ప్రారంభిస్తుంది. ఈ క్రమంలో రమణ చారీ (ప్రియదర్శి) అనే కానిస్టేబుల్ దీక్షకు సాయం చేస్తాడు. ఎంతో కష్టపడి ఈ క్రైం వెనుక ఉన్నది బ్యాంకాక్‌లో ఉండే రాఖీ (ఆదర్శ్) అని దీక్ష తెలుసుకుంటుంది. ఈలోగా విషయం తెలుసుకున్న ఆదర్శ మనుషులు.. దీక్షను చంపేందుకు ప్రయత్నిస్తారు. ఈ ప్రమాదాల నుంచి దీక్ష ఎలా తప్పించుకుంది..? రామ్ మరణానికి కారణం ఏంటి..? రాఖీని ఎలా అంతం చేసింది..? దీక్ష అంత రిస్క్ చేసి తానే స్వయంగా ఇన్వెస్టిగేషన్ చేయడానికి కారణం ఏంటి..? అన్నదే మిగత కథ.

సినిమాను మంచు లక్ష్మి వన్ ఉమెన్ షోలా నడిపించారు. కథ అంతా ఆమె చుట్టూనే తిరుగుతుంది. సినిమాలో ఒకటి రెండు సీన్స్ తప్ప మంచు లక్ష్మి తెరమీద కనిపించని సీన్స్ ఉండవు. ఇంత బాధ్యతను సమర్థవంతంగా పూర్తి చేశారు లక్ష్మి. భర్తను కోల్పోయిన బాధను దిగమింగుతూ అతని చావుకు కారణాలు వెతికే మహిళగా మంచి నటన కనబరిచారు. కొన్ని సన్నివేశాల్లో ఆమె ఎమోషన్స్ ను అండర్ ప్లే చేసిన తీరు సూపర్బ్ అనిపిస్తుంది. మరో ప్రధాన పాత్రలో నటించిన ప్రియదర్శి ఆకట్టుకున్నాడు. ఎక్కువగా కామెడీ పాత్రల్లో కనిపించిన ప్రియదర్శి.. సిన్సియర్ సీరియస్ కానిస్టేబుల్‌గా మెప్పించాడు. కరప్టడ్ పోలీస్ పాత్రలో శ్రీకాంత్ అయ్యంగార్ మంచి నటన కనబరిచాడు. ఆదర్శ్ విలన్ రోల్ లో పర్ఫెక్ట్ గా ఫిట్ అయ్యాడు. సామ్రాట్‌ది నటనకు పెద్దగా అవకాశం లేని అతిథి పాత్రే.

తొలి సినిమానే థ్రిల్లర్ జానర్ లో చేసే ప్రయత్నం చేసిన దర్శకుడు విజయ్ ఎలకంటి తన వంతు ప్రయత్నం చేశాడు. ఎక్కడా తాను అనుకున్న జానర్ నుంచి పక్కకుపోకుండా పర్ఫెక్ట్ థ్రిల్లర్‌ను తెరకెక్కించేందుకు ప్రయత్నించాడు. కమర్షియాలిటీ కోసం పాటలు, కామెడీ ఇరికించకుండా కథను నడిపించాడు.

అయితే థ్రిల్లర్ సినిమాలో ఉండాల్సిన వేగం మాత్రం కథనంలో కనిపించలేదు. భర్త, బిడ్డను కోల్పోయిన ఒంటరి మహిళను కుటుంబ, సభ్యులు చుట్టాలు పట్టించుకోకపోవటం కూడా విచిత్రంగా అనిపిస్తుంది. క్లైమాక్స్ లో వచ్చే ట్విస్ట్ ఆసక్తికరంగానే ఉన్నా.. తరువాత వచ్చే సీన్స్ ఆ స్థాయిలో లేవు. సినిమాకు మేజర్ ప్లస్ పాయింట్స్ రఘు దీక్షిత్ మ్యూజిక్. చాలా సన్నివేశాలను రఘు మ్యూజిక్ డామినేట్ చేసినట్టుగా అనిపిస్తుంది. ఎడిటింగ్ విషయంలో ఇంకాస్త ద ృష్టి పెట్టాల్సింది. సినిమాటోగ్రఫి, నిర్మాణ విలువలు సినిమా స్థాయికి తగ్గట్టుగా ఉన్నాయి.

## 'లవర్' రివ్యూ



కెరీర్ స్టార్టింగ్‌లో మంచి ఫాంలో కనిపించిన యంగ్ హీరో రాజ్ తరుణ్ తరువాత గాడి తప్పాడు. వరుస ఫ్లాప్ లతో కెరీర్‌ను కష్టాల్లో పడేసుకున్నాడు. రొటీన్ సినిమాలతో బోర్ కొట్టించిన రాజ్ తరుణ్ తాజాగా లవర్ గా ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సక్సెస్ ఫుల్ నిర్మాత దిల్ రాజు బ్యానర్‌లో తెరకెక్కిన ఈ సినిమా అనీష్ క ృష్ణ దర్శకుడు. ట్రైలర్ తో రాజ్ తరుణ్‌ను యాక్షన్ హీరోగా పరిచయం చేసే ప్రయత్నం చేసిన మేకర్స్... లవర్‌తో రాజ్ తరుణ్ కమర్షియల్ హీరోగా నిలబెట్టారా...? వరుస



పరాజయాలతో కష్టాల్లో ఉన్న ఈ యంగ్ హీరో సక్సెస్ ట్రాక్‌లోకి వచ్చాడా..?


రాజు (రాజ్ తరుణ్) అనాథ. అనంతపురంలో కస్టమైజ్డ్ మోటర్ బైక్ బిల్డర్‌గా పనిచేస్తుంటాడు. జగ్గు (రాజీవ్ కనకాల)ను తన సొంత అన్న గా భావించి వారి కుటుంబానికి చేదుడు వాదోడుగా ఉంటుంటాడు. ఫ్రెండ్స్ తో కలిసి హ్యాపిగా లైఫ్ ఎంజాయ్ చేస్తున్న రాజుకు ఓ గొడవ కారణంగా గవర్నమెంట్ హాస్పిటల్‌లో నర్సుగా పనిచేసే చరిత (రిద్ధి కుమార్) పరిచయం అవుతుంది. ఇద్దరు ప్రేమించుకుంటారు. (సాక్షి రివ్యూస్) హాస్పిటల్ లో ఏ చిన్న తప్పు జరిగిన ఎదిరించి మాట్లాడే చరిత, లక్ష్మి అనే అమ్మాయిని కాపాడే ప్రయత్నంలో తన ప్రాణం మీదకు తెచ్చుకుంటుంది. చరిత కాపాడాలనుకున్న లక్ష్మి ఎవరు..? ప్రభుత్వాన్నే గడగడలాండిచే వరదరాజులు (శరత్ కేడ్కర్)కు లక్ష్మికి సంబంధం ఏంటి..? లక్ష్మి, చరితలను రాజు ఎలా కాపాడాడు..? అన్నదే మిగతా కథ.

ఇన్నాళ్లు లవర్ బాయ్ ఇమేజ్ తో ఆకట్టుకున్న రాజ్ తరుణ్.. లవర్ సినిమాతో మాస్ కమర్షియల్ హీరోగా కనిపించే ప్రయత్నం చేశాడు. యాక్షన్ హీరోగా ప్రూవ్ చేసుకునేందుకు కష్టపడ్డాడు. హీరోయిన్ రిద్ధి కుమార్‌కు తొలి సినిమాలోనే నటనకు ఆస్కారం ఉన్న పాత్ర దక్కింది. తెర మీద అందంగా కనిపిం?చారు. అన్యాయాన్ని ఎదిరించే పాత్రలో చరిత పాత్రలో రిద్ధి కుమార్ మంచి నటన కనబరిచారు. రాజీవ్ కనకాల నటన సినిమాకు ప్లస్ అయ్యింది.(సాక్షి రివ్యూస్) చాలా రోజుల తరువాత ఫుల్ లెంగ్త్ రోల్‌లో కనిపించిన రాజీవ్ తనదైన ఎమోషనల్ పర్ఫామెన్స్ తో ఆకట్టుకున్నాడు. విలన్స్ గా అజయ్, సుబ్బరాజులు రొటీన్ పాత్రల్లో కనిపించారు. మెయిన్ విలన్‌గా నటించిన శరత్ కేడ్కర్‌ది అతిథి పాత్రే. ఆయన తెర మీద కనిపించేది కేవలం రెండు మూడు సీన్స్‌లోనే. హీరో ఫ్రెండ్స్‌గా సత్యం రాజేష్, ప్రవీణ్, సత్య , రాజాలు తమ పరిధి మేరకు ఆకట్టుకున్నారు.

నాలుగేళ్ల విరామం తరువాత దర్శకుడిగా సినమా చేసిన అనీష్ క ృష్ణ రొటీన్ కథ కథనాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. అక్కడక్కడా కాస్త కొత్తదనం కనిపించినా ఎక్కువ భాగం రొటీన్ ప్రేమకథలాగే సాగింది. ఫస్ట్ హాఫ్ ను కామెడీ, లవ్ స్టోరితో నడిపించిన దర్శకుడు అసలు కథ మొదలు పెట్టడానికి చాలా టైం తీసుకున్నాడు. కామెడీ కూడా ఆశించిన స్థాయిలో లేకపోవటం కాస్త నిరాశపరుస్తుంది. క్లైమాక్స్ కూడా ఆసక్తికరంగా లేదు. ప్రీ క్లైమాక్స్ వరుకు బాగానే ఉన్నా.. క్లైమాక్స్‌ను హడావిడిగా ముగించేసిన ఫీలింగ్ కలుగుతుంది. కార్‌ను హ్యాక్ చేయటం లాంటి అంశాలు ప్రేక్షకులకు అర్థం కావటం కాస్త కష్టమే. (సాక్షి రివ్యూస్)సంగీతం బాగుంది. ఒక్కో పాటకు ఒక్కో సంగీత దర్శకుడు పనిచేయటం కొత్త ప్రయోగమనే చెప్పాలి. సమీర్ రెడ్డి సినిమాటోగ్రఫి మరో ప్లస్ పాయింట్. ఇంటర్‌వెల్ కు మందు వచ్చే యాక్షన్ సీన్‌తో పాటు కేరళలో జరిగే సీన్స్ లో కెమెరా వర్క్ ఆకట్టుకుంటుంది. ఎడిటింగ్ నిర్మాణ విలువలు సినిమా స్థాయికి తగ్గట్టుగా ఉన్నాయి.

## ఆటగదరా శివ మూవీ రివ్యూ

టాలీవుడ్‌లో కాన్సెప్ట్ చిత్రాల జోరు పెరిగింది. కథాబలం ఉన్న చిత్రాలకు ఆదరణ పెరుగుతున్నది. కథా, కథనాలు చక్కగా ఉంటే పెద్ద చిత్రాలా? చిన్న చిత్రాలా? అనే తేడా లేకుండా సినిమాను ప్రేక్షకుడు భుజాన ఎత్తుకొని ఊరేగిస్తున్నాడు. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చిన ప్రేక్షకుల ముందుకు వచ్చిన చిత్రం ఆటగాదరా శివ. చక్కటి టైటిల్‌కు ఆ నలుగురు లాంటి గొప్ప చిత్రాన్ని రూపొందించిన చంద్ర సిద్ధార్థ తోడయ్యాడు. టీజర్లు, ఫస్ట్‌లుక్, ట్రైలర్ లాంటివి చిత్రంపై అంచనాలు పెంచాయి. రామ రామ రా అనే కన్నడ చిత్రం ఆధారంగా రూపొందిన ఆటగాదరా శివ చిత్రం ఎలా ఉందో తెలుసుకోవాలంటే కథలోకి వెళ్లాల్సిందే. ఆటగదరా శివ స్టోరి ఉరిశిక్ష పడి నాలుగు రోజుల్లో చావుకు దగ్గరైన ఖైదీ బాబ్జి (ఉదయశంకర్). బాబ్జిని ఉరితీయాలని జంగయ్య (దొడ్డన్న)కు అధికారులు ఆదేశాలు జారీ చేస్తారు. ఈ క్రమంలో సెంట్రీపై దాడి చేసి బాబ్జి జైలును పారిపోతాడు. ఊహించని పరిస్థితుల్లో జంగయ్య జీపులోనే బాబ్జి ప్రయాణించాల్సి వస్తుంది. ఆటగదరా శివ శివలో ట్విస్టులు బాబ్జీ హంతకుడని జంగన్న ఎలా గుర్తించాడు? ఈ ప్రయాణంలో బాబ్జి పరిస్థితి ఏంటి? బాబ్జిని జంగన్న ఉరి తీశాడా? లేదా బాబ్జి ఉరిశిక్ష నుంచి తప్పించుకొన్నాడా? అనే ప్రశ్నలకు సమాధానమే అటగదరా శివ చిత్ర కథ. ఫస్టాఫ్ అనాలిసిస్ రామ రామ రా అనే చిత్రం ఆధారంగా తెలుగు నేటివిటికి దగ్గరగా కొన్ని మార్పులు చేసి తెరకెక్కించారు దర్శకుడు చంద్ర సిద్ధార్థ. బాబ్జికి ఉరిశిక్ష పడటంతో కథలోకి నేరుగా ప్రేక్షకుడిని తీసుకెళ్తారు. జైలు నుంచి తప్పించుకొన్న బాబ్జి ఏకంగా జంగన్న జీపులోకి ఎక్కడంతో కథ ఆసక్తికరంగా మారుతుంది. ఈ మధ్యలో హైపర్ ఆది లవ్ ఎపిసోడ్ ఎంట్రీ ఇవ్వడం కథలోని ఇంటన్సెటీకి బ్రేక్ పడుతుంది. వినోదాన్ని రుద్దే ప్రయత్నంలో అసలు విషయం మరుగునపడినట్టు కనిపిస్తుంది. ఓ మంచి ట్విస్టుతో తొలి భాగం ముగుస్తుంది. సెకండాఫ్ రివ్యూ ఇక సెకండాఫ్‌లోనైనా భావోద్వేగంతో కథ ముందుకెళ్తుందా అనే ఎదురు చూసిన ప్రేక్షకులకు చంటి, భద్రం తాగుడు వ్యవహారం కంట్లో నలుసులా మారిపోతుంది. గర్భిణి ప్రసవం తర్వాత వచ్చే కొన్ని సీన్లు ఎమోషనల్‌గా సాగుతాయి. క్లైమాక్స్‌లో ఉరి తీసే సన్నివేశం ఊహించని ట్విస్ట్‌గా అనిపిస్తుంది. చంద్ర సిద్ధార్థ్ డైరెక్షన్ మానవ విలువలను తెరకెక్కించడంలో దర్శకుడు చంద్ర సిద్ధార్థ్ సిద్ధహస్తుడనడంలో ఎలాంటి సందేహం అక్కర్లేదు. ప్రేక్షకుడు థియేటర్‌కు రావడానికి అదే భరోసా కారణమైందని చెప్పవచ్చు. కానీ జంగన్న, బాబ్జీ మధ్య బంధాన్ని ప్రభావవంతంగా చూపలేక పోయాడనే చెప్పవచ్చు. అలాగే ఆది ప్రేమకథపై మరింత ద ృష్టిపెట్టాల్సింది. కథ, పాత్రల తీరు తెన్నుల్ని మార్చే కీలకమైన గర్భిణి ప్రసవం చాలా పేలవంగా సాగుతుంది. కనీసం క్లైమాక్స్‌లోనైనా జంగన్న, బాబ్జీ పాత్రలపై సానుభూతి కలిగేలా సన్నివేశాలను రాసుకొంటే సినిమా మరోస్థాయికి వెళ్లే అవకాశం ఉండేది. దొడ్డన్న పాత్రే బలంగా ఆటగదరా శివ చిత్రానికి బలం దొడ్డన్న పాత్రే. చాలా హుందాగా, గంభీరంగా ఆ పాత్రకు ప్రాణం పోశారు. సినిమా భారాన్ని ఏకంగా తన భుజానికి ఎత్తుకోవడంలో సఫలమయ్యారు. దొడ్డన్న గెటప్ ప్రేక్షకులను ఆకట్టుకొంటుంది. ఆయన పాత్రకు తగినట్టు కొన్ని భావోద్వేగమైన డైలాగ్స్ ఉంటే ప్రేక్షకుల మదిలో నిలిచిపోయేందుకు ఛాన్స్ ఉండేది. ఉదయ్ శంకర్ యాక్టింగ్ ఉదయశంకర్‌ది అదే పరిస్థితి. చేయని నేరానికి శిక్ష పడితే ఆ ఖైదీలో ఉండే ఆవేదన ఆ పాత్రలో ఏ కోశాన కనిపించదు. నటనకు స్కోప్ ఉన్నప్పటికీ ఆయన పాత్ర చాలా



పరిమితులకు లోనైనట్టు కనిపిస్తుంది. ప్రసవం సీన్‌లో హైలెట్‌గా మారే బాబ్జీ పాత్ర ఆకట్టుకునేలా ఉండదు. గెటప్ పరంగా సీరియస్ లుక్‌తో ఆకట్టుకొన్నాడు. రొటీన్ హైపర్ ఆది బుల్లితెరపై కనిపించే మాదిరిగానే హైపర్ ఆది పాత్ర రొటీన్‌గా సాగింది. హడావిడి తప్ప మరే కనిపించదు.

## చంద్రబాబు పాలనలో
# బీసీలకు అన్యాయం



విశాఖపట్నం: రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు పాలనలో కులవ ృత్తులు అంతరించిపోతున్నాయని బిసీలకు అన్యాయం జరుగుతుందని వైయస్సార్సీపి బిసి అధ్యయన కమిటీ కన్వీనర్ జంగా క ృష్ణమూర్తి అన్నారు. విశాఖపట్నంలో శుక్రవారం వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నాలుగేళ్ల చంద్రన్న పాలనలో బీసీలకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. కులవ ృత్తులు అంతరించిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు విదేశీ కార్పొరేట్ కంపెనీలకు రెడ్ కార్పెట్ వేసి రాష్ట్రంలో బీసీలను పట్టించుకోవటం లేదని ఆయన అంటున్నారుమేనిఫెస్టోలో చెప్పిన మాటలకు భిన్నంగా ఫీజు రీయింబర్స్మెంట్ పథకానికి ఆయన ఆరోపించారుటీడీపి బీసీ లకు కల్పించిన నామినేటెడ్ పోస్టులు.. నిధుల కేటాయింపులపై శ్వేత పత్రం విడుదల చేయాలన్నారు టీడీపీ పాలనలో బీసీలకు న్యాయం జరగక పోగా కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని ఆయన తెలిపారు. 1బీసీలను వోట్ బ్యాంకు గా టిడిపి వాడుకొంటున్నారు అని అన్నారు.. టిడిపి ప్రభుత్వం పరిపాలనలో బీసీలకు ఒరిగేదేమీ లేదన్నారు ఎన్నికల ముందు బీసీలపై ఎనలేని ప్రేమ చూపించారన్నారు

2012లో టిడిపి డిక్లరేషన్ అంశాలు నేటికి అమలు జరగట్లేదు అన్నారు మ్యానిఫెస్టోలో పెట్టినవి నేటి వరకు అమలు కాలేదని ఆక్షేపించారు. బీసీలకు నేటికీ ఆదరణ పనిముట్లు అందలేదని అన్నారు. ఈ సమావేశంలో కేకే రాజు,నాగిరెడ్డి కోలా గురువులు గిరికన గౌరీ , తుల్లి చంద్రశేఖర్ యాదవ్ రామన్నపాత్రుడు పక్కి దివాకర్ యువశ్రీ పలువురు నాయకులు పాల్గొన్నారు.

# నగర పరిధిలో 57499 గృహాల నిర్మాణానికి శ్రీకారం

## - రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధిశాఖామాత్యులు డా. పి. నారాయణ



విశాఖపట్నం: జివియంసి పరిధిలో బలహీన వర్గాలకు 57499 గృహాల నిర్మాణానికి శ్రీకారం చుట్టినట్లు రాష్ట్ర మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖామాత్యులు డా.పి.నారాయణ పేర్కొన్నారు. కౌన్సిల్ హాలులో శుక్రవారం అర్బన్ హౌసింగ్, ల్యాండ్ పూలింగ్, స్మార్ట్సిటీ కార్యక్రమాల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా మంజూరైన గృహాలలో 57499 గృహాల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు. మిగిలిన గృహాలు నిర్మాణం చేపట్టడానికి భూలభ్యత ఆటంకంగా మారినట్లు వివరించారు. ల్యాండ్ పూలింగ్ ద్వారా స్థలసేకరణ జరపాలని ఆదేశించారు. ప్రభుత్వ ఉత్తర్వులు వెలువడిన వెంటనే నెలరోజుల్లోగా 400 నుండి 500 ఎకరాల స్థలాల సేకరణకు అవకాశం ఉన్నట్లు జిల్లా కలెక్టర్ ప్రవీణ్కుమార్ పేర్కొన్నారు. రాష్ట్రమానవ వనరులశాఖామాత్యులు గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ భీమిలి నియోజక వర్గంలో నిర్మించనున్న 24 వేల గృహాలకు స్థలం కొరత ఉన్నట్లు వివరించారు. స్థలాన్ని సేకరించి గృహ నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కోరారు. ఏ.పి.టిడ్.కో, అర్బన్ హౌసింగ్, జాయింట్ కలెక్టర్ స్థాయిలో మోనిటరింగ్ చేయాలని పేర్కొన్నారు. జాయింట్ కలెక్టర్ సృజన మాట్లాడుతూ నాలుగు మండలాలకు చెందిన భూములను సర్వేచేసి తుది జాబితా రూపొందిస్తామని వారం రోజుల్లో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లు పనులు ప్రారంభించి జనవరి 2019 నాటికి పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. నెలకు 2500 గృహాల చొప్పున పూర్తి చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ పి.జి.వి.ఆర్ నాయుడు, శాసనసభ్యులు పి.విష్ణు కుమార్ రాజు, బండారు సత్యనారాయణమూర్తి, వాసుపల్లి గణేష్ కుమార్, వెలగపూడి రామక్రిష్ణరాజు, పీలాగోవింద సత్యనారాయణలు పలు అంశాలపై సూచనలిచ్చారు. రూ.111 కోట్లతో 17 స్మార్ట్సిటీ పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. రూ.314 కోట్లతో 10 పనులు పురోగతిలో ఉన్నట్లు వివరించారు. డిశంబరు 31 నాటికి మొత్తం పనులు పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆదేశించారు. అనంతరం డా.పి.నారాయణ మీడియా సమావేశం నిర్వహించి అన్న క్యాంటీన్ల విజయవంతం కావడం, ప్రజల్లో హర్షాతిరేకులు వెల్లివిరియడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో 203 అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేయగా లక్ష్యానికి మించి ప్రజలు ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. విశాఖనగరంలో 25 క్యాంటీన్లు నిర్మాణం లక్ష్యం కాగా 13 క్యాంటీన్లు తెరచారని ఆగష్టు 15 లోగా మిగిలిన 12 క్యాంటీన్లు ప్రారంభిస్తారని వెల్లడించారు. ఉత్తమ స్టాండర్డ్స్ ద్వారా పేదలందరికి హాయిగా, ఆనందంగా ఆహారం లభించడం ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు విజయంగా అభివర్ణించారు. వుడా విసి ఇన్ఛార్జి జివియంసి కమిషనర్ బసంత్కుమార్, చీఫ్ ఇంజనీర్ ఎన్.దుర్గాప్రసాద్, వుడా సెక్రటరీ శ్రీనివాసరావు అదనపు కమిషనర్ (జనరల్) జి.వి.వి.యస్ మూర్తి, యస్.యస్.వర్మ, సిసిపి విద్యుల్లత, పిడి యుసిడి డి.శ్రీనివాసన్, టిడ్కో ఇంజనీర్లు, జివియంసి, వుడా అధికారులు, ఇంజనీర్లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# రైల్వేజోన్ ఏర్పాటుకు ఇబ్బందేంటి?


## ఎంపీ రామ్మోహన్ నాయుడు



దిల్లీ: రైల్వే జోన్ ఏర్పాటు చేసేందుకు విశాఖకు అన్నిఅర్హతలు ఉన్నాయని.. అలాంటప్పుడు అక్కడ రైల్వేజోన్ ఏర్పాటు చేసేందుకు ఉన్న ఇబ్బందులేమిటని శ్రీకాకుళం ఎంపీ రామ్మోహన్ నాయుడు కేంద్రాన్ని ప్రశ్నించారు. అవిశ్వాసంపై లోక్సభలో చర్చ సందర్భంగా తీవ్ర ఉద్వేగంతో ఆయన తన ప్రసంగాన్ని హిందీలో కొనసాగించారు. విభజన హామీల అమలులో కేంద్రం అనుసరిస్తున్న వైఖరిని ఉండగట్టారు. విశాఖలో కావాల్సినంత భూమి, పోర్టు, పరిశ్రమలు ఉన్నాయని స్పష్టంచేశారు. కేంద్రమంత్రులు రాష్ట్రానికి ఎవరొచ్చినా ఓ చందమామా ఓ చందమామా అంటూ కథలు చెబుతున్నారని ఎద్దేవా చేశారు. విభజనతో ఏపీకి అన్యాయం జరుగుతుందని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ప్రకటించారని అన్నారు. ప్రత్యేక హెూదా ఐదేళ్లు కాదు.. పదేళ్లు కావాలని జైట్లీ, వెంకయ్యనాయుడు రాజ్యసభలో మాట్లాడిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. విభజన చట్టాన్ని అదే స్ఫూర్తితో అమలు చేయాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందన్నారు. చాలా సార్లు దిల్లీకి వచ్చిన సీఎం చంద్రబాబు పదే పదే గుర్తుచేశారన్నారు. ప్రత్యేక హెూదా, రైల్వేజోన్ గురించి కేంద్రంలోని పెద్దలను అడిగితే వేరే విషయాలు మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ముఖ్యమైన విశాఖ - చెన్నై పారిశ్రామిక కారిడార్కు ఇప్పటికీ పైసా కూడా ఇవ్వలేదన్నారు.

ఇప్పటివరకు ఏ విషయంపైనా స్పష్టంగా చెప్పలేదన్నారు. విద్యాసంస్థలకు సంబంధించి ఇప్పటివరకు చేసింది కేవలం 5 శాతం మాత్రమేనన్నారు. ఇదే స్థాయిలో చేసుకుంటూ పోతే విభజన చట్టంలోని అంశాలు అమలుచేసేందుకు 80 ఏళ్లు పడుతుందని చెప్పారు. పిల్లల భవిష్యత్తు బాగుంటుందనే ఆశతో రైతులు రాజధానికి భూములు ఇచ్చారని చెప్పారు. ఎస్పీవీ పెట్టి డబ్బులు తీసుకోమంటారు, ఆ మాట చెప్పేందుకు హరిబాబుకు అధికారం ఎవరిచ్చారు? అని నిలదీశారు.

## హైకోర్టును ఆశ్రయించిన
# పరిపూర్ణానంద స్వామి





హైదరాబాద్ : ఆరు నెలలపాటు నగర బహిష్కరణకు గురైన స్వామి పరిపూర్ణానంద స్వామి శుక్రవారం హైకోర్టును ఆశ్రయించారు. తనపై విధించిన నగర బహిష్కరణ ఉత్తర్వులను కొట్టివేసేలా ఆదేశాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. పరిపూర్ణానంద దాఖలు చేసిన పిటిషన్ సోమవారం విచారణకు రానుంది. పిటిషన్లో ప్రతివాదిగా హైదరాబాద్ పోలీస్ కమిషనర్ అంజనీ కుమార్ను చేర్చారు. శ్రీరాముడిపై సినీ విమర్శకుడు కత్తి మహేశ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన సంగతి తెల్సిందే. కత్తి మహేశ్ వ్యాఖ్యలకు నిరసనగా ధర్మాగ్రహ యాత్రచేపడతానని ప్రకటించిన ఆధ్యాత్మిక గురువు స్వామి పరిపూర్ణానందను నగరం నుంచి బహిష్కరిస్తూ పోలీసు కమిషనర్ అంజనీకుమార్ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు జూలై 10న ఆయనకు నోటీసులు జారీ చేశారు. అనుమతి లేకుండా ఆరు నెలల పాటు హైదరాబాద్లో అడుగు పెట్టొద్దని, నోటీసులు అందుకున్న 24 గంటల్లో నగరాన్ని విడిచిపెట్టాలని అందులో పేర్కొన్నారు.

మరుసటి రోజు తెల్లవారుజామున స్వామిని అదుపులోకి తీసుకున్న ప్రత్యేక బృందాలు ఆంధ్రప్రదేశ్ తూర్పుగోదావరి జిల్లా కాకినాడలోని శ్రీపీఠానికి తరలించాయి. పరిపూర్ణానంద స్వామి నగర బహిర్కఃణకు ముందే కత్తి మహేశ్ను కూడా ఆరు నెలల పాటు నగర బహిష్కరణ చేసిన సంగతి విదితమే.

## మ్యాచ్ గమనాన్ని మార్చే బంతులే కీలకం

దిల్లీ: ఇంగ్లాండ్తో సుదీర్ఘ పర్యటనలో భాగంగా టీం ఇండియా ఇప్పటికే పరిమిత ఓవర్ల సిరీస్ను పూర్తి చేసుకుంది. ముందుగా టీ20 సిరీస్ను 2-1తో కైవసం చేసుకొని, వన్డే సిరీస్ను 1-2తో కోల్పోయింది. ఈ క్రమంలో ఆగస్టు 1నుంచి ప్రారంభం కానున్న టెస్టు సిరీస్గానూ తొలి మూడు టెస్టులకు సంబంధించి జట్టును సెలక్షన్ కమిటీ బుధవారం ప్రకటించిన సంగతి తెలిసిందే. 18మంది సభ్యులతో కూడిన ఈ జట్టులో ముగ్గురు స్పెషలిస్టు స్పిన్నర్లు రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్కు సెలక్టర్లు చోటు కల్పించారు. పరిమిత ఓవర్ల క్రికెట్లో యువ స్పిన్నర్లు కుల్దీప్ యాదవ్, చాహల్ జోరు కొనసాగిస్తుండటంతో అశ్విన్, జడేజా కొంతకాలంగా జాతీయ జట్టుకు దూరమయ్యారు. ఈ క్రమంలో టెస్టు సిరీస్కు మళ్లీ సెలక్షన్ కమిటీ నుంచి పిలుపు రావడంతో ఈ సిరీస్ కోసం ఎంతో ఆత ృతగా ఎదురుచూస్తున్నట్లు అశ్విన్ పేర్కొన్నాడు. 'నా వరకు వస్తే ఇంగ్లాండ్ పిచ్లపై క్రికెట్ ఆడటాన్ని నేను ఎంతగానో ఆస్వాదిస్తాను. అక్కడి పరిస్థితులను అర్థం చేసుకొని మ్యాచ్ గమనాన్ని మార్చే విధంగా బంతులు విసరడం చాలా కీలకం. ఈ క్రమంలో అక్కడి పిచ్లపై నాకున్న అనుభవాన్ని ఉపయోగించుకొని అత్యుత్తమ ప్రదర్శన చేయాలని ఆశిస్తున్నట్లు' అశ్విన్ చెప్పుకొచ్చాడు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750

# సమాజహితంగా పారిశ్రామిక రసాయనాల వినియోగం

## ఇండో-యుఎస్ వర్క్షాప్ లో గీతం అద్యక్షులు డాక్టర్ మూర్తి

సాగర్నగర్: పారిశ్రామిక అవసరాల కోసం, ఔషధాల తయారీనిమిత్తం ఉపయోగించాల్సిన రసాయనాల వినియోగంలో సమగ్ర భద్రత అవసరమని ముఖ్యంగా తీవ్రవాదుల బారిన పడకుండా సమాజహితంగా రసాయనాలు వినియోగించాల్సిన అవసరం ఉందని గీతం అద్యక్షులు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి సూచించారు.

అమెరికాకు చెందిన పసిఫిక్ నార్త్ వెస్ట్ నేషనల్ లేబోరేటరీ, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ,కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చి, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంతో కలిసి నిర్వహిస్తున్న రసాయనాల 'ఉభయ ఉపయెగాలు-పరిరక్షణ' రెండు రోజుల వర్క్షాప్ ను డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి శుక్రవారంన ప్రారంభించారు.

రసాయనాలను ఎరువుల తయారీలో, ఔషధాల తయారీలో, వివిధ పారిశ్రామిక ఉత్పత్తుల తయారీకి ఉపయోగించడం దేశంలో క్రమేపి పెరుగుతోందని




అయితే పారిశ్రామిక అవసరాలకు వినియోగించే రసాయనాల భద్రత విషయంలో వరసగా జరుగుతున్న ప్రమాదాలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయన్నారు.విశాఖ పరిసరాలలోని పరిశ్రమలలో గడచిన సంవత్సర కాలంలో జరిగిన పారిశ్రామిక ప్రమాదాలను ఆయన ఉదహరిస్తూ వీటి నివారణకు సూచనలు అందించాలని కోరారు.



పసిఫక్ నార్త్ వెస్ట్ నేషనల్ లేబోరేటరీ ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ క్లిఫర్డ్ గంజ్ మాట్లాడుతూ అమెరికాలో 4,400 రసాయనిక నిల్వ కేంద్రాల పై ప్రభుత్వం ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతుందన్నారు.రసాయనాలు ఉగ్రవాదుల చేతిలో పడితే సమాజ విధ్వంసానికి దారితీయగలదన్నారు.పరిశ్రమలలో యంత్రాల నియంత్రణ సాంకేతిక పరిజ్ఞానంతో జరుగుతున్న దృష్ట్యా సైబర్ దాడులతో రసాయనాలను వినాశనానికి దారి తీయకుండా జాగ్రత్త వహించాలన్నారు.

కార్యక్రమానికి గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు అద్యక్షత వహించారు. ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు డాక్టర్ ఎస్.ప్రభాకర్, డాక్టర్ కె.శ్రీనివాస్, ఇండియన్ కెమికల్ కౌన్సిల్ నిపుణుడు డాక్టర్ రామ్ నారాయణ్, పసిఫిక్ నార్త్ వెస్ట్ నేషనల్ లేబోరేటరీ శాస్త్రవేత్తలు కెన్నెత్ ఫెర్గూసన్, డాక్టర్ రాధాకృష్ణమోతుకూరి, గీతం యుజిసి వ్యవహారాల డైరక్టర్ ప్రొఫెసర్ సి.హెచ్.రామకృష్ణ, గీతం సైన్స్ సలహదారు ప్రొఫెసర్ కె.లక్ష్మణ్దాస్, గీతం సైన్స్ ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్.ఎ.అరుణలక్ష్మి పాల్గొని ప్రసంగించారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

# తుమ్మపాల ఫ్యాక్టరీకి నిధులు మంజూరు చేయాలి

## ప్రజా సంఘాల నాయకుల డిమాండ్



అనకాపల్లి : తుమ్మపాల వివి రమణ కో ఆపరేటీవ్ సుగర్ ఫ్యాక్టరీని ఆధునీకరించి, సహకార రంగంలో నడిపించాలని, అఖిలపక్ష రైతు సంఘ నాయకులు డిమాండ్ చేసారు. మంగళవారం వై.విజయ్ కుమార్ హాలులో జరిగిన ఈసమావేశంలో అఖిలపక్ష నాయకులు ఏకగ్రీవ తీర్మానం చేసారు. సిపిఐ రాష్ట్ర నాయకులు కెవి ప్రసాద్ మాట్లాడుతూ ఎంతో సుదీర్ఘ కాలం చరిత్ర గలిగిన, తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ మనుగడకు ముప్పు వాటిల్లే విదంగా, అధికార పార్టీ చేస్తున్న సంస్కరణలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. సుగర్ ఫ్యాక్టరీ మనుగడపై, మాజీ పార్లమెంట్ సభ్యులు వివి రమణ ఎంతో అభివృద్ధి చేసారని, నాటి మహానీయులు నెలకొల్పిన సుగర్ ఫ్యాక్టరీలను నేటి పాలకులు నిర్లక్ష్య కారణంగా మూతపడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేసారు. రైతే రాజుగా నాటి రోజుల్లో ఎంతో కోలాహలంగా గ్రామాల్లో సందడిగా ఉండేదని, సుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్ సమయంలో రైతులు, కార్మికులకు అవధులు లేని ఆనందం నిండుకుండేదని నేటి రోజుల్లో నిరాశలే మిగిలాయన్నారు. మూతపడిన తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీని ప్రభుత్వం నిధులతో ఆదునీకరించి సహకార రంగంలో రైతులు భాగస్వామ్యంతో నడిపించాలని, కార్మికులు బకాయిపడ్డ 46 నెలల జీతాలను తక్షణమే చెల్లించాలని, ఫ్యాక్టరీ ఆదునీకరణకు 30 కోట్ల రూపాయుల తక్షణమే కేటాయించాలని, వచ్చే సీజన్‌కు క్రషింగ్ నిర్వహించేందుకు నిధులు మంజూరు చేయాలని, ఫ్యాక్టరీ అప్పులను మాఫీ చేయాలని, సుగర్ ఫ్యాక్టరీ ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే ఆలోచనలను విరమించాలని, శారదానదిపై తుమ్మపాల తగరం పూడి వద్ద నిర్మించే ఆనకట్ట కట్టాలనే నిర్ణయాన్ని ప్రభుత్వం విరమించుకోవాలని టెండర్లను నిలుపుదల చేయాలని శారధానదిపై దిగువ ఆనకట్టపై రైతులు సాగునీరు అందించే శిధిలమైన గ్రోయిన్లను శాశ్వత ప్రాతిపదికన నిర్మించాలని, రైతు సంఘం నాయకులు డిమాండ్ చేసారు. డైట్ కళాశాల కరస్పాండెంట్ దాడి రత్నాకర్ సిపిఐ, సిపిఎం నాయకులు వైఎన్ భద్రం, బాలకృష్ణ, మళ్ల మాదవరావు, మాజీ కౌన్సిల్ విల్లూరి పైడారావు, కనిశెట్టి సురేష్ బాబు, రాజాన దొరబాబు, కోన లక్ష్మణ్ తదితర వక్తలు మాట్లాడుతూ ఫ్యాక్టరీ మనుగడకు ముప్పు వాటిల్లేవిదంగా, అధికార పార్టీ ఎమ్మెల్యే , ఎంపీలు చేస్తున్న ప్రయత్నాలపై, వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎన్నికలలో పోటీ చేసిన నాయకులందరూ రైతులు, కార్మికులు, సుగర్ ఫ్యాక్టరీ అంటూ నమ్మబలికి గెలిచిన తర్వాత మొండి చేయి చూపిస్తున్నారు. వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. సుమారు మూడు నియోజక వర్గాల పరిధిలో గల సుగర్ ఫాక్టరీని గత నాలుగేళ్లుగా క్రషింగ్ నిర్వహించకుండా, మూత వేయడం తెలుగుదేశం నాయకులకు సిగ్గుచేటన్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకుని క్రషింగ్ నిర్వహించాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు శ్రీరాందాసు గోవింద్, పెంటకోట సత్యనారాయణ, కర్రి సూర్య నారాయణ, ఆడారి చినఅప్పారావు, పెంటకోట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తకోట పిహెచ్‌సిని 30పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలి



పిహెచ్‌సి వద్ద ఆందోళన చేస్తున్న దృశ్యం

రావికమతం : కొత్తకోట పిహెచ్‌సిని 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని దళిత బహుజన సంక్షేమ సమాజం జిల్లా కన్వీనర్ మల్లేటి రాజు ఆధ్వర్యంలో మంగళవారం పిహెచ్‌సి వద్ద ఆందోళన చేశారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. సుగర్, బిపి, గ్యాస్టిక్‌తో పాటు అన్ని మందులను సక్రమంగా పంపిణీ చేయాలన్నారు. ఆశ కార్యకర్తల బకాయిలు గౌరవ వేతనం చెల్లించాలన్నారు. కేంద్రంకు అన్ని వైద్య పరికరాలు ఆపరేషన్లు చేయడానికి అన్ని సదుపాయాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్.శివ, గాలి పెంటయ్య, అడవిరాజు, అచ్యుతరావు, దేముడు, రామారావు, కొర్రా నూకరత్నం పాల్గొన్నారు.

## పూసపాటి ఆనంద్ సేవలు శ్లాఘనీయం




ఆనందపై లోక్‌సత్తా పార్టీ సమావేశం

విజయనగరం: విద్యలో ఉన్నత శిఖరాలు అధిరోహించి దేశదేశాల్లోని వివిధ విశ్వ విద్యాలయాల్లో డాక్టరేట్లు సాధించి ఉన్నత విలువలకై దేశానికి సేవ చేసిన కీ.శే. డాక్టర్ పూసపాటి ఆనందగజపతిరాజు కృషి ఆదర్శ నీయమని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ అన్నారు. ఆనందగజపతిరాజు 69వ జన్మదినోత్సవం మంగళవారం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వర్గీయ పి.వి.జి.రాజు తనయుడిగానే కాకుండా తానొక ప్రత్యేకమైన శైలి కలవారని, రాజకీయాల్లో ఎన్టీఆర్ పిలుపునందుకుని తొలికేబెనెట్‌లో విద్య, ఆరోగ్య శాఖా మాత్యులుగాసేవలు అందించారని తెలిపారు. అనేక విద్యా సంస్థల మంజూరుకు కృషి సల్పారని చెప్పారు. ఇండో అమెరికన్ యూనివర్శిటీ కూడా అందుకే డాక్టరేట్ ఇచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు నాగభూషణం, చిన్నారావు, రాజారావు తదితరులు పాల్గొన్నారు.

## 21న నాల్గవ అంతర్జాతీయ యోగా డే

### జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు



విజయనగరం : నాల్గవ అంతర్జాతీయ యోగా డే సందర్భంగా ఈనెల 21న ఉదయం 6 గంటలకు స్థానిక జిల్లా గ్రంధాలయ సంస్థ మేడపైన చాసో హాల్‌లో యోగా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అందరూ ఆహ్వా నితులేనని జిల్లా రెవిన్యూ అధికారి జె.వెంకటరావు తెలిపారు. జిల్లా కలెక్టర్, ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో యోగాడే నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. మంగళవారం జిల్లా రెవిన్యూ అధికారి ఛాంబర్‌లో యోగాడే ఏర్పాట్లుపై ఆయూష్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా డే కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, ప్రజా ప్రతినిధులు, సంయుక్త కలెక్టర్, సంయుక్త కలెక్టర్-2, జిల్లా రెవిన్యూ అధికారి, జిల్లా అధికారులు పాల్గొంటారన్నారు. యోగాపై ఆసక్తి వున్న అందరూ పాల్గొని విజయవంతం చేయా లని కోరారు.

సాధ్యమైనంత వరకు యోగా చేయుటకు అనుకూలమైనతెల్లటి దుస్తులైన కుర్తా, పైజామా దరించిహాజరు కావాలన్నారు. యోగాలో అనుభవజ్ఞులైన వారిచే యోగాసనాలు వేయించడం, నేర్పించడం జరుగుతుందని, యోగా వలన కలిగే ఉపయోగాలు గురించి వివరించడం జరుగుతుందన్నారు.

## సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలి



విజయనగరం: (జామి) : పాడిరైతుల అభ్యున్నతికి శ్రీవిజయవిశాఖ యాజమాన్యం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జామి మండలం అన్నంరాజుపేట పాలసేకరణ కేంద్రం అధ్యక్షుడు లింగాల నారాయణరావు కోరారు. ఏరువాక నగదు బదిలీ కింద 86 మంది రైతులకు మంగళవారం 90వేల రూపాయలను నగదు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నారాయణరావు మాట్లాడుతూ విశాఖ డైరీ పాడిరైతుల సంక్షేమానికి అనేక రాయితీలను అందిస్తోందని చెప్పారు. రైతులతో పాటు వారి కుటుంబ సభ్యులకు రాయితీపై వైద్యసేవలు అందించడమే కాకుండా వారిపిల్లలకు విద్యను కూడా అందిస్తోందన్నారు. అన్నంరాజుపేట పాలసేకరణ కేంద్రం ద్వారా ప్రతిరోజు 500 లీటర్ల పాలను సేకరించాలని లక్ష్యంగా నిర్ణయించామని నారాయణరావు తెలిపారు. ప్రస్తుతం తమ కేంద్రంద్వారా రోజుకి 200 లీటర్ల పాలను సేకరిస్తున్నామని దీనిని 500 లీటర్లకు పెంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్ది పాలశీతలీకరణ కేంద్రం పర్యవేక్షకుడు వై.భగవాన్, పాలసేకరణ కేంద్రం సభ్యులు లింగాల నర్సింగరావు, మువ్వ రమణ, బొట్ట సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

## 25వేల ఎకరాలలో సూక్ష్మ నీటి సేద్యానికి లక్ష్యం

### జిల్లా కలెక్టర్ డా.ఎం.జవహర్‌లాల్



విజయనగరం : జిల్లాలో 2018-19 ఆర్థిక సంవత్సరానికి సూక్ష్మ నీటి సేద్యానికి 25 వేల ఎకరాలకు లక్ష్యంగా నిర్ధేశించుకోవాలని వ్యవసాయ, అనుబంధ శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ డా.ఎం.హరి జవహర్‌లాల్ పిలుపునిచ్చారు. మంగళవారం ఎపిఎంఐపి జిల్లాలో ఏర్పాటుచేసుకున్న లక్ష్యాల సాధన గురించి జరిగిన సమీక్షా సమవేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. సూక్ష్మ సేద్యంపై మండలాల వారీగా పని చేస్తున్న అధికారులు శ్రద్ధతో లక్ష్యాలు నెరవేర్చాలన్నారు. క్షేత్రాధికారులు నిరంతరం కృషి చేస్తే లక్ష్యాల సాధన సులబమవుతుందని అన్నారు.

సూక్ష్మ సేద్యానికి ప్రభుత్వం ఇప్పటికి మొత్తం నిధులలో 50 శాతం విడుదల చేసిందని, ప్రగతి కనబడుతున్నకొద్ది మిగిలిన 50 శాతం నిధులు విడుదల చేస్తుందన్నారు. ప్రభుత్వం ఏర్పర్చుకున్న లక్ష్యాలను విశ్వసనీయతతో అధికారులు కృసి చేయాలన్నారు. సత్యమనేది సూర్యుని వంటిదని అది శాశ్వతమని అధికారులు విశ్వస నీయతను కూడా ఆ స్థాయిలో నిరూపించుకోవాలన్నారు. ప్రతి మండలం లోను ఏ పంటకు అను కూలమో ఆ పంటలు మాత్రమే ప్రోత్సహిం చాలన్నారు. 2018-19 ఆర్థిక సంవత్సరానికి సూక్ష్మ సేద్య ప్రణాళిక లక్ష్యాలకు మైక్రో ఇరిగేషన్ కంపెనీలు జైన్ కంపెనీ, నాగార్జున కంపెనీ, నేటాఫిన్ కంపెనీ, కొటారి కంపెనీ, ఫినోలెక్స్, అక్షయ కంపెనీలకు ఎంపిక చేసామన్నారు. ఉద్యాన పంటలైన మామిడి, కొబ్బరి, బొప్పాయి, అరటి, జామ, పామాయిల్ కూర గాయలు, పూలసాగుకు వ్యవసాయ పంటలైన మొక్కజొన్న, చెరకు పంటలకు మరియు పట్టు పరిశ్రమకు సంబంధించి మల్బరీ సాగునకు పరికరాలు ఏర్పర్చుకున్న లక్ష్యాలను 20 వేల ఎకరాలకు బదులు 25 వేల ఎకరాలకు లక్ష్యాలు నిర్దేశించుకోవాలన్నారు. ఈ సమీక్షాసమావేశంలో ఇన్‌ఛార్జి సంయుక్త కలెక్టర్-2 కె.సుబ్బారావు, ఎపిఎంఐపి పథక సంచాలకులు బి.పాండురంగ, ఉద్యాన శాఖ ఉప సంచాలకులు పిఎన్‌వి లక్ష్మీనారాయణ, విజయనగరం, బొబ్బిలి ఉద్యాన శాఖ సహాయ సంచాలకులు లక్ష్మీ, శ్రీనివాస్, వ్యవసాయ శాఖ ఉప సంచాలకులు అప్పలస్వామి, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## పేదవారి వైద్యానికి ప్రభుత్వం పెద్దపీట

జరిగిందని, ఈ విషయమై ముఖ్యమంత్రితో మాట్లాడి నిధులు మంజూరైనట్లు చూసి అభివృద్ధి పనులు చేపడతామన్నారు. ప్రసవానంతరం వైద్యం కోసం, తల్లిపిల్లల క్షేమం కోసం ఎక్స్‌ప్రెస్ సంచార వాహనాలు ప్రారంభించి చాలా ఖర్చుతో ఎన్టీఆర్ వైద్య శిబిరాలను కూడా ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం మంత్రి గంటా శ్రీనివాసరావు కెజిహెచ్‌లో మిగతా వార్డులను కూడా తిరిగి రోగుల పరిస్థితి, వారికి అందుతున్న వైద్య సదుపాయాలు గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవాని భాస్కర్, శాసనభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, మాజీ శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్, మాజీ శాసనసభ్యుడు రెహ్మాన్, పార్వతీపురం శాసనమండలి సభ్యుడు జగదీష్, కెజిహెచ్ సూపరింటెండెంట్ జి. అర్జున్, ఆర్‌ఎంఓ శాస్త్రి, ఏఎంసి ప్రిన్సిపాల్ పివి సుధాకర్, డిప్యూటీ సూపరింటెండెంట్ ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## మహాసంప్రోక్షణలోనూ భక్తులను అనుమతించాలి

సూచించారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా చూడాలని.., పూజాది కార్యక్రమాలకు అవాంతరాలు కలుగకూడదని అధికారులకు స్పష్టం చేశారు. దిగువకు సముద్ర తీరంలోకి కొట్టుకుపోయి ఉంటారని అధికారులు భావిస్తున్నారు. దీంతో సహాయ బృందాలు యానాం దిగువున సావిత్రి నగర్ భైరవపాలెం నుంచి గాలిస్తున్నాయి. మరో ఐదుగురు ఆచూకీ ఇంకా లభించాల్సి ఉంది. బాధిత కుటుంబ సభ్యులు తమ బిడ్డల చివరి చూపు కోసం తీవ్ర మనోవేదనతో ఎదురు చూస్తున్నారు. పశువుల్లంక నుంచి సలాదివారిపాలెం లంక గ్రామాలకు రాకపోకలు సాగించడానికి అధికారులు పంటు ఏర్పాటు చేశారు. లైఫ్ జాకెట్లు కూడా అందుబాటులో ఉంచారు.

***పడవ బోల్తా బాధితులకు అండగా ఉంటాం***
***హోంమంత్రి చినరాజప్ప***

తూర్పుగోదావరి జిల్లా పశువుల్లంక పడవ ప్రమాద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటామని హోంమంత్రి చినరాజప్ప చెప్పారు. బాలికలకు కూడా రూ.5 లక్షల పరిహారం చెల్లిస్తామని చెప్పారు. యానాం శివారు సావిత్రినగర్, తూర్పుగోదావరి జిల్లా భైరవపాలెం సముద్ర తీరంలో పడవలో కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఎస్పీ విశాల్ గున్నీ, ఎమ్మెల్యే దాట్ల బుచ్చిబాబు తదితరులతో కలిసి హోంమంత్రి పడవలో ప్రయాణించారు. గంటన్నర సేపు సముద్రంలో గాలింపు చర్యలను పర్యవేక్షించారు.

అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కోటిపల్లి-నర్సాపురం రైల్వేలైన్ వంతెన నిర్మాణానికి కేంద్రం తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గోదావరిలో రోజురోజుకూ కోతకు గురవుతున్న శేరుల్లంక రక్షణకు తక్షణం చర్యలు ప్రారంభించాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారులను ఆదేశించారని రామచంద్రపురం ఎమ్మెల్యే తోట త్రిమూర్తులు చెప్పారు. జీవోలు విడుదల చేసి ఏడాదిన్నర అయినా గోదావరిలో లంక గ్రామాల రక్షణకు నిర్మాణ పనులు ప్రారంభించకపోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిపారు. గోదావరి లంక గ్రామాల్లో 8 చోట్ల పంటులు ఏర్పాటు చేస్తామని కలెక్టర్ కార్తికేయ మిశ్రా చెప్పారు.

## చంద్ర (రాక్షస) పాలనలో కుంభకోణాలెన్నో..

కేసులో ఇరుక్కుని చంద్రబాబు రాత్రికి రాత్రి పారిపోయి విజయవాడ వచ్చారని కన్నా పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం నుంచి ఏపీకి రావలసిన వేల కోట్ల రూపాయలను ఓటు నోటు కేసుకు భయపడి అడగడలేదని విమర్శించారు. ప్రత్యేక ప్యాకేజీని చంద్రబాబు అంగీకరించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్యాకేజీ ఇచ్చినందుకు ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు టీడీపీ నేతలు సన్మానాలు కూడా చేశారన్నారు. అంతేకాక ప్రధాని మోదీని అభినందిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశారు. కాగా, చంద్రబాబు నాలుగేళ్ల పాలనపై శ్వేతపత్రం విడుదల చేయాలని కన్నా డిమాండ్ చేశారు. తన ఫోన్ ట్యాప్ చేస్తున్నారని కేంద్ర హోంమంత్రికి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. చంద్రబాబు అనుభవం అబద్ధాలు ఆడటానికి ఉపయోగపడుతుందని బీజేపీ నేత కన్నా లక్ష్మీనారాయణ ఎద్దేవా చేశారు.

## అన్ని పార్టీలూ సహకరించాలి

నెలకొన్న సమస్యలపై సభలో చర్చించాలని కోరినట్టు ఆయన తెలిపారు. అయితే, ఉన్నత విద్యలో ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లను ప్రభుత్వం కల్పించకపోవడాన్ని సభలో లేవనెత్తుతామని సమాజ్ వాదీ పార్టీ నేత రాంగోపాల్ యాదవ్ వెల్లడించారు. ఈ అంశంలో ప్రభుత్వం నుంచి సరైన హామీ వచ్చే వరకు సభను సజావుగా సాగనీయబోమని ఆయన స్పష్టంచేశారు. మరోవైపు, దిల్లీ ప్రభుత్వంపై కేంద్రం వివక్ష చూపుతోందని ఈ భేటీలో ఆప్ నేత సంజయ్ సింగ్ ఆరోపించారు.

## పాతికేళ్లపాటు సేవ చేస్తా

చెప్పారు. క్షేత్రస్థాయిలోకి 20 లక్షల పుస్తకాలు పంపించామని చెప్పారు. సామాజిక బాధ్యతతో కూడిన రాజకీయాలు తెలుగు రాష్ట్రాల్లో రావాలనేది జనసేన ఉద్దేశ్యమని చెప్పారు. సహనంతో పార్టీ నిర్మాణం చేయాల్సి ఉందన్నారు. ఎవరైతై సమస్యలలో కూరుకుపోయి ఉన్నారో వారికి జనసేన అండగా ఉంటుందని, వారికి చేరువ అవుతామని చెప్పారు. మీ అందరి బ్లెస్సింగ్స్ ఉన్నాయి కాబట్టి జాగ్రత్తగానే ఉన్నానని వ్యాఖ్యానించారు. కార్యాలయంలో అభిమానులు, కార్యకర్తలు పవన్‌కు అనుకూలంగా నినాదాలు చేశారు. కాల్ సెంటర్ ప్రారంభోత్సవానికి వచ్చిన వారిని మరోసారి ఇక్కడే కలుస్తానని, ఈసారి ఫొటో గ్రాఫ్ తీయించుకోలేకపోయినా, మరోసారి వస్తానని చెప్పారు.

## తితిదే నిర్ణయం సరికాదు


### శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర



విశాఖపట్నం: తిరుమలలో మహా సంప్రోక్షణ సందర్భంగా స్వామివారి దర్శనానికి భక్తులను పూర్తిగా అనుమతించరాదన్న తితిదే పాలకమండలి నిర్ణయం సరికాదని విశాఖలోని శారదా పీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి అన్నారు. చాతుర్మాస దీక్షలో భాగంగా హృషికేశ్‌లో ఉన్న స్వరూపానంద వీడియో సందేశం ద్వారా మాట్లాడుతూ.. ఈ నిర్ణయం తీసుకునే ముందు పీఠాధిపతులు, మఠాధిపతులు, ఆగమశాస్త్ర పండితులు, అర్చక స్వాములతో చర్చించకుండా పాలక మండలి వ్యవహరించిన తీరు సరికాదన్నారు. దేవాలయాల వైదిక కార్యక్రమాల్లో పాలకమండళ్లు జోక్యం చేసుకుని భక్తుల విశ్వాసాలను దెబ్బతీసే విధంగా నిర్ణయాలు తీసుకోరాదన్నారు.

మరోవైపు మహా సంప్రోక్షణ సమయంలో పరిమితంగా భక్తులను అనుమతించాలన్న ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వరూపానందేంద్ర సరస్వతి స్వాగతించారు. ప్రజాస్వామ్య ప్రభుత్వ అధినేత అయిన ముఖ్యమంత్రి పాలక మండలి నిర్ణయాన్ని సరిచేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## వరి నారుమడుల పరిశీలన



గొలుగొండ : గొలుగొండ మండలం జమ్మాదేవిపేట గ్రామంలో స్థానిక గ్రామ రైతుల ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి మధుసూధనరావు ఖరీప్ సీజన్ నందు వేసిన వరినారుమడులను పరిశీలించి రైతులకు పలు సూచనలు, సలహాలు అందించారు. అనంతరం కౌలు రైతులకు సిఒసి సర్టిఫికేట్లు అందజేశారు. పంట రుణాలు పొందని రైతులు పంట బీమా ఇన్స్యూరెన్స్ చేయించుకోవాలని సూచించారు. కౌలు రైతులందరూ ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిఇఒ కుమారి రైతులు పాల్గొన్నారు.

# విజయభాను

## సంపాదకీయం

### ఫ్రాన్స్ విజయ కేతనం

ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది అభిమానులు అనురక్తితో వీక్షించిన ఫుట్‌బాల్ క్రీడా సంగ్రామంలో ఫ్రాన్స్ విజయం సాధించి ఉండవచ్చు. 1998లో తొలిసారి ఛాంపియన్‌గా నిలిచిన ఫ్రాన్స్ మళ్లా ప్రపంచకప్‌ను ముద్దాడటానికి రెండు దశాబ్దాలు పట్టినా అది బలమైన జట్టు అనడంలో సందేహం లేదు. కానీ అంతిమపోరులో పరాజయం పాలైనప్పటికీ, క్రొయేషియా జట్టు ఫ్రాన్స్ బృందంతో పాటుగా అభిమానుల హృదయాల్లో సమగౌరవాన్ని పొందడం విశేషం. గెలిచిన వారినే విజేతలుగా సత్కరించే సంస్కృతి పాతుకుపోయిన సమాజంలో, గెలుపు ఓటములతో నిమిత్తం లేకుండా రెండు జట్లు ఆదరణ పొందడం ఈసారి ప్రపంచ ఫుట్‌బాల్ క్రీడల గొప్పతనం. ఫైనల్‌లో ఓటమి పాలైనప్పటికీ, తమ జట్టుకు ఘనస్వాగతం పలుకడానికి అక్కడి ప్రజలు సిద్ధపడటం కూడా క్రీడాచరిత్రలో అరుదైన అద్భుతం. క్రొయేషియాను పశ్చిమ యూరప్‌లోని పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలతో ఏ మాత్రం పోల్చలేం. పరాయి పాలనలో సంక్షుభితమైన క్రొయేషియా 1990 దశకంలోనే స్వాతంత్ర్యం పొందింది. దాదాపు 22 చదరపు మైళ్ళ వైశాల్యం గల ఈ చిన్న దేశం జనాభా దాదాపు నలభై రెండు లక్షలు. మన హైదరాబాద్ కన్నా చిన్నది! అక్కడున్న క్రీడా వసతులు కూడా అంతంత మాత్రమే. అయినా పరాయి పాలనను అంతమొందించిన విజయోత్సాహం, స్వాభిమానం రంగరించిన సంకల్ప బలం నుంచి క్రీడాకారులు పుట్టుకొచ్చారు. ఫ్రాన్స్ 4-2 స్కోరుతో గెలిచినా, క్రొయేషియా ఆటతీరుతో అబ్బురపరచింది. బంతిని ఎక్కువ కాలం నియంత్రణలో పెట్టుకున్నది క్రొయేషియా ఆటగాళ్ళే. అందుకే వారి నిబ్బరం, అంకిత భావం జయాపజయాలతో నిమిత్తం లేకుండా జయజయధ్వానాలు అందుకున్నాయి. క్రొయేషియా జట్టును ప్రశంసించడమంటే విజేత ఫ్రాన్స్‌ను తక్కువ చేయడం కాదు. క్రొయేషియా ఆటగాళ్ళ ఉధృతదాడిని తట్టుకునే క్రమంలో ఫ్రాన్స్ జట్టు పటిష్ట రక్షణ ప్రదర్శి స్తూ దుర్భేద్యంగా నిలిచింది. ప్రతిభావంతంగా ఆడినప్పటికీ, అత్యంత ప్రవీణులైన ఫ్రాన్స్ ఆటగాళ్ళను తట్టుకునేంత బలమైన రక్షణ విధానం కొరవడటం వల్లనే క్రొయేషియా రెండవ స్థానం పొందింది. ఫుట్‌బాల్ ఆటతీరులో భారీ పరివర్తన చోటు చేసుకున్నది. ఆటగాళ్లే కాకుం డా, క్రీడా వ్యూహాలు, మోహరింపులు ప్రాధా న్యం పొందాయి. ఒకప్పుడు ఆటగాళ్ళు సొంత దేశాల తరపుననే ఆడేవారు. కానీ ఇప్పుడు లాటిన్ అమెరికా, ఆఫ్రికా దేశాలలోని మెరికలు యూరప్ జట్టులో చేరి ఆదేశానికి వన్నె తేవ చ్చు. యూరప్ దేశాల జట్లు గెలిచినా, అందులోని ఆటగాళ్లను చూసి మాతృదేశాలు మురిసిపోవచ్చు. ఫ్రాన్స్ తరపున ఎంపికైన క్రీడాకారులలో ఎక్కువ మంది కామెరూన్, మొరాకో, అంగోలా, కాంగో వంటి దేశాల నుంచి వలస వచ్చిన కుటుంబాల వారే. ఫ్రాన్స్ క్రీడా సంస్థ ల్లో తర్ఫీదు పొందిన యాభై మంది ఈసారి ఫుట్‌బాల్ పోటీల్లో పాల్గొన్నారు. కానీ వీరందరూ ఫ్రాన్స్ తరపునే ఆడలేదు. మొరాకో, సెనెగల్, టునీషియా తదితర దేశాల జట్లలో చేరారు. క్రీడా సంస్థలను నిర్వహించడంలో, ఆటగాళ్ళకు తర్ఫీదు ఇవ్వడంలో యూరప్ దేశాలు ప్రదర్శిస్తున్న ఆసక్తి ఇతర దేశాలకు ఆదర్శం. ఈసారి సెమీఫైనల్‌కు చేరిన జట్లన్నీ యూరప్ దేశాలవే. ఈసారి రష్యాను అప్రతిష్ఠపాలు చేసి, ఆంక్షలు విధించి ఫుట్‌బాల్ పోటీలకు అంతరాయం కలిగించాలనే కుటిల ప్రయత్నం ఒకటి అంతర్జాతీ య స్థాయిలో జరిగింది. అయితే అంతర్జాతీయ సమాజం నుంచి మద్దతు రాకపోవడంతో ఫుట్‌బాల్ సంరంభం నిరంతరాయంగా సాగింది. క్రీడలు విభేదాలను రూపుమాపాలే తప్ప, రాజకీయ కక్షలు తీర్చుకోవడానికి యుద్ధవేదికలు కాకూడదు. ఫుట్‌బాల్ ఆటల సంబురం నుంచి తేరుకున్న తరువాత భారతీయులు కొంచెం ఆత్మపరిశీలన చేసుకోవడం మంచిది. క్రొయేషియా వంటి చిన్న దేశం ఫైనల్‌కు చేరింది. కానీ మన దేశం కనీసం అర్హత కూడా సాధించలేకపోయింది. ఆర్థికంగా ఫ్రాన్స్‌ను అధిగమించి ఆరవ పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించామని గొప్పగా చెప్పుకుంటున్నాం. కానీ అభివృద్ధి అంటే అన్ని రంగాలలో సమాజం వేసే ముందుడుగు. సర్వతోముఖాభివృద్ధిపై దృష్టి సారించాలని ఫుట్‌బాల్ అనుభవం చెబుతున్నది.నిజాం కాలం నుంచే తెలంగాణ ఫుట్‌బాల్ క్రీడాకారులకు పుట్టినిల్లు. 1952, 1956, 1960 ఒలింపిక్స్‌లో భారత్ పాల్గొన్నదీ అంటే హైదరాబాద్ క్రీడాకారుల మూలంగానే భారత్ జట్టులో బలమైన కేంద్రకంగా మన క్రీడాకారులు ఉండేవారు.1956 జట్టులో తొమ్మిది మంది ఆటగాళ్ళు మనవారే. ఇక్కడి పాఠశాలల, కళాశాలల జట్లు అఖిల భారత పోటీలలో నెగ్గుకొచ్చేవి. అంటే తెలంగాణ సమాజం నుంచే ఆటగాళ్ళు వచ్చేవారు. ఆటలో వ్యూహానికి ఎంతో ప్రాధాన్యం ఉండే ది.

# అవస్థలు పడుతున్న ప్రజానీకం



మురుగునీటి వీధి కాలువల నిర్మాణాలకు తవ్విన కాలువల నుండి పొంగి ప్రవహిస్తున్న వరదనీరు

కొయ్యూరు : యు.చీడిపాలెం గ్రామంలో వీధి కాలువల ఏర్పాటు గత కొన్ని మాసాలుగా అసంపూర్తిగా నిలిపి వేయడంతో ఇటీవల కురుస్తున్న వర్షాలకు కొండవాలు నుంచి వచ్చే వరదనీరు కాలువలోకి చేరి పొంగి ప్రవహిస్తుండటంతో గ్రామం జలదిగ్భం ధమైంది. యు.చీడిపాలెం గ్రామంలో వీధి కాలువల నిర్మాణాలకు తీసిన కాలువల గ్రామస్థుల పాలిట శాపంగా మారింది. గ్రామంలో వాడుక నీరు ఊరి బయటకు తరలిం చేందుకు వీలుగా మురుగునీటి కాలువలు నిర్మాణాలు పంచాయతీ చేపట్టి వాటిని గత మూడు మాసాలుగా కాలువల నిర్మాణాలను అసంపూర్తిగా పనులు నిలిపి వేశారు. దీంతో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కొండవాగులు పొంగి ప్రవహిం చడం దాని మిగులు నీరుతో పాటు వర్షానికి గ్రామంలో ఎగువ ప్రాంతం నుంచి దిగువ ప్రాంతానికి వచ్చే వరద నీరు తవ్విన కాలువల్లోకి పొంగిపోతూ చొరబడి సగానికి పైగా గ్రామం జల దిగ్బంధమైంది. దీంతో ఇళ్లలోకి వరదనీరు చొర బడుతుంది. దీంతో గ్రామ స్థులు ఏదేని ఆ పుస్తకాల కైనా ఇళ్ల నుంచి పైకి రావాలంటే ఇబ్బం దులు పాలవుతున్నారు. వర్షాలకు కాలువల్లో చేరిన వరద నీరు ఇళ్ల మధ్యలోకి చేరుతుందని పలు పల్లపు ప్రాంత ఇళ్లలోపల భాగాలు ఊటలు చేరుతున్నాయి. దీనికి తోడు వరద నీరు ద్వారా కొట్టుకు వచ్చిన కీటకాలు విష సర్పాలు ఇళ్లలో చేరుతుండటంతో తీవ్ర ఇబ్బందులు పాలవుతున్నామని గ్రామ స్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణం చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# విద్యార్థులకు వితరణ



విద్యార్థులకు చెక్కు పంపిణి

విజయనగరం: పట్టణానికి చెందిన న్యాయవాది లింగం రవీంద్రబాబు (రవిబాబు)ఇద్దరు విద్యార్థులకు విద్యాభ్యాసం నిమిత్తం వారికి అవసరమైన వస్తువుల కొనుగోలు నిమిత్తం సుమారు 25 వేల రూపాయలు వెచ్చించారు. జిల్లాలో గల కెల్ల గ్రామానికి చెందిన ఒక దినసరి కూలీ కుమారుడుకు ఒక సైకిల్, అలాగే పట్టణానికి చెందిన త్రి డీ ఏనిమేషన్ కోర్సు చదువుతున్న ఎం.నవీన్‌కుమార్‌కు 20వేల రూపాయలు లాబ్‌టాబ్ నిమిత్తం అందించి తన వితరణ చాటుకున్నారు. వీరు తన తండ్రి లేటు లింగం భోగేశ్వరరావు పేరు మీద ఎల్‌బిఆర్ ఫౌండేషన్ స్థాపించి గత నెలలో కుమరాం(జామిమండలం) హైస్కూల్ విద్యార్థులకు కూడా అనేక ప్రోత్సాహిక బహుమతులు నగదు రూపంలో అందించారు. ఇప్పుడు తన వ్యక్తిగత ఔదార్యంతో ఈ వితరణ చేశారు.

# ప్రతిభకు పురస్కారాలు




విజయనగరం : పురపాలక సంఘం పరిధిలోని ఉన్నత పాఠశాలల్లో ప్రతిభ కనబరచిన విద్యార్థినీ విద్యార్థులను, తల్లిదండ్రులను విజయనగరం ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు సత్కరించారు. మంగళవారం కస్పా ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో 2017-18 విద్యా సంవత్సరంలో 10వ తరగతిలో ప్రతిభ కనబరచిన విద్యార్థినీ విద్యార్థులను అశోక్‌అభినందించారు.

ఆ పరీక్షలో 10/10, 9/10, 9.8/10 మార్కులు సాధించిన విద్యార్థులను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మన్ ప్రసాదుల రామకృష్ణ, ఐవిపిరాజు, డాక్టర్ వివిఎస్ ప్రసాద్, గ్రంథాల చైర్మన్ బొద్దుల నర్సింగ రావు, పలువురు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

# పిచ్చి మొక్కలపై పోరు

విజయనగరం: పిచ్చి మొక్కలపై పోరు ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నామని కలెక్టర్ ఎం.హరిజవ హర్‌లాల్ ఆదేశించారు. మంగళవారం తన చాంబర్‌లో జరిగిన సమావేశంనాయన మాట్లాడుతూ పురపాలక సంఘం, వైద్య, ఆరోగ్య శాఖ, ఎన్.సి.సి, ఎన్.ఎస్.ఎస్., స్కౌట్స్ అండ్ గైడ్స్ సంయుక్తంగా ఈ కార్యక్రమం ఈనెల 18వ తేదీ నుండి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పట్టణానికి పచ్చదనం, పరిశుభ్రత ఉంచేందుకే ప్రజల సమన్వయంతో పిచ్చిమొక్కలను పీకివేయుట ఆ స్థానంలో రోడ్లకు ఇరువైపులా డివైడర్ల మధ్య మొక్కలు నాటడం, మొక్కలకు పాదులు తీయడం జరుగు తుందన్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఈ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. వైద్య శాఖ కార్యకర్తలకు మాస్కులు కూడా ఇస్తుందని అన్నారు. ఈ సమావేశంలో పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపల్ కె.రాజశిఖామణి, డిఎఫ్.ఓ(టి) లక్ష్మణకుమార్ మున్సిపల్ కమీషనర్ వేణుగోపాల్, ఎన్.సి.సి. కమాండర్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి వ్యాసరచన పోటీలకు స్పందన



విజయనగరం: జూలై 24న గ్రంథాలయ ఉద్యమ పితామహులు అయ్యంకి వెంకటరమణయ్య జయంతిని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం పట్టణశాఖ అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్ ఆధ ్వర్యంలో మహారాజా సంస్కృత కళాశాలలో మంగళవారం ఉదయం నిర్వహించిన జిల్లా స్థాయి వ్యాసరచన పోటీలకు మంచి స్పందన లభించింది. జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలలు, కళాశాలలకు చెందిన 450 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం పట్టణశాఖ ఉపాధ్యక్షురాలు ఎం సుభద్రాదేవి తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### తల్లి దండ్రులు

కనిపించని దైవానికి ప్రతిరూపం కనిపించే తల్లి దండ్రులు
ఈ ధరణిపై నడయాడే ప్రత్యక్ష దైవాలు
సర్వస్వం త్యాగం చేసి తమకున్నదంతా ధారపోసి
రక్త మాంసాలను స్వేదంగా మార్చి
పిల్లల అభ్యున్నతికీ కృషి సల్పి
జీవన పర్యంతరం త్యాగం చేసి
ప్రతిఫలమేమీ ఆశించని భగవస్వరూపులు
కలికాలం జాడ్యం వలన తల్లిదండ్రుల
కష్టాలను, త్యాగాలను గుర్తుంచుకొని
కృతజ్ఞతాభావం వుంచుకోవడం అటుంచి
కూరలో కరివేపాకు వలే
అవసరం తీరాక, రెక్కలొచ్చి ఎగిరిపోయాక
తోడూ నీడగా వుండడం మానేసి
వారి ఖర్మాన వారిని వదిలేయడం
ఎంతటి దౌర్భాగ్యం, అమానుషం
స్వార్థానికి, లోభానికి పరాకాష్ట
ధర్మ విరుద్ధం, అధర్మ వర్తనం
అధ: పాతాళానికి జీవితం కుంగిపోవడం
రౌద్రవాది నరక కూపాల ప్రాప్తం

కవిత రచన :
సి.ప్రతాప్
సెల్‌నెం: 90636 22665

## పంచాంగం

మాసం : నిజ జ్యేష్ఠ ; తిథి :షష్ఠి రా.7.58; ఉత్తర మ.2.08; రా.వ.10.18ల 11.51.

బుధవారం
18-07-2018

**మేషం** : చిరు వ్యాపారులకు చికాకులు తప్పవు. బంధు మిత్రలాభం, సంతానంలో సఖ్యత, నూతన పరిచయాలు పెరుగును. బంధువుల మధ్య సయోధ్య నెలకొంటుంది.కొత్త సమస్యలు తలెత్తె అవకాశం ఉంది. మెళుకువ వహిం చండి. మీ మాటకు సంఘంలోనూ, కుటుంబములోనూ ఆమోదం లభిస్తుంది. డాక్టర్లు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తిచేస్తారు. **వృషభం** : పనులు సక్రమంగా పూర్తికావు. పెండింగు వ్యవహారాలు పూర్తి అగును. విలువైన వస్తువులు పోగొట్టుకుంటారు. బ్యాంకు వ్యవహారాలు, ప్రయాణాల్లో మెలకువ వహించండి. **మిథునం** :వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం. ఏ విషయంలోను ఇతరులపై ఆధారపడక స్వయంకృషినే నమ్ముకోవడం మంచిది. ప్రింటింగ్ రంగాల వారికి బకాయిల వసూళ్ళలో శ్రమాధిక్యత, ప్రయాసలు తప్పవు. బ్యాంకు వ్యవహారాలలో పరిచయం లేని వ్యక్తులతో మితంగా సంభాషించండి. **కర్కాటకం** : ఉద్యోగులకు ఉన్నత స్థితి పొందుతారు. లాభం కలుగును. దంపతుల మధ్య సఖ్యత నెలకొంటుంది. ఉద్యో గస్తులు ఒత్తిళ్ళు, ప్రలోభాలకు పోకుండా ఏకాగ్రతతో పని చేయవలసి ఉంటుంది. స్త్రీలకు ముఖ్యుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. అయినవారితో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగులకు ఉపాధి పథకాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఆలయాలను సందర్శిస్తారు. **సింహం** : ఆదాయం సమృద్ధిగా వుండును. యశోభూషణ ప్రాప్తి, అధికార లాభం కలుగును. మీ సంతానం పరీక్షల పట్ల శ్రద్ధ వహిస్తారు. ఆడిటర్లకు ఒత్తిడి, కాంట్రాక్టర్లకు లాభదాయకం. ఏ విషయంలోను నిరుత్సాహం చెందక అంతా మంచికేనని సర్దుకుపోవటం శ్రేయస్కరం. ఎల్.ఐ.సి పోస్టల్ ఏజెంట్లకు ఒత్తిడి, స్పెక్యులేషన్ రంగాల వారికి చికాకులు తప్పవు. **కన్య** : దూర ప్రయాణములు చేస్తారు. విందులు, వినోదాల్లో పాల్గొంటారు. స్త్రీలతో సంభాషించునపుడు సంయ మనం పాటించండి. విద్యా ర్థినులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాల్లో ప్లీడర్లకు ఏకాగ్రత ముఖ్యం. గృహమునకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనాలు తలకిందులవుతాయి. ప్రముఖు లను కలుసుకుంటారు **తుల** : ఏ రంగమందు ఉన్నవారికైనా బాగుం టుంది. ఖర్చులు అధికం. కాంట్రాక్టర్లకు రావలసిన ధనం అందడంతో నిర్మాణ పనులు వేగవంతమవుతాయి. ఎదుటివారితో ఎలా మాట్లాడినా తప్పుగానే భావిస్తారు. దైవ, పుణ్య కార్యాక్రమాల పట్ల చురుకుగా పాల్గొంటారు. **వృశ్చికం** : ఎదుటివారి విషయాలలో జోక్యం చేసుకోవటం వల్ల మాటపడక తప్పదు. స్త్రీలు గత కొంత కాలంగా అనుభవిస్తున్న సమస్యలు పరిష్కారం కాగలవు. పచారీ, ఫ్యాన్సీ, హోటల్, తినుబండారాలు, క్యాటరింగ్ పనివారలకు పురోభివృద్ధి. ఉద్యోగస్తులు ఒత్తిళ్ళకు లొంగకుండా స్థిరచిత్తంతో వ్యవహరించవలసి ఉంటుంది. **ధనుస్సు** : కొంతమంది మీ నుండి ధనసహాయం ఆశించవచ్చు. వైద్యులకు చురుకు ధనం, ఆడిటర్లకు ఒత్తిడి, లాయర్లకు కలిసివచ్చే కాలం. ఉద్యోగ రీత్యా దూర ప్రయాణాలు చేస్తారు. **మకరం** : ఉపాధ్యాయులకు ఒత్తిడి, అక్కౌంట్స్ రంగాల వారికి పనిభారం తప్పవు. స్త్రీలకు శ్రమాధిక్యత, మానసికాందోళనల వల్ల ఆరోగ్యము మందగిస్తుంది. చిన్న తరహా, కుటీర పరిశ్రమల వారికి ప్రోత్సాహకరం. బంధువుల రాకపోకలు అధిక మవుతాయి. ప్రముఖులను కలుసుకుంటారు. **కుంభం** : ఉద్యోగస్తుల తొందర పాటు చర్యలు, నిర్లక్ష్యం వల్ల కొత్త సమస్యలెదుర్కోవలసి వస్తుంది. పత్రిక రంగాల్లో వారు, రచయితలు ఆశించే మర్పులకోసం కొంత కాలం వేచియుండక తప్పదు. **మీనం** : **ఆర్థిక** లావాదేవీలు బాగుండును. విద్యార్థులకు పోటీ పరీక్షల ఏకాగ్రత, సమయపాలన అవసరం. ఖాదీ, పట్టు, చేనేత, కలంకారీ వస్త్ర వ్యాపారు లకు ఆటుపోట్లు తప్పవు. స్త్రీలు ఇతరులతో మితంగా సంభాషించటం క్షేమదాయకం.

# టీడీపీ ప్రభుత్వానికి ప్రజలు సమాధి కట్టడం ఖాయం : భూమన కరుణాకరరెడ్డి



విజయనగరం: ప్రజాకంటక పాలనకు సమాధి కడతారీ, రాజన్న రాజ్యం తీసుకురావడానికి వైఎస్ జగన్మోహన్‌రెడ్డిని ఆశీర్వదిస్తారో ప్రజలు తేల్చుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, విజయనగరం, శ్రీకాకుళం జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ భూమన కరుణాకరరెడ్డిఅన్నారు. మంగళవారం పట్టణంలోని నాయుడు ఫంక్షన్ హాల్‌లో జరిగిన వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్ట పట్టణ వాణిజ్య విభాగం ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. దివంగత వై.ఎస్. రాజశేఖరరెడ్డి ఆశయాల సాధన కోసం ఆవిర్భవించి సంచలనం సృష్టించిన పార్టీ వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీఅని అన్నారు. భారతరాజకీయాలలో అతి తక్కువ కాలంలో పార్టీని స్థాపించి 64 మంది ఎమ్మెల్యేలను గెలిపించుకున్నది వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. తన తండ్రి ఆశయ సాధన కోసం పాదయాత్ర ద్వారా ప్రజలకన్నీళ్లు తుడుస్తూ వారికి భద్రత, బరోసా నమ్మకాన్ని కలిగిస్తూ ఎండను, వానను,ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా మొక్కవోనిదీక్షతో జగన్మోహన్ రెడ్డి ముందుకు సాగుతున్నారన్నారు. తన తండ్రి పాలన కంటే మిన్నగా తన తండ్రి ఆశయాల సాధనకోసం ప్రజాగాజల తరపున పోరాడుతున్న వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి ని ఆశీర్వదించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. రాష్ట్రంలో అరాచక పాలన సాగుతోందని, చంద్రబాబు మరీచుడికి ఎక్కువ, రావణాసురిడి తక్కువ, చంద్రబాబు ప్రభుత్వాన్ని కూకటి వేళ్లతో పెకిలించాల్సిన అవసరం ఉందన్నారు. విజయనగరంలో సుదీర్ఘ రాజకీయాలలో ఉన్న కోలగట్ల వీరభద్రస్వామి నిజాయితీ పెట్టుబడిగా ప్రజాభిమానం గల నేత కోలగట్ల వీరభద్రస్వామిఅని, పోటీ చేయడానికి కోలగట్ల నిరాకరించినా, నా కోసం నీవు నిలబడాలని జగన్మోహన్ రెడ్డి చెప్పడంతో మీకోసం మంచి సేవకుడిగా కోలగట్ల ఎన్నికల బరిలో నిలబడుతున్నారి ప్రజల ఆశీర్వదించాలన్నారు. రాష్ట్ర వాణిజ్య విభాగం అధ్యక్షుడు కుప్పం ప్రసాద్ మాట్లాడుతూప్రస్తుత పరిస్థితులలో వ్యాపారస్తులందరూ ఏకత్రాటిపైకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన చంద్రబాబు తరిమికొట్టాల్సిన బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందన్నారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేస్తుందన్నారు. శాసన మండలి సభ్యులు, పార్టీ ఉత్తరాంధ్ర కన్వీనర్ కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ తన 34 ఏళ్ల రాజకీయ జీవితంలో పిలవగానే ఊహించని దానికంటే పెద్దలు సమావేశనకు రావడం పట్ల ధన్యవాదాలు తెలిపారు. 2014 ఎన్నికలలో చంద్రబాబు మోసపూరిత హామీలతో వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డిని చెడ్డవానిగా చిత్రీకరిస్తూ, అనుభవశాలిని అని చెప్పుకుని గద్దెనెక్కి అన్ని వర్గాలప్రజలను మోం చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. రాజన్నరాజ్యం కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారని అన్నారు. 2014 ఎన్నికల తరువాత విజయనగరాన్ని మోడల్ సిటీగా చేస్తామని కార్పొరేట్ అయినందున చైర్మన్ మిఠాయిలు పంచుకున్నారని, తీరా తిరిగి తమ పదవులు ముఖ్యం కాని, ప్రజా శ్రేయస్సు ముఖ్యం కాదని తిరగి మున్సిపాలిటీగా మార్చినఘనత టిడిపి నేతలకే చెల్లిందన్నారు. 34 సంవత్సరాల రాజకీయ చరిత్రలో తాను ఎవరి వద్ద లంచం తీసుకోలేదన్నారు. ఏ కష్టం వచ్చినా, ఎవరు బెరించినా మీకు అండగా ఉంటామన్నారు. నిజాయితీ పరులకు ఓటు వేయాల్సిన అవసరం ఉందన్నారు. తననిజాయితీని చూసి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎమ్మెల్సీ పదవి ఇచ్చారన్నారు. మాజీ మంత్రి బొత్స నత్యనారాయణ సహకారంతో జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామన్నారు. జిల్లా పార్టీ రాజకీయ వ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ జిఎస్‌టి ముసుగులో అధికార ప్రభుత్వం వేదింపులకు గురిచేస్తోందని, వ్యాపారులకు వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగాఉంటుందన్నారు. విజయనగరం పార్లమెంటరీ పార్టీ అధ్యక్షులు బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలప్రజలకు న్యాయం చేసారన్నార. 2019 ఎన్నికలలో ఎమ్మెల్సీగా కోలగట్ల వీరభద్రస్వామిని గెలిపించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రముఖ ఆడిటర్లు రాంజీ, బాలాజీలు మాట్లాడుతూ రాజకీయ సేవాదృక్పదం గల వ్యక్తి గల కోలగట్ల లాంటి నాయకులు ప్రజలకు అవసరమన్నారు. పాలనా దక్షత గల వ్యక్తి కోలగట్ల అని కొనియాడారు. రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి కంటుబుక్త తవిటిరాజు, కేదారిశెట్టి సీతా రామమూర్తి పిఎసి మెంబర్ పెనుమత్స సాంబశివరాజు , నాబార్డు డైరెక్టర్ కె.వి. సూర్యనారాయణరాజు, ఆశపువేణు, కౌన్సిలర్ ఎస్‌వివి రాజేష్, బొద్దాన అప్పారావు, నడిపేడ శ్రీనివాసరావు, జిల్లా వాణిజ్య విభాగం కార్యదర్శి: ఆడారి నగేష్, వ్యాపార వేత్త యువజన విభాగం నాయకులు గుడివా ఈశ్వరకౌషిక్, మడిపల్లి రామారావు, జిల్లా డాల్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఉశిరికల చంద్రశేఖర్, పులిపాటి రామారావు, యార్లగడ్డ బాబూరావు, జూట్, గన్నీ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి.వి. కాశీవిశ్వనాథం, జిల్లా పెట్రోల్ బంక్స్ మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు నాగిరెడ్డి, జమ్ము శ్రీరామ్, చాంబర్ మాజీ అధ్యక్షులుగుడిశ శివకుమార్,ఉసిరికళప్రసాద్, ఎం.వి.చలం,రోటరీ మాజీ గవర్నర్ ఆర్.కె. జైన్,మేఘరాజ్ రాఠి,జిల్లా బుక్ సెల్లర్‌మర్చంట్స్ అసోసియేషన్ అధ్యక్షులు రవ్వా రాజా రావు, ఫుట్‌వేర్ డీలర్స్ జిల్లా అధ్యక్షులుగ్రంది విష్ణుమూర్తి, షుగర్‌మర్చంట్స్ అసోసియేషన్ ఎల్.కె.జైన్, జిల్లా ఇంజనీరింగ్ మిషనరీ డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులుకొత్త నరసింహం, వి.వి. రమణమూర్తి,ఎన్.వి.శ్రీనివాస్, టౌన్ ఫర్నీచర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అడ్డా నరశింగరావు, డి.నారాయణమూర్తి, సిని థియేటర్స్ అసోసియేషన్ కార్యదర్శి ఉదయ్, గుజ్జలనారాయణరావు, గౌరీశంకర్ పాల్గొన్నారు.

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

18 నుండి ఆగస్టు 2 వరకు

# పరిరక్షణ యాత్ర



అనకాపల్లి : ఈనెల 18 నుండి ఆగస్టు 2 వరకు విద్యా పరిరక్షణ యాత్ర నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నాయుడు తెలిపారు. స్థానిక దొడ్డి రామునాయుడు భవనంలో యాత్రకు సంబందించిన వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. శ్రీకాకుళం నుండి, హిందూపురం వరకు ఈ విద్యా పరిరక్షణ యాత్ర కొనసాగు తుందన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి మోసగించిందన్నారు. కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని, రాష్ట్రాన్ని నవ్యాంధ్రగా తీర్చిదిద్దుతామని ప్రగడ్బాలు పలికి పట్టించుకోలేదన్నారు. విద్యార్థులను తీవ్ర మోసానికి గురిచేసిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ధ్వజమెత్తారు. విభజన చట్టంలో ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడం అన్యాయమన్నారు. 11 జాతీయ విద్యాసంస్థలు కడపలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయలేదన్నారు. గిరిజన యూనివర్సిటీ పట్టించుకోలేదని విమర్శించారు. వీటన్నిటి సాదన కోసం జరిగే, పరిరక్షణ యాత్రలో విద్యార్థులు పాల్గొని విజయ వంతం చేయాలని కోరారు.

# ఇన్నర్‌వీల్ క్లబ్ వితరణ



విజయనగరం: మహారాజా సంస్కృత కళాశాలకు చెందిన విద్యార్థులకు ఇన్నర్ వీల్ క్లబ్ వితరణ గావించింది. 2018 సంవత్సరంకు గాను ఇన్నర్‌వీల్ క్లబ్‌కు నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు పి.సూర్యకుమారి, సుస్మిత, క్లబ్ ఎడిటర్ శ్రీలక్ష్మి, పూర్వ జిల్లా ఛైర్‌పర్సన్ ఉమా బాలాజీతో కలసి 11 మంది విద్యార్థులకు 10 వేల రూపాయల విలువగల ఏకరూప దుస్తులను విద్యార్థుల తరపున సంస్కృత కళాశాల ప్రాచార్యులు డాక్టర్ స్వప్నహైందవి, గిరిజా ప్రసన్నలకు అందచేసారు. ఈ సందర్భంగా అధ్యక్షురాలు సూర్యకుమారి మాట్లాడుతూ ఇన్నర్‌వీల్ క్లబ్ సాటివారికి సాయం చేయడంలో ఎప్పుడూ ముందువరుసలో ఉంటుందని, దానిని సామాజిక బాధ్యతగా భావిస్తుందని అన్నారు.

# లబ్దిదారులకు 40రూ.కందిపప్పు

విజయనగరం: జిల్లాలో తెల్లరేషన్‌కార్డు లబ్దిదారులకు 40 రూపాయలకే కిలో కందిపప్పు పౌరసరఫరాల సంస్థ సరఫరా చేస్తుందని సంస్థ జిల్లా మేనేజర్ డి.శర్మిల తెలిపారు. ఈ నెల నుండే ప్రతీ కార్డుదారునికి రెండు కిలోల చొప్పున సరఫరా అవుతుందన్నారు. ఆగష్టు నెలకు సంబంధించి 1756.92 మెట్రిక్ టన్నులకందిపప్పు సరఫరా చేయాలని ఆదేశాలుజారీ అయ్యాయని తెలిపారు. ప్రస్తుతంజిల్లాఓ 428.35 మెట్రిక్ టన్నుల కందిపప్పు ఉందని ఈ సరఫరా ముగిసేలోగా మిగిలిన సరఫరా చేయాలని ఆదేశించారు. సరఫరాలో సమస్యలు ఉంటే 89789 75901 ఈ నెంబరుకు తెలియజేయవచ్చని ఆమె పేర్కొన్నారు.

# ముగిసిన వర్క్‌షాప్ కార్యక్రమం

**మెకానికల్ ఇంజినీరింగ్ విద్యకు ఉజ్వల భవిష్యత్ .. -డాక్టర్ త్రివిక్రమ భానోజీరెడ్డి పాలా(యుఎస్ఎ)**



గాజువాక: మెకానికల్ ఇంజినీరింగ్ విద్యకు ఉజ్వల భవిష్యత్ ఉందని, దీనిని అభ్యసించినవారికి ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉన్నాయని డాక్టర్ త్రివిక్రమ భానోజీరెడ్డి పాలా(యుఎస్ఎ) పేర్కొన్నారు. దువ్వాడ విజ్ఞాన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ కళాశాలలో మెకానికల్ విభాగం వారి ఆధ్వర్యంలో "ప్రొడక్ట్ డిజైన్ అండ్ దవలప్‌మెంట్ అండ్ ఆపర్చ్యునిటీస్ ఫర్ మెకానికల్ ఇంజినీర్స్" పేరిట ఈనెల 15వతేది నుంచి 17వ తేదీవరకు మూడు రోజులు వర్క్‌షాప్‌ను నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ముగింపు కార్యక్రమంలో డాక్టర్ త్రివిక్రమ భానోజీరెడ్డి పాలా(యుఎస్ఎ) ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. పరిశోధన పట్ల వివిధ నైపుణ్యాలు కలిగిన డ్రాఫ్టింగ్, టూల్స్ డిజైన్, జామెట్రికల్



డైమెన్షనింగ్, సిములేషన్, డిజైన్ ఫర్ ఫ్యాబ్రికేషన్ తదితర విషయాలపై భోధన చేసారు. మెకానికల్ ఇంజినీరింగ్ పూర్తి చేసినవారు ఆటోమోబైల్, ఎయిర్‌స్పేస్, షిప్‌బిల్డింగ్, రైల్వే, ఫుడ్‌ప్రాసెసింగ్, మెకానికల్ డివైజస్, హోమ్ అప్లైయిసెస్, ఎలక్ట్రానిక్, మేన్యుఫ్యాక్చరింగ్ వ్యవస్థలలో చాలా మంచి అవకాశాలను అందిపుచ్చుకోవచ్చునని తెలిపారు. ఈ వర్క్‌షాపులో సుమారు 40మంది భోధన సిబ్బంది, 1000మంది విద్యార్థులు, హెచ్ఓడి డా.ఎల్.వి.వేణుగోపాల్‌రావు, కన్వీనర్ డా.కె.యస్.రఘురామ్, ప్రిన్సిపాల్ డా. చల్లా నరసింహారావు, రెక్టర్ డా. మధుసూధనరావు, సి.ఇ.ఓ కె.పవన్‌కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గిట్టుబాటు ధర రాలేదని దిగులు చెందకండి



చెక్కును అందజేస్తున్న మార్కెట్ కమిటీ చైర్మన్ అప్పలనాయుడు

నర్సీపట్నం : రైతుబంధు పథకంలో కోటి రూపాయిలున్నాయి. రుణాలిస్తామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు ప్రకటించారు. మంగళవారం మార్కెట్ యార్డులో గిట్టుబాటు ధర రాలేదని జీడిపిక్కలను గొడౌన్‌లలో నిల్వ చేసుకున్న రైతులకి రూ.2లక్షలు చొప్పున రుణాలను పంపిణీ చేశారు. ఇప్పటికే 34 మందికి 53లక్షల 5వేల పంపిణీ చేశామన్నారు. గత ఏడాది 65లక్షలు ఇచ్చామన్నారు. కోటి రూపాయల సిద్దంగా ఉన్నాయన్నారు. తమ వద్ద నిల్వ చేసిన పంటకి 70శాతం విలువ వరకు ఆరు నెలల కనీస అద్దె, భీమాతో రుణాలు ఇస్తామన్నారు. రైతులు మరింత లబ్ధి చేకూరేందుకు పథకం గొప్ప లాభమన్నారు. కోటవురట్ల మండలం రామచంద్రపురం వద్ద లక్ష రూపాయలతో చెక్‌పోస్టు నిర్మిస్తామన్నారు. 40లక్షలతో చెక్‌పోస్టులకై టెండర్లు పిలుస్తామన్నారు. 28లక్షలతో మీటింగ్ హాలు నిర్మాణానికి ప్రతిపాదనలు న్నాయన్నారు. 2కోట్ల 20లక్షల సెస్ వసూలు లక్ష్యం కాగా మూడు నెలల్లో 87లక్షల వసూలు చేశామన్నారు. కార్యదర్శి, సిబ్బంది పాల్గొన్నారు.

# జోనల్‌స్థాయి గ్రంథాలయ సంస్థ పోటీలలో అచ్యుతాపురం విద్యార్థినీలు





అచ్యుతాపురం: అచ్యుతాపురం గ్రంథాలయశాఖలో శిక్షణ తీసుకున్న విద్యార్థినీలు జిల్లాస్థాయి గ్రంథాలయసంస్థ పోటీలలో ప్రతిభ కనబరిచి జోనల్‌స్థాయికు ఎంపికైనట్లు స్థానిక గ్రంథాలయ శాఖాధికారి డి.కోటేశ్వరరావు మంగళవారం తెలిపారు.

జిల్లా స్థాయిలో స్థానిక సాయిశంకర్ స్కూల్‌కి చెందిన విద్యార్థిని భార్గవి వ్యాసరచనలో ప్రధమస్థానం, పల్లవి స్టోరీ రైటింగ్‌లో ప్రధమస్థానం సాధించారన్నారు.

నేడు విజయనగరం, గురజాడ గ్రంథాలయంలో పోటీలలో పాల్గొంటారన్నారు.

# రోడ్ల విస్తరణ పనులు వేగవంతం చేయండి



రోడ్ల విస్తరణపై సమీక్ష

విజయనగరం: పట్టణంలో విస్తరణ చేస్తున్న వివిధ రోడ్డు పనులను త్వరితగతిన పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ ఆదేశించారు. మంగళవారం తన చాంబర్‌లో వివిధ శాఖల అధికారులతో సమావేశం అయ్యారు. రాజీవ్‌గాంధీ విగ్రహం నుండి వయా బాలాజీ థియేటర్ సెంటర్ నుండి పాలకొండ రోడ్డు వరకు నిర్మించే 6 లైన్ల రోడ్డు పనులు, విజయనగరం నుండి పాలకొండ వరకు నిర్మించే రోడ్ల విస్తరణ, విజయనగరం నుండి ముక్కాం రోడ్డు పనులు, బొడారా రోడ్డు పనులు, చింతలవలస నుండి అయినాడ పనులు త్వరగా జరగాలని అధికారులను ఆదేశించారు. మున్సిపల్ శాఖ, విద్యుత్ శాఖ, అటవీశాఖ, గ్రామీణ నీటిపారుదల శాఖలు తమ పరిధిలో ఇవ్వవలసిన అనుమతులు వెంటనే మంజూరు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో రోడ్ మరియు భవనాల శాఖ ఎస్.ఇ. విజయశ్రీ, డి.ఎఫ్.ఓ లక్ష్మణ, మున్సిపల్ కమీషనర్ వేణుగోపాల్, తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మార్చురి నుండి వస్తున్న దుర్వాసనను అరికట్టాలి

వైఎస్ఆర్ కాంగ్రెస్ డిమాండ్



అనకాపల్లి : ఎన్టీఆర్ ఆసుపత్రిలో మార్చురీ పక్కన అన్నా క్యాంటిన్ ఏర్పాటు చేయడం పట్ల, స్థానిక వైఎస్ ఆర్ పార్టీ నాయకులు ఆందోళన చేపట్టి జీవీఎంసీ కమీషనర్ రాముకి మంగళవారం వినతిపత్రం అందజేసారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే అనేక పేద రోగుల కొరకు ఏర్పాటు చేసిన అన్నా క్యాంటిన్ మార్చురీ పక్కన కట్టడంపై తీవ్ర దుర్వాసన వలన అనేక మంది రోగాల బారీన పడుతున్నారని, ముక్కు మూసుకుని అన్నా క్యాంటిన్‌లో భోజనాలు చేయవలసిన దుస్థితి ఉందని, పట్టణ వైఎస్ ఆర్ పార్టీ నాయకుడు మందపాటి జానకి రామరాజు మార్చురీ నుండి వచ్చే దుర్వాసన వలన, పలవురు రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. రోడ్డు ఎక్సిడెంట్‌లో చనిపోయిన మృతదేహాలను పోస్టుమర్టం నిమిత్తం ఎన్టీఆర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తారని అయితే, మార్చురీలో శవాలను భద్రపరిచేందుకు సరిపడినన్నీ, ఫీజరు బాక్సులు లేక దుర్వాసన కారణంగా ముక్కు మూసుకుని, అన్నా క్యాంటిన్‌కి వెళ్లవలసిన పరిస్థితి ఉందన్నారు. వైఎస్ఆర్ పార్టీ యువజన విభాగం, అన్నా క్యాంటిన్‌పై, సూపరిడెంట్ దృష్టికి అనేక మార్లు తీసుకువెళ్లామన్నారు. మార్చురీ ప్రక్కన అన్నా క్యాంటిన్ ఏర్పాటు చేయడం తగదని, ఎటువంటి ముందస్తు ప్రణాళికలు లేకుండా, మార్చురి ప్రక్కన క్యాంటిన్ నిర్మంచడం ఏంటని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. గత నాలుగు రోజులుగా గుర్తుతెలయని రోడ్డు ప్రమాదంలో మరణించిన శవాలు మార్చురీలో ఉన్నాయని, తద్వారా శవాలు కంపు కొడుతున్నాయని ఆసుపత్రి సిబ్బంది ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని, కమీషనర్ విన్నవించుకున్నారు. దీనిపై స్పందించిన కమీషనర్ అన్నాక్యాంటిన్ చుట్టూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచేందుకు తగిన జాగ్రత్తలు తీసుకుంటామన్నారు.

అలాగే, మార్చురీకి సరిపడినన్నీ ఫీజర్ బాక్సులు ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే, పట్టణంలో కూడా, పారిశుధ్య నిర్మూలనకు తగు జాగ్రత్తలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిల్ పాలమమరశెట్టి మురళీకృష్ణ విల్లూరి శివ సూర్యనారాయణ వైఎస్ఆర్ పార్టీ యువజన నాయకులు జాజుల రమేష్, గైపూరి రాజు, కుండల రామకృష్ణ, మళ్ల మహేష్, కె. సత్యనారాయణ, పి. నూకరాజు, పి. అప్పలరాజు, గైపూరి గోవింద్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల సమగ్ర అభివృద్ధే టీడీపీ ధ్యేయం

**పెందుర్తి ఎమ్మెల్యే బండారుసత్యనారాయణమూర్తి**



సబ్బవరం: గ్రామాల సమగ్ర అభివృద్ధే టీడీపీ ధ్యేయంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల్లో గ్రామదర్శిని కార్యక్రమంలో పాల్గొని అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. సబ్బవరంలోని గొటివాడ సాయినగర్, గొర్లివానిపాలెం, గోపాలనగర్, చినగొల్లల పాలెం, పెదనాయుడుపాలెం గ్రామాల్లో గ్రామదర్శిని కార్యక్రమంలో మంగళవారం ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల సర్వతోముఖాభివృద్ధికి చంద్రబాబునాయుడు ఎంతో ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. నియోజకవర్గం పరిధిలో స్మశానవాటికలు అభివృద్ధికి రెండు కోట్ల పది లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారన్నారు. అందులో సబ్బవరంనకు 13, పెందుర్తికి 6, పరవాడకు 9 స్మశాన వాటికలు మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. అలాగే ఎన్ఆర్‌జిఎస్ ఎమ్మెల్యే నిధులు కలిపి ఒక కోటి అరవైలక్షల యాభై తొమ్మిదివేల రూపాయలు ఎస్‌సి కాలనీలో మౌలిక సదుపాయాల కోసం కేటాయించిందని అన్నారు. అనంతరం గ్రామాల్లో కాలబాటగా నడిచి ప్రజలతో మరింత మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకునే విధంగా ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. నూరుశాతం ప్రజలు టీడీపీ ప్రభుత్వంపై సంతృప్తిగా వున్నారని, నిత్యం ప్రజలు సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వం కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో గవర అప్పారావు, మండల పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహలక్ష్మినాయుడు, కొటాన అప్పారావు, గండి దేముడు, కె.బంగారునాయుడు, శరగడం శంకరరావు, బుచ్చిరాజు, కె.శ్రీనువాసరావు, మడ్డు సత్యనారాయణ, రమణ, ఆదిరెడ్డి పోతురాజు, పల్ల తాతారావు, పల్ల సన్యాసిరావు, ముత్యాలయ్య, అధిక సంఖ్యలో టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరవాడ మండలములో చేరిన నూతన వీఆర్వోలు

మర్యాదపూర్వకంగా ఎమ్మెల్యేను కలిసిన వీఆర్వోలు




పరవాడ : పరవాడ మండలములో నూతన వీఆర్వోలు మంగళవారము విధుల్లో చేరి మర్యాదపూర్వకంగా స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తిని కలిసి పరిచయం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీఆర్వోలు అందరూ స్థానిక సమస్యలుపై అంకితభావంతో పనిచేయాలనిఈ సందర్భంగా ఆయన అన్నారు.

## రెండు ఇసుక లారీల సీజ్



దవరాపల్లి : మండలంలొాస కలిగొట్ల శారద నది పరివాహక ప్రాంతంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు లారీలను స్థానిక పోలీసులు పట్టుకున్నారు. ఒక్క పక్క అధికారులు హెచ్చరికలు చేస్తున్నా ఇసుకాసురులు మాత్రం వాటిని పెడచెవిన వేసి దర్జాగా ఇసుకను తరలిస్తున్నారు .మంగళవారం చోడవరం ప్రాంతానికి చెందిన రెండు లారీలు ఇసుక లోడుతో పట్టుబడ్డాయి. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి లారీ డ్రైవర్లను అదుపులోకి తీసుకున్నట్లు స్థానిక ఎస్ఐ పి.నరసింహ మూర్తి తెలిపారు.

# విద్యుత్‌ఘాతానికి చేతిని కోల్పోయిన బాలిక



చేతిని కోల్పోయిన మౌనిక

నర్సీపట్నం : నర్సీపట్నం మండలం ఒఎల్ పురంలో విద్యుత్తు ఘాతుకానికి గురై రెండు చేతులు, రెండు కాళ్లు కోల్పోయిన బిటెక్ విద్యార్థి ఉదంతం ఇంకా మరవక ముందే మరో సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో పెద్దబొడ్డేపల్లి మరిడిమాంబ కాలనిలో నివాసముంటున్న పిల్లి బెన్నయ్య కుమార్తె మౌనిక(10) సెయింట్‌ఆన్స్‌లో 4వ తరగతి చదువుతుంది. జులై 8న ఆదివారం సాయంత్రం 5 గంటల సమయంలో ఇంటి సమీపంలో ఉన్న మేడపై ఆడుకుంటుండగా హై వోల్టేజ్ 32కేవి లైన్ బాలిక చేతికి తగలడంతో కుడి చేయి, రెండు కాళ్లకు తీవ్రమైన గాయమైంది. వెంటనే నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ ప్రధమ చికిత్స చేశారు. పరిస్థితి ప్రమాదకరంగా ఉండటంతో విశాఖ పట్నంకు రిఫర్ చేశారు. అయితే అక్కడ వైద్యులు పాపను గమనించి కుడి చేతిని తీసివేశారు. రెండు కాళ్లకు చర్మం బాగా కాలడంతో సర్జరీ చేయాలని డాక్టర్లు సూచించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు విశాఖలో ఉండటం వల్ల ఎవరికి తెలియకుండా పోయింది. ఈ మేరకు బాలిక తండ్రి పి.బెన్నయ్య, పెదనాన్న పి.అప్పారావులు నర్సీ పట్నం టౌన్ పోలీసులకు విద్యుత్‌శాఖాధికారులపై ఫిర్యాదు చేశారు. విద్యుత్‌శాఖాధికారులు తగిన న్యాయం చేయాలని వారు కోరుతున్నారు.

# సముద్ర తీరప్రాంతంలో విస్తృతంగా గాలింపు



యానాం/ఐ.పోలవరం: పసుపులంక రేవులో గల్లంతైన విద్యార్థినులు ఆచూకీ కోసం సముద్ర తీర ప్రాంతంలో విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. మంగళవారం ఉదయం తెల్లవారు జాము నుండి బోట్లు, ఇంజిన్ నావలపై మత్స్య కారులు, గజ ఈతగాళ్ళు, ఈస్ట్రన్ నేవల్ కమాండో, డోర్నియా ఏయిర్‌క్రాఫ్ట్, హెలికాప్టర్, నేవీ డ్రైవింగ్ టీమ్‌లు సముద్ర తీరప్రాంతంలోని సుమారు 16 కిలోమీటర్ల పొడువునా, నదీపాయ లలోని మడ అడవులలోను విస్తృతంగా గాలిం చారు. హోంశాఖ మంత్రి నిమ్మకాయల చిన రాజప్ప ఎమ్మెల్యేలు దాట్ల బుచ్చిబాబు, తోట త్రిమూర్తులు, జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఎస్పి విశాల్‌గున్నిలు ఈ గాలింపు ఆపరేషన్ నిర్విహించారు. ప్రత్యేకబోటుపై సముద్ర తీర ప్రాంతంలో గాలింపులో పాల్గొన్నారు. ఇప్పటి వరకు మూడుమృతదేహాలు లభించగా ఇందు లో శేరులంకకు చెందిన గల్లా నాగమణి (30), తిరుకోటి ప్రియ (10), శేరులంక సీతారాంపు రానికి చెందిన సుంకర శ్రీజా (14) మంగళవారం మధ్యాహ్నం అయ్యన్నానగర్ సమీపంలో గోదావరిలో తెలియాడుతూ కనిపించింది. సమాచారం తెలుసుకున్న పోలీసులు మృత దేహాన్ని రాజీవ్ గాంధీ బీచ్‌వద్దకు తీసుకువచ్చి పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం పసుపు లంక రేవు వద్దకు తీసుకువెళ్ళి శేరులంకలోని కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అప్పగించారు.

# రమణ ముత్యాలమ్మవారి ఉత్సవాలు ప్రారంభం




గోడపత్రిక విడుదలచేస్తున్న పెదజాలరిపేట కాలనీ పెద్దలు

విశాఖపట్నం : స్థానిక పెదజాలరిపేటలో గల రమణముత్యాలమ్మవారి ఉత్సవాలు మంగళ వారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ మేరకు ఇక్కడి సదనుపుట్ట వద్ద అమ్మవారి ఉత్సవాల గోడపత్రికను మంగళవారం కాలనీ పెద్దలు విడుదలచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మవారి తొలేళ్ళు ఈ నెల 24వ తేదీన, అనుపు ఉత్సవం 25 వ తేదీన జరుగుతా యన్నారు. అనుపురోజు సాయంత్రం 6 గంట లకు సదనపుట్ట నుంచి ప్రారంభమై ఊరేగింపు ఉడా పార్కు, మానసిక ఆసుపత్రి, పెదవాల్తేరు ప్రాంతాలమీదుగా సాగుతుందన్నారు. ఈ సందర్భంగా 41 అడుగుల అమ్మవారి బొమ్మ ఊరేగింపు జరుగుతుందని తెలిపారు. 25 అడుగుల ఓడను కూడా ఊరేగింపులో ఉంటుం దన్నారు. పండుగ ఉత్సవాలలో భాగంగా నాగిని, కోయ, కోబ్రా, గిరి, జాలరి నృత్యాలు ప్రత్యే ఆకర్షణగా ఉంటాయని, పెద్దఎత్తున బాణా సంచా కాల్పులతో ఈ ఊరేగింపు జరుగుతుంద ని తెలిపారు. స్టేజీ కార్యక్రమంలో భాగంగా రేలారే రేలారే అంధుల ఆర్కెస్ట్రా వంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు తెడ్డు పరసన్న, గ్రామ పుజారి తెడ్డు సత్తియ్య, పోలిశెట్టి గురయ్య తాత, తెడ్డు సతీష్, ఒడమోదల గణేష్, ఒలిశెట్టి సాయి, సమ్మిడి తెడ్డు అప్పలరాజు, పోలారావు, గ్రామ కమిటీనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## సత్యదేవున్ని దర్శించిన శాసనమండలి డిప్యూటీ చైర్మెన్ రెడ్డి.సుబ్రహ్మణ్యం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్ర ము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివార్ని శాసనమండలి డిప్యూటీ చైర్మన్ శ్రీ రెడ్డి సుబ్రహ్మణ్యం దర్శించారు.వారికి ఆలయ మర్యాదలతో ఈవో ఎమ్.జితేంద,ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు వేదాశీస్సులు అనంతరం శ్రీ స్వామివారి ప్రసాదాన్ని అందజే శారు. ఈ కార్యక్రమంలో పిఆర్వో తులా. రాముడు, సూపరింటెండెంట్ బలువు.సత్య శ్రీనివాస్, గొల్లు.సత్యనారాయణ, టెంపుల్ ఇన్ స్పెక్టరి పోల్నాటి. లక్ష్మీనారాయణ,ఈవో సీసీ గణపతి,ఆర్త భాస్కర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# 1500 రోజల పండుగ ఎందుకు బాబు విద్యార్థులకు ఫీజు రీయంబర్స్‌మెంట్ ఇవ్వనందుకా?



విశాఖపట్నం : రాష్ట్ర ప్రభుత్వం ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని వైఎస్‌ఆర్‌సిపి రాష్ట్ర యువజన అధికార ప్రతినిధి తుళ్ళి చంద్రశేఖర్ యాదవ్ డిమాండ్ చేశారు. ప్రభుత్వ నిర్లక్ష్యం పేద విద్యార్థులపాలిట శాపంలా మారి వారి భవిష్యతు దెబ్బతినే పరిస్థితి దాపరించింది. ఇంజనీరింగ్ పూర్తిచేసిన విద్యార్థులు ఉన్నత చదువులకు వెళ&ళడానికి కౌన్సిలింగ్‌కు హాజరైనప్పుడు ఒరిజినల్ సర్టిఫికేట్‌లు అవసరమవుతాయి. 2017-18 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్ ఇంతవరకు విడుదల చేయలేదు. దీంతో విద్యార్థుల పేరిట కళాశాల యాజమాన్యాలు బాకాయిలు చూపుతున్నాయి. ఇందులో ప్రభుత్వ కళాశాలలు కూడా ఉన్నాయి. బకాయి పూర్తిగా చెల్లిస్తేనే గాని టిసి తదితర సర్టిఫికెట్స్ ఇచ్చేదిలేదని యాజమాన్యాలు తెగేసి చెబుతున్నాయి. దీంతో ఫీజు బకాయి చెల్లించలేక, ఉన్నత విద్యనూ వదులుకోలేక విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందు తున్నారు. ఇప్పటికిప్పుడు బకాయిలు చెల్లించ డం పేద, మధ్య తరగతి వారికి తలకుమించి భారంగా మారింది. ప్రభుత్వం ఫీజు రియంబర్స్ మెంట్ చేసేవరకు బాండ్‌లపై సంతకాలు చేసి ఇవ్వడానికి కొందరు సిద్ధపడినా యాజమాన్యం అంగీకరించడంలేదు. మరి కొన్ని కాలేజీలు టీసీలకు బదులు బోనఫిదే( వారి కాలేజిలో చదివినట్లు) సర్టిఫికెట్స్ ఇస్తున్న వాటిని కౌన్సిలింగ్‌లో అనుమతించడంలేదు. కాలేజీ యాజమాన్యం రియంబర్స్‌మెంట్ సొమ్ము వస్తుందో? రాదోనన్న భయపడుతున్నారు. ఈ కార్యక్రమంలో యువజన రాష్ట్ర కార్యదర్శి బాబిరెడ్డి, యువజన నాయుకులు పూజారి కిషోర్ శ్రీనివాస్ తదితరుల పాల్గొన్నారు.

## జవహర్ నవోదయ విద్యాలయంలో 14 మంది విద్యార్థుల సస్పెండ్

పెద్దాపురం: పెద్దాపురం పాండవుల మెట్టపై గల కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో గల నవోదయ విద్యాలయంలో ఆదివారం 14 మంది విద్యార్థులను సస్పెండ్ చేసినట్లు వైస్ ప్రిన్సిపాల్ డి.వి. రమణ తెలిపారు. ఆదివారం విపరీతమైన వర్షం కారణంగా ప్రత్యేక తరగతులను రద్దు చేయబడినవని, ఆ తరగతులకు వచ్చిన 9, 11, 12 తరగతుల విద్యార్థులు ఘర్షణ పడినట్లు సమాచారం సోమవారం సాయంత్రం మాకు పోలీసుల ద్వారా తెలిసిన దని వైస్ ప్రిన్సిపాల్ తెలిపారు. శివకుమార్ అనే విద్యార్థి కలెక్టర్‌కు ఫిర్యాదుచేసాడని, అది పోలీసుల ద్వారా తమకు తెలిసినదని విషయం విచారించగా ఇరువురి మధ్య ఆర్థిక సంబంధమై విరోధం ఏర్పడినట్లు తెలిసినదని దానిపై 14 మంది సీనియర్ విద్యార్థులను 5 రోజులు సస్పెండ్ చేసినట్లు వైస్ ప్రిన్సిపాల్ వివరణ ఇచ్చారు. దానిపై పెద్దాపురం సిఐ వైఎకె శ్రీనివాస్‌రావు స్పందిస్తు విద్యార్థులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ర్యాంగింగా, ఆర్థిక పరమైన వివాదమా అనే విషయం విచారణలో తెలియగలదని సిఐ తెలిపారు.

## సులబ్ కంప్లేక్స్ నిర్మాణానికి సంతకాల సేకరణ

దేవరాపల్లి : స్థానిక అర్ టి సి కంప్లేక్స్ లో సులబ్ కంప్లేక్స్ నిర్మాణం చేపట్టాలని స్టార్ బాయ్స్ యూత్, స్థానిక యువకులు మండల కేంద్రం దేవరాపల్లిలో సంతకాలు సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు పాల్గొని సంతకాల చేసారు. దింతో స్థానికులు స్వచ్చందంగా వచ్చి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రజాప్రతి నిదులు, అధికారులు స్పంధించి ఇక్కడ మరుగుదొడ్లు నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. దేవరాపల్లి మండలంతో పాటు అనంతగిరి మండల ప్రజలు కంప్లేక్స్ కు వచ్చి మరుగుదొడ్లు సదుపాయం లేక నానావస్థలు పడుతున్నారు. ఈ కార్యక్రమంలో వాలేటి నాగరాజు, దివి శంకర్ ,బండారు దేముడు బాబు తదితరులు పాల్గొన్నారు .

## 200 మంది కి హోమియో వైద్య సేవలు

భీమునిపట్నం స్థానిక చిన్నబజార్, డచ్ రోడ్డు వద్ద కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ ఆద్వర్యం లో నిర్వహించిన ఉచిత హోమియో వైద్య శిబిరం 200 మంది కి ఉచిత పరిక్షలు నిర్వహించన్న ట్లు కలిగొట్ల స్నిగ్ధ శ్రీదేవి ఫౌండేషన్ చైర్మన్ కలిగొట్ల శ్రీరామ చంద్రమూర్తి చెప్పారు. ఈ శిభిరం లో హోమియో వైద్యులు మోహన్ రావు,ప్రసాదరావులు ఉచిత వైద్య సేవలు అందించి మందులు పంపిణి చేశారు . ఇందులో పౌండేషన్ డైరెక్టరులు కె.ఎస్.ఎన్ మూర్తి. కలిగొట్ల శ్రీనివాసరావు, కలిగొట్ల.బానోజిరావు, ప్రసాదరావు, తదితరులు పాలుగున్నారు.

## గోవధకు తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్న ఎస్సై బి.కృష్ణమాచారి



కొత్తపల్లి: ఎండపల్లి నుండి గోర్సు వైపుగా వెళ్తున్న టీఎస్ 12 యు బి 7369 వాహనాన్ని పట్టుకున్న ఎస్సై బి కృష్ణమాచారి చెప్పిన వివరాల ప్రకారం గోవులను గోవధ తరలిస్తున్న వాహనం ఎండపల్లి నుండి గోర్స్ మీదగా వెళ్తుందనే సమాచారంతో బీ కృష్ణమాచారి సిబ్బందితో వాకతిప్ప గ్రామం సత్తమ్మ తల్లి గుడి వద్ద పట్టుకున్నారు వాహనంలో గోవధకు తీసుకువెళ్తున్న 32 లేగదూడలు ఉన్నట్లు గుర్తించారు డ్రైవర్‌తో పాటు మరో ఇద్దరిని అదుపులోకి తీసుకున్నారు మాడుగుల మండలం శుద్ధపల్లి గ్రామానికి చెందిన గేర ప్రసాద్, విశాఖ జిల్లా నక్కపల్లి మండలం తేనుకుల దేవవరం గ్రామానికి చెందిన పేరూరు సత్తిబాబు అదే గ్రామానికి చెందిన కోటపలి చక్రధర్‌ను అదుపులోకి తీసుకున్నారు ఎస్సై బి. కృష్ణమాచారి మాట్లాడుతూ తుని నుండి హైదరాబాదుకు తరలిస్తున్న వాహనాన్ని పట్టుకున్నామని, గోవులను కాకినాడ గోసంరక్షణ శాల పంపిస్తామని, అరెస్ట్ అయిన వారిని కోర్టులో హాజరుపరుస్తామని తెలియపరిచారు,

## వికాస ఉద్యోగి రామారావుకు ఆల్‌ఈజ్‌వెల్ చేయూత

కాకినాడ: వికాస కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసే బండారు బాలగంగధరతిలక్ రామారావు (బిబిజి. రామారావు)(32) గత మే 23 వతేదీన మోటార్‌సైకిల్ పై వస్తూ సామర్లకోట రోడ్‌లో రోడ్డుప్రమాదానికి గురయిన ప్రాణాపాయం నుండి బయటపడ్డాడు. అయితే ఈ సంఘటనకు సంబంధించిన వార్తాంశాలను పత్రికల్లో చదివిని ఆల్‌ఈజ్‌వెల్ సంస్థ తన వంతు రామారావుకు చేయూత నిచ్చేందుకు ముందుకు వచ్చింది. రామారావుకు ఒక శస్త్రచికిత్స పూర్తయి ప్రాణాపాయం నుండి బయటపడి, పుర్రెలో తొలగించి శరీరంలోనే ఉంచిన ఒక ఎముక ను తిరిగి మరో శస్త్రచికిత్స ద్వారా అమర్చాల్సి ఉందన్న విషయాన్ని తెలుసుకుంది. దీంతో ఆసంస్థ అధ్యక్షులు కిషోర్‌కుమార్ నాయకత్వంలో ఆ సంస్థ ప్రతినిధి బృందం వికాస పి.డి వియన్‌రావును, సిబ్బందిని సంప్రదించి తమ వంతు సహకారాన్ని అందిస్తామని తెలియజేసారు. అనంతరం రామారావు చిరునామాను తెలుసుకుని ఇంద్రపాలెంలో గల రామారావు ఇంటికి వెళ్ళి తమ వంతుగా రెండో శస్త్రచికిత్స నిమిత్తం రూ.40వేలును మంగళ వారం ఉదయం అందజేసారు.ఈ కార్యక్రమంలో ఆల్‌ఈజ్‌వెల్ సంస్థ ఉపాధ్యక్షులు జె.రామకృష్ణ, ఎన్.నాగమణి,కోశాధికారి పివిజె.ప్రసాద్‌లు పాల్గొన్నారు.

# ఆచూకి దొరికే వరకు గాలింపు

- హోంమంత్రి చినరాజప్ప



యానాం : పసుపులంక రేవు దాటుతుండగా జరిగిన పడవ ప్రమాదంలో గల్లంతైన చిన్నారుల ఆచూకి దొరికే వరకు ఈ గాలింపు చర్యలు కొనసాగుతాయని హోంమంత్రి నిమ్మకాయల చినరాజప్ప తెలిపారు. మంగళవారం ఉదయం సముద్ర తీర ప్రాంతమైన భైరవపాలెం, సావిత్రినగర్‌లో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పడవ ప్రమాదాలు నివారించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందన్నారు. రేవు దాటే టప్పుడు పడవ ఎక్కేవారికి రక్షణ కోసం లైఫ్ జాకెట్లను తప్పనిసరిగా ధరించాలని ఆ దిశగా అన్ని ఏర్పాట్లుచేస్తున్నట్లు తెలిపారు. పసుపులంక రేవులోని లైఫ్ జాకెట్లను ఏర్పాటుచేసామని వాటిని ఇప్పుడు పంపిణీ చేయడం జరిగింద న్నారు. రేవు దాటేందుకు పంటిని ఏర్పాటుచేసి దానిపై గజ ఈతగాళ్ళను నియమించడం జరిగిందన్నారు. వరద ఉధృతి అధికంగా ఉండటంవలన ఈ మృతదేహాలు లభ్యం కావ డంలేదన్నారు. ఈ ఘటన బాధిత కుటుంబాలకు తీరని శోకం మిగులిస్తుందన్నారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వ పరంగా ఆదుకోవడానికి ఎమ్మెల్యేలు అందరూ ముఖ్యమంత్రికి చెప్పడం జరిగిందన్నారు. ఎవరికి ఏకష్టం వచ్చినా ప్రభు త్వం చిత్తశుద్ధితో పరిష్కరించడానికి కృషిచేస్తుం దన్నారు. కోనసీమలో ఇతర జిల్లాలోని పడవ ప్రమాదాలు నివారించేందుకు ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రతికూల పరిస్థి తులలో విద్యార్థినిల ఆచూకీ కోసం విరామం లేకుండా గాలిస్తున్న బృందాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆచూకి లభ్యమయ్యేవరకు ఈ చర్య అపరేషన్ సాగుతుందని ఆయన స్పష్టంచేశారు. యానాం ప్రభుత్వం అన్ని విధాలుగా సహాయస హ కారాలు అందిస్తుందని ఆయన తెలిపారు.

# ఎస్ పి జి ఎల్ కాంట్రాక్ట్ కార్మికులు వంటావార్పు కార్యక్రమం



కొత్తపల్లి: కొత్తపల్లి మండలం ఎస్పీ జీఎల్ లో కాంట్రాక్టు కార్మికులుగా పనిచేస్తున్న వారికి వేతనంలో 30 శాతం పెంచాలని ఐదు సంవత్స రాల సర్వీసు ఉన్న ప్రతి కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని కోరుతూ కాంట్రాక్టు కార్మికులు వంటావార్పు కార్యక్రమం చేపట్టారు ఈ కార్య క్రమంలో ఎస్‌పిజిఎల్ కాంట్రాక్ట్ వర్కర్ల యూని యన్ అధ్యక్షుడు జివిఎస్ ప్రసాద్ మాట్లాడుతూ గత మూడు నెలలుగా ఎస్పీ జీఎల్ యాజమా న్యానికి అనేకసార్లు కార్మికుల సమస్యలను తెలి యపరిచిన యాజమాన్యం స్పందించక పోవడం తో గత నెల రోజుల క్రితం సమ్మె నోటీసును అందజేశామని ఆయన యాజమాన్యం పట్టించు కోకుండా మొండివైఖరితో ప్రదర్శిస్తుందని తప్ప నిసరి పరిస్థితుల్లో సమ్మెకు దిగాల్సి వచ్చిందని మా డిమాండ్లు పరిష్కరించే వరకు సమ్మెను విర మించేది లేదని దీనిలో భాగంగా వంటావార్పు కార్యక్రమాన్ని చేపట్టామని తెలియపరిచారు.

## ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రతిబావంతులకు రెడ్డిస్ ఫౌండేషన్ వితరణ

భీమునిపట్నం: పాఠశాల అభివృద్ధి పథకంలో బాగంగా రెడ్డిస్ ఫౌండేషన్ ఆద్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, భీమిలి లో ఉన్న వివిధ పాఠశాల విద్యార్దులకు ఉపకార వేతనాల ప్రదనోత్సవం జరిగింది. 2018 మార్చిలో జరిగిన పదవతరగతి పరిక్షలలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రతిబావంతులైన విద్యార్థి ని విద్యార్దులకు ఉపకారవేతనాలు రెడ్డిస్ ఫౌండేషన్ అందించారు.

# పెండింగ్‌లో ఉన్న పిటిషన్లను తక్షణం పరిష్కరించండి

ఎపిఎల్‌సి పిటిషన్ల కమిటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం



విశాఖపట్నం: పెండింగ్‌లో ఉన్న పిటిషన్లను పరిశీలించిటవ ప్రజల సమస్యలను తక్షణం పరిష్కరించాల్సిందిగా ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ పిటిషన్ల కమిటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం ఉదాభవన్‌లో ఎపిఎల్‌సి పిటిషన్ల కమిటీ సభ్యులు, బచ్చుల అర్జునుడు, మంతెన వెంకట సత్యన్నారాయణరాజు, గంగుల ప్రభాకరరెడ్డిలు జివిఎంసి, ఉడా, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్, నర్సీపట్నం మున్సిపాలిటీ, సింహాచలం దేవస్థానం శాఖలకు సంబంధించి వచ్చిన 6 పిటిషన్లపై సవివరంగా సమీక్షంచారు. ఈ పిటిషన్లపై అధికారులు ఇచ్చిన వివరణలు సంతృప్తినివ్వడంతో 5 పిటిషన్లను (డ్రాప్డ్) ముగించినట్లు ప్రకటించారు.

ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పిటిషన్ల కమిటీ సమాజంలో ఉన్న సమస్యలను చర్చించుకునే వేదికని చట్టప్రకారం నిబంధనలకనుగుణంగా మానవతా దృక్పదంతో ఎవరికైనా సమస్యలుంటే పెండింగ్ లేకుండా డిస్పోజ్ చేయడమే కమిటీ ముఖ్యఉద్దేశ్యమన్నారు.

మాజీ శాసనమండలి సభ్యులు ఎంవిఎస్ శర్మ అనకాపల్లి బెల్లం వర్తకులకు, సింహాచలం దేవస్థానంలో ఎన్ఎంఆర్ ఉద్యోగులకు, నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలో మంచినీటి కొళాయిలకు సంబంధించి ఫిర్యాదులుచేశారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ శ్రీమతి జి.సృజన, యూసిడి పిడి శ్రీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు తెలుసుకునేందుకే గ్రామదర్శిని

## ఎమ్మెల్యే పంచకర్ల రమేష్‌బాబు



గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పంచకర్ల

యలమంచిలి రూరల్ : గ్రామాల్లో సమస్యలు తెలుసుకునేందుకే తెలుగుదేశం పార్టీ 'గ్రామ దర్శిని- గ్రామ వికాసం'' కార్యక్రమం ప్రవేశపెట్టినట్లు యలమంచిలి ఎమ్మెల్యే, విశాఖ రూరల్ జిల్లా తెలుగుదేశం పార్టీ ఆధ్యక్షులు పంచకర్ల రమేష్‌బాబు అన్నారు. మంగళవారం యలమంచిలి మండలములోని గూండ్రుబిల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామస్తులను కలిసి, వారి అవసరములను, సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. ప్రభుత్వ పరముగా అమలు చేయబడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకముల గురించి గ్రామస్తులకు తెలియ జేశారు. ఈసందర్భముగా ఇద్దరు లబ్ధిదారులకు 'చంద్రన్న భీమా' చెక్కులను అందజేశారు. అనంతరం, మండలములోని పులపర్తి గ్రామంలో పర్యటించారు.

ఈ కార్యక్రమములో ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, యలమంచిలి మండల పరిషత్ అధ్యక్షులు విజయ బాబు, మండల పార్టీ అధ్యక్షులు చిరంజీవి, స్థానిక సర్పంచ్, తెలుగు దేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరదనీటి గండిపడి నీటమునిగిన 200 ఎకరాలు



పల్లాచెరువుకు మదుం నిర్మాణంకు వీలుగా గట్టు తవ్విన ప్రదేశం ద్వారా వరద నీరు వెళుతున్న దృశ్యం

కొయ్యూరు : యు.చీడిపాలెం పరిధిలో నీరు చెట్టు పథకంలో మరమ్మత్తులు చేపట్టిన రెండు చెరువులు ఇటీవల కురిసిన వర్షాలకు చేరిన వరదనీటికి గండి పడి సుమారు 200 ఎకరాల పైబడి వరినాట్లకు సిద్దమైన నారుమడులు నీట మునిగాయి.

వివరాల్లోకి వెళితే యు.చీడిపాలెం గ్రామానికి ఆనుకొని పంచాయతీ కార్యాలయం పక్కనే ఉన్న పల్లాల చెర్వు, పల్లాలవీధికి ఆనుకొని ఉన్న ఎర్రచెరువు గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎర్రగొండ, ఉల్లిగుంట, కంపుమానుపాకల మీదుగా వచ్చే కొండవాగు ప్రవాహాల ద్వారా చేరిన వరదనీటికి నీట మునిగిపోగా మరికొన్ని నారుమడులు కొండ వాగు ప్రవాహంలో కొట్టుకుపోయి రైతాంగం తీవ్రంగా నష్టపోయారు. చెరువులు మరమ్మత్తు లతో రెండు పంటలకు వీలుగా సాగు నీరు సౌకర్యం కలుగుతుందని ఊహించిన రైతాంగంకు మదుముల నిర్మాణాల సకాలంలో జరపకపోవడంతో అధిక వర్షాలకు వరద నీరు చేరి గండిపడి రైతాంగంకు వ్యధాగా మిగిల్చాయి. ఇప్పటికైనా పూర్తిస్థాయిలో వర్షాలు రాకముందే మదుములు నిర్మాణాలు సత్వరం చేపట్టి రబీ సాగుకు అవసరమైన నీటి నిల్వ ఉండేలా చెరు వులు మరమ్మత్తులు చేయాలని యు.చీడిపాలెం రైతాంగంకోరుతున్నారు.

# రైతుల కోరిక మేరకే తాండవ నీరు విడుదల



మాట్లాడుతున్న తాండవ రిజర్వాయర్ చైర్మన్ కొండబాబు

నాతవరం : రైతుల కోరిక మేరకే తాండవ నీరు విడుదల చేస్తామని తాండవ రిజర్వాయర్ చైర్మన్ పారుపల్లి కొండబాబు, తాండవ డిఈ రాజేంద్రకుమార్ పేర్కొన్నారు. తాండవ తాండవ రైతు విశ్రాంతి భవనంలో నీటి సంఘం అధ్యక్షులు, కార్యదర్శులతో మంగళవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటి విడుదలకు ముందే కాలువ పనులను పూర్తి చేయాలని నీటి సంఘం అధ్యక్షులకు సూచించారు. నీటి సంఘం అధ్యక్షుల నిర్ణయం మేరకు రైతులతో సమావేశం ఏర్పాటు చేసి మంత్రి అయ్యన్న చేతుల మీదుగా నీటిని విడుదల నిర్ణయించామన్నారు. త్వరలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి విడుదల తేదీని ప్రకటిస్తామన్నారు. ఈ కార్య క్రమంలో కార్య దర్శులు పాల్గొన్నారు.

## వచ్చెనెల మొదటివారంలో వైకాపా అధ్యక్షులు

# వైయస్. జగన్ ప్రజాసంకల్పయాత్ర



గాజువాక : వైకాపా అధ్యక్షులు వైయస్ జగన్ తలపెట్టిన ప్రజాసంకల్పయాత్ర గాజువాకలో వచ్చెనెల మొదటి వారంలో జరగనున్నదని నియోజకవర్గ వైకాపా సమన్వయకర్త తిప్పల నాగిరెడ్డి తెలిపారు. మంగళవారం పార్టీ కార్యా లయంలో కార్యకర్తల విస్తృత సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ వైయస్‌జగన్ ప్రజసంకల్పయాత్రలో పార్టీ శ్రేణుఉ అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. అదే రోజు భారీ భహిరంగ సభ జరగనున్నదని, దీనిని జయప్రదం చేయాలని అన్నారు. అలాగే వార్డు బూత్ స్థాయి కమిటీల శిక్షణాతరగతులను ఈ నెల 22న జరగనున్నట్లు తెలిపారు. బిసిరోడ్డులోగల టియన్‌ఆర్ ఫంక్షన్‌హాల్‌లో భూత్ కమిటీలకు, అనుబంధ సంఘాలకు శిక్షణాతరగతులను నిర్వ హించనున్నారని వాటికి తప్పక హాజరుకావాలని తెలిపారు. ఈ కార్య క్రమంలో వైకాపా నేతలు మార్ధపూడి పరదేశి, వెంపాడ అప్పారావు, శ్రీనివాస్, కొయ్యభారతి, రెడ్డి జగన్నాధం, పల్లా చినతల్లి, నక్క వెంకటరమణ, రాజానరామారావు, కటికల కల్పన, ఇల్లపు ప్రసాద్, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చిత్రభాను

## 'ఎన్టీఆర్' చిత్రం చేయడానికి కారణం అదే..



ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఎన్టీఆర్ బయోపిక్ ద్వారా బాలీవుడ్ నటి విద్యా బాలన్ తెలుగు సినిమా పరిశ్రమలో అడుగుపెడుతున్న సంగతి తెలిసిందే. ఎన్టీఆర్ బయోపిక్‌లో ఎన్టీఆర్ సతీమణి బాసవతారకం పాత్రను ఆమె పోషిస్తున్నారు. ఈ పాత్రలో విద్యాబాలన్‌ను నటింపజేసేందుకు బాలక ృష్ణ స్వయంగా ముంబై వెళ్లి ఆమను ఒప్పించారు కూడా. పాత్ర ఔచిత్యం గురించి తెలుసుకొన్న ఆమె బవసతారకం పాత్రలో కనిపించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎన్టీఆర్ బయోపిక్‌లోని బసవతారకం పాత్రపై విద్యాబాలన్ ఇటీవల స్పందించారు. ఎన్టీఆర్ భార్యగానే బసవతారకం అందరికి తెలుసు. కానీ ప్రజాదరణ పొందిన వ్యక్తి కాకుండా కేవలం గ ృహిణి మాత్రమే. కానీ ఆ పాత్రలో చాలా భావోద్వేగాలు ఉన్నాయి అని విద్యాబాలన్ పేర్కొన్నారు. ఎన్టీఆర్ భార్యగా బాసవతారకం గురించి అందరికి తెలుసు. కానీ ఆమె వ్యక్తిగత జీవితం గురించి ఎవరికీ తెలియదు. బసవతారకంలో ఉన్న గొప్పతనమే ఆ పాత్రను చేయడానికి నాలో ఆసక్తి కలిగించింది. అందుకే ఆ పాత్రను చేస్తున్నాను అని విద్యాబాలన్ చెప్పారు.

ఎన్టీఆర్ ప్రజా జీవితానికి ఈ పాత్రకు సంబంధం ఉండదు. నటుడిగా ఎన్టీఆర్‌కు అండగా నిలిచిన ఆ పాత్ర తీరు నన్ను ఆకట్టుకొన్నది. ఈ పాత్రలో ఒదిగిపోవడానికి ఇప్పటికే తగినంత కసరత్తు చేస్తున్నాను. తెలుగులో ఇది నాకు తొలి చిత్రం. చాలా ఉత్సాహంగా ఉంది. తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకొంటాననే భావన నాలో ఉంది అని విద్యాబాలన్ ఓ ప్రశ్నకు సమాధానం ఇచ్చారు.

గౌతమి పుత్ర శాతకర్ణిని తెరకెక్కించిన క్రిజ్ జాగర్లముడి ఎన్టీఆర్ చిత్రానికి డైరెక్షన్ చేస్తున్నాను. ఈ చిత్రంలో నారా చంద్రబాబు నాయుడిగా రానా దగ్గుబాటి కనిపిస్తారు.

## శ్రీరెడ్డికి ఎదురుదెబ్బ.. చెన్నైలో కేసు?





తమిళ సినీ పరిశ్రమ ప్రముఖులపై విరుచుకుపడుతున్న శ్రీరెడ్డికి షాకిచ్చేందుకు దర్శకుడు సుందర్ సీ సిద్ధమవుతున్నాడు. ప్రముఖ కుష్బూ భర్త అయిన సుందర్ సీపై శ్రీరెడ్డి దారుణమైన కామెంట్స్ చేసిన సంగతి తెలిసిందే. శ్రీరెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి సుందర్ సీ సిద్ధమవుతున్నట్టు సమాచారం. సుందర్ సీపై శ్రీరెడ్డి చేసిన వ్యాఖ్యలు ఇవే. హైదరాబాద్‌లో అరన్మనయ్ షూటింగ్ సందర్భంగా ఎగ్జిక్యూటివ్ నిర్మాత గణేష్‌తో కలిసి వెళ్లి సుందర్ సీని కలిశాను. ఆ రోజే నా ఫేస్‌బుక్ ఫ్రెండ్, సినిమాటోగ్రాఫర్ సెంథిల్ కుమార్‌ను కలిశాను. ఆ సందర్భంగా తన తదుపరి చిత్రంలో నాకు అవకాశం ఇస్తాను అని చెప్పారు. ఆ తర్వాత నన్ను నోవాటెల్‌కు రమ్మన్నాడు. శారీరక సుఖాన్ని ఇవ్వమని కోరాడు. ఆ తర్వాత ఏదో జరిగిపోయింది అని శ్రీరెడ్డి ఫేస్‌బుక్ పోస్టులో వెల్లడించింది. అంతేకాకుండా నటుడు, కొరియోగ్రాఫర్, దర్శకుడు లారెన్స్ రాఘవ, మరో హీరో శ్రీకాంత్‌పై కూడా శ్రీరెడ్డి దారుణమైన కామెంట్లు చేసింది. శ్రీరెడ్డి చేసిన ఆరోపణలపై లారెన్స్, శ్రీకాంత్ కూడా స్పందించారు. శ్రీరెడ్డి చేస్తున్న ఆరోపణలన్నీ అవాస్తవాలే. నిజం లేదు అని మీడియాకు ఓ ప్రకటన జారీ చేశారు. సినిమా అవకాశాల కోసం ఒకరిని సిఫారసు చేసే అలవాటు తనకు లేదని శ్రీకాంత్ వెల్లడించారు.


శ్రీరెడ్డి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలను సుందర్ సీ ఖండించారు. శ్రీరెడ్డి చేసిన వ్యాఖ్యల్లో వాస్తవం లేదు.

ఆమె చెప్పేదంతా అబద్ధమే. తనపై అవాస్తవ ఆరోపణలు చేస్తున్న శ్రీరెడ్డిపై కేసు నమోదు చేయనున్నాను. ఈ మేరకు న్యాయ నిపుణులతో చర్చిస్తున్నాను అని సుందర్ సీ చెప్పారు.

క్యాస్టింగ్ కౌచ్‌పై ఉద్యమిస్తున్నానని చెప్పుకొంటున్న శ్రీరెడ్డి ప్రస్తుతం చెన్నైలో ఉన్నారు. చెన్నై మీడియాలో ఆమె హల్‌చల్ చేస్తున్నారు. కొందరిపై తాను ఫిర్యాదు చేయనున్నట్టు ఇటీవల ఆమె మీడియాతో అన్నారు.

# రాంచరణ్, ఎన్టీఆర్ మల్టీస్టారర్ కథ అదుర్స్

## కానీ.. జక్కన్న చూపు ఆ ముద్దుగుమ్మలపైనేనా!







సౌత్ లో బిగ్గెస్ట్ మల్టీస్టారర్ చిత్రం కోసం రంగం సిద్ధం అవుతోంది. రాజమౌళి దర్శకత్వంలో ఎన్టీఆర్, రాంచరణ్ నటించబోతున్నారు. నవంబర్ లోనే షూటింగ్ ప్రారంభం కానున్నట్లు వార్తలు వస్తున్నాయి. కానీ భారీ బడ్జెట్ చిత్రం కావడంతో అన్ని పక్కాగా ఉండేలా రాజమౌళి చూసుకుంటున్నారు. అందుకే షూటింగ్ ప్రారంభం కావడం ఆలస్యం అవుతోంది. ఇదిలా ఉండగా ఈ చిత్ర కథ విషయంలో ఆసక్తికరమైన ప్రచారం జరుగుతోంది. రాజమౌళి చిత్రాలెప్పుడూ విభిన్న కథలతో తెరకెక్కుతుంటాయి. ఆ తరహా కథలని విజయేంద్ర ప్రసాద్ సిద్ధం చేస్తుంటారు. రాజమౌళి కోరిక మేరకు బ్రిటిష్ కాలం నేపథ్యంలో ఎన్టీఆర్, చరణ్ మల్టీస్టారర్ చిత్రం కోసం విజయేంద్ర ప్రసాద్ కథ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది.

ఈ చిత్రం స్వాతంత్ర పోరాటం గురించి కాకపోయినా ఆ చాలు మాత్రం ఉంటాయని వార్తలు వస్తున్నాయి. బ్రిటిష్ కాలం నాటి పరిస్థితులకు అనుగుణంగా సెట్స్ నిర్మించబోతున్నారు.





క్లైమాక్స్ విషయంలో మాత్రం రాజమౌళి అసంత ృప్తిగా ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. క్లైమాక్స్ లో మార్పులు చేర్పులపై చర్చలు జరుగుతున్నాయట. వీలైనంత త్వరగా స్క్రిప్ట్ వర్క్ ఫినిష్ చేసి ప్రీ ప్రొడక్షన్ వర్క్ ప్రారంభించాలని రాజమౌళి భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ఈ చిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్ గా నటించబోతున్నట్లు చాలా రోజులుగా ప్రచారం జరుగుతోంది. హాట్ బ్యూటీ పూజా హెగ్డేని కూడా సంప్రదిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ మోద్దాం వ్యవహారంపై రాజమౌళి కాంపౌండ్ నుంచి అధికారిక ప్రకటన రావలసి ఉంది.త్రివిక్రమ్ దర్శకత్వంలో ఎన్టీఆర్ అరవింద సమేత చిత్రంలో నటిస్తున్నాడు. ఇక రాంచరణ్ బోయపాటి సినిమాతో బిజీగా ఉన్నాడు. రాజమౌళి షూటింగ్ ప్రారంభించే సమయానికి ఈ రెండు చిత్రాలు పూర్తి కానున్నాయి.

# నేను ఏ పార్టీలోనూ చేరను

**మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్**

అమరావతి: మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలవడం రాజకీయ ప్రాధాన్యత సంతరించుకుంది. ఇద్దరూ దాదాపు గంటకు పైగా సమావేశమై వివిధ అంశాలపై చర్చించారు. ఈ భేటీ అనంతరం ఉండవల్లి మీడియాతో మాట్లాడుతూ.. విభజన చట్టంపై తాను గతంలో రాసిన లేఖపై చర్చించేందుకే సీఎం పిలిపించారని ఉండవల్లి తెలిపారు. పార్లమెంటులో దీనిపై ఎలా వ్యవహరించాలో సీఎంకు సలహా ఇచ్చినట్లు తెలిపారు. విభజన బిల్లును తలుపులు మూసి ఆమోదించారని గతంలో మోదీనే అన్నారని ఈ సందర్భంగా గుర్తుచేశారు. ప్రధాని వ్యాఖ్యలపై సమాధానం చెప్పాలని పార్లమెంట్‌లో చర్చకు నోటీసు ఇవ్వాలని చంద్రబాబుకు చెప్పానని తెలిపారు. అలాగే, విభజన జరిగిన తీరుపై తాను రాసిన పుస్తకాన్ని చంద్రబాబుకు అందజేశానన్నారు. విభజన బిల్లు ఆమోదం తీరు చట్టవిరుద్ధమన్నారు. విభజన చట్టవిరుద్ధంగా జరిగిందని పేర్కొంటూ స్వల్ప కాలిక చర్చకు నోటీసు ఇవ్వాలని చెప్పానన్నారు. పార్లమెంట్‌లో ఎలా పోరాడాలో కొన్ని సూచనలు ఇచ్చానని, నిర్ణయం వారిదేనని ఉండవల్లి తెలిపారు. తానే పార్టీలో లేనని, ఏ పార్టీలోనూ చేరబోనని ఆయన స్పష్టంచేశారు. వైకాపా ఎంపీల రాజీనామాలు సరైన నిర్ణయం కాదని అభిప్రాయపడ్డారు.

**తిరుమల ఆలయం మూసివేతపై ... అభిప్రాయాలు తెలియజేయండి**

## 24న తుది నిర్ణయం తీసుకుంటాం

**తితిదే బోర్డు వెల్లడి**



తిరుమల: మహాసంప్రోక్షణ సందర్భంగా శ్రీవారి ఆలయాన్ని కొద్దిరోజుల పాటు పూర్తిగా మూసివేయాలని తీసుకున్న నిర్ణయంపై భక్తులు తమ అభిప్రాయాలు తెలియజేయాలని తితిదే ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ కోరారు. ఈ నెల 24న తితిదే బోర్డు సమావేశం ఉన్నందున అప్పటిలోగా భక్తుల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుని తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. మహా సంప్రోక్షణ సమయంలో పరిమిత సంఖ్యలో భక్తులను అనుమతించినా ఎక్కువ సంఖ్యలో వస్తే మిగిలిన వారు ఇబ్బంది పడతారనే ఆ నిర్ణయం తీసుకున్నామన్నారు. దీనిపై సోషల్‌మీడియాలో జరుగుతున్న ప్రచారంపై ఈవో అసంతృప్తి వ్యక్తం చేశారు. మహాసంప్రోక్షణ సమయంలో రోజుకు 3-4 గంటల పాటు రెండు విడతలుగా దర్శనం కల్పించాలా? అని యోచిస్తున్నట్లు తెలిపారు. తితిదేకు భక్తుల ప్రయోజనాలే ముఖ్యమని.. బోర్డు సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు ఇబ్బంది కలిగించేలా ఉంటే మార్చుకునేందుకు వెనుకాడబోమన్నారు. భక్తుల అభిప్రాయాలను బట్టి 24న నిర్ణయం తీసుకున్నాకైనా సోషల్‌మీడియాలో ఆరోపణలు ఆగుతాయని ఆశిస్తున్నట్లు ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ అన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరిస్తా

## ఏపిడబ్ల్యుజెఎఫ్‌కు జగన్ హామీ



కాకినాడ/పెదపూడి : వైఎస్సార్‌సీపీ అధికారంలోనికి వచ్చిన వెంటనే రాష్ట్రంలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కరిస్తానని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హామీ ఇచ్చారు. ప్రజాసంకల్ప పాదయాత్రలో భాగంగా పెదపూడి మండలం కరకుదురులో మంగళవారం ఏపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ సలీమ్ ఆధ్వర్యంలో పెదపూడి మండలం పాత్రికేయుల బృందం జగన్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు.

ఈ సందర్భంగా జర్నలిస్టుల సమస్యలను జగన్ దృష్టికి సలీమ్ తీసుకువెళ్లారు. జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు దాడి చేసిన వారిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి మాదిరిగా కఠినంగా శిక్షించడానికి ప్రత్యేక చట్టాన్ని తీసుకురావాలని కోరారు. జర్నలిస్టులందరికి ఇండ్ల స్థలాలు కేటాయించి పక్కా గృహాలు నిర్మించేలా ప్రభుత్వం సబ్సిడీతో కూడిన రుణాన్ని మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. చిన్న, మధ్యతరహా పత్రికలకు పూర్తిస్థాయిలో అక్రిడేషన్లు మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వం నుండి ప్రకటనలు జారీ చేసేలా చర్యలు తీసుకోవాలని సలీమ్ కోరారు. సమస్యలన్నింటిని జగన్ ఆలకించి సానుకూలంగా స్పందించారు.

తాను ముఖ్యమంత్రి కాగానే జర్నలిస్టులకు ఇండ్లస్థలాలతో పాటు పక్కా గృహాలను నిర్మిస్తానని జగన్ తెలిపారు. ఒక కమిటిని ఏర్పాటు చేసి ప్రత్యేక చట్టం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు.

జగన్‌ను కలిసిన వారిలో పాత్రికేయులు కర్రి సత్తిబాబు, వారణాసి శ్రీనివాసరావు, వుండ్ర సత్యనారాయణ, ఆరుమిల్లి శ్రీనివాసరావు, వల్లూరి సత్యనారాయణ, తదితరులు ఉన్నారు.

# అమర్‌నాథ్ యాత్రికులపై భారీ ఉగ్రదాడికి కుట్ర

**యాత్రికులకు భద్రత కట్టుదిట్టం**



దిల్లీ: అమర్‌నాథ్ యాత్రికులను లక్ష్యంగా చేసుకుని జమ్ముకశ్మీర్‌లో ఉగ్రదాడికి పాల్పడేందుకు లష్కరే తోయిబా ఉగ్రవాదులు కుట్ర పన్నుతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు విశ్వసనీయ వర్గాల నుంచి సమాచారం రావడంతో కశ్మీర్ పోలీసులు భద్రతను కట్టుదిట్టం చేశారు. కశ్మీర్ వ్యాప్తంగా హైఅలర్ట్ ప్రకటించారు.

రైజింగ్ కశ్మీర్ ప్రతిక సంపాదకుడు సుజాత్ బుఖారీ ఇటీవల దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్యలో నిందితులుగా అనుమానిస్తున్న లష్కరే తోయిబా ఉగ్రవాదులు .. తాజాగా అమర్‌నాథ్ యాత్రికులపై దాడికి కుట్ర పన్నుతున్నట్లు విశ్వసనీయ వర్గాలు హెచ్చరించాయి. ఇందుకోసం లష్కరే తోయిబా భారీగా ఉగ్రవాదులను నియమించుకుంటోందని, వారి ద్వారా భద్రతా సిబ్బంది నుంచి ఆయుధాలను దొంగలిస్తోందని సదరు వర్గాలు పేర్కొన్నాయి. గతేడాది కంటే ఈసారి భారీ దాడులు చేయాలని లష్కరే ప్లాన్ చేస్తున్నట్లు తెలిపాయి.

బుఖారీ హత్య కేసులో ప్రధాన నిందితులైన నవీద్ జట్, ఆజాద్ అహ్మద్ మాలిక్ ఇంకా కలిసే ఉన్నట్లు మాకు సమాచారం అందింది. వీరిద్దరూ కలిసి గతేడాది అమర్‌నాథ్ యాత్రికులపై జరిగిన దాడిలాగే ఈసారి కూడా ఉగ్రదాడి చేయాలని ప్రయత్నిస్తున్నట్లు హెచ్చరికలు వచ్చాయి అని ఉన్నతస్థాయి అధికారి ఒకరు మీడియాకు వెల్లడించారు. అంతేగాక.. కశ్మీర్‌కు చెందిన కొందరు యువకులు పాకిస్థాన్ వెళ్లి అక్కడ 2 నుంచి 4 వారాల పాటు ఉగ్రవాదుల శిబిరంలో శిక్షణ తీసుకుంటున్నట్లు సదరు వర్గాలు పేర్కొంటున్నాయి. తిరిగొచ్చి కశ్మీర్‌లోని ఉగ్రవాద బృందాల్లో చేరుతున్నట్లు తెలిపాయి.

గతేడాది జులై 10న అమర్‌నాథ్ యాత్రికులు ప్రయాణిస్తున్న బస్సుపై లష్కరే ఉగ్రవాదులు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో 8 మంది యాత్రికులు ప్రాణాలు కోల్పోయారు. కాగా.. ఈ దాడికి ప్రధాన సూత్రధారి అయిన అబు ఇస్మాయిల్ గతేడాది సెప్టెంబరులో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హతమయ్యాడు.

## అంతర్జాతీయ అకౌంటింగ్ పరీక్షలో గీతం విద్యార్థుల ప్రతిభ

సాగర్‌నగర్ : ప్రపంచదేశాలలో విశేష గుర్తింపు పొందిన అసోసియేషన్ ఆఫ్ ఛార్టర్డ్ సర్టిఫైడ్ అకౌంటెంట్స్ (ఎసిసిఎ) నిర్వహించిన అంతర్జాతీయ అకౌంటింగ్ పరీక్షలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ విద్యార్థులు సత్తా చాటారు.
బికామ్ (ఆనర్స్) డిగ్రీ కోర్సు అభ్యసిస్తున్న గీతం విద్యార్థులకు సమాంతరంగా ఎసిసిఎ లో శిక్షణ ఇస్తున్నామని తద్వారా రికార్డు స్థాయిలో 30 మంది విద్యార్థులు అత్యంత క్లిష్టమైన పేపర్లు ఫైనాన్సియల్ రిపోర్టింగ్, ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్, ఆడిట్ అండ్ ఎస్యూరెన్స్ వంటి వాటిలో సహితం ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణత సాధించారని ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ పి.షీలా తెలిపారు. ఎసిసిఎ ఉత్తీర్ణత సాధించిన వారికి ప్రపంచంలోని 118 దేశాలలో ఉద్యోగావకాశాలు లభిస్తాయన్నారు.ఎసిసిఎ పరీక్షలలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించారు.

## కేంద్రంపై మళ్లీ తెదేపా అవిశ్వాస అస్త్రం

దిల్లీ: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన హామీల సాధన పోరాటంలో తెదేపా మరో అడుగు ముందుకేసింది. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న నేపథ్యంలో తెదేపా మళ్లీ కేంద్రంపై అవిశ్వాస అస్త్రాన్ని సంధించింది. విభజన హామీల సాధన కోసం కేంద్రంపై పోరాటాన్ని తీవ్రతరం చేసిన తెదేపా మంగళవారం తాజాగా లోక్‌సభలో అవిశ్వాస తీర్మానాన్ని ఇచ్చింది. ఇప్పటికే ఆ పార్టీ ఎంపీలు పలు రాష్ట్రాల్లో పర్యటించి ఆయా పార్టీల నేతలతో భేటీ అయి తమకు మద్దతుగా నిలవాలని కోరుతూ చంద్రబాబు రాసిన లేఖను వారికి అందజేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు తెదేపా ఎంపీ కేశినేని నాని మంగళవారం కేంద్రంపై అవిశ్వాస తీర్మానానికి సంబంధించి లోక్‌సభ సెక్రటరీ జనరల్‌కు లేఖ రాశారు.

నేడు జరిగే సభా కార్యకలాపాల జాబితాలో ఈ అవిశ్వాస తీర్మానాన్ని చేర్చాలని కోరారు.

రాష్ట్ర విభజన హామీల సాధనే లక్ష్యంగా గతంలో జరిగిన పార్లమెంట్ సమావేశాల్లో తెదేపా, వైకాపా సభ్యులు పోటాపోటీగా పలుమార్లు అవిశ్వాస తీర్మానాలు ఇచ్చినప్పటికీ అన్నాడీఎంకే సభ్యులు కావేరీ బోర్డు కోసం చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో సభ ఆర్డర్‌లో లేదంటూ సభాపతి సుమిత్రా మహాజన్ చెప్పడం, సభ్యులు ప్లకార్డులతో నినాదాలు చేయడంతో వాయిదాల పరంపరతో సభా కార్యకలాపాలు స్తంభించిన విషయం తెలిసిందే. తాజాగా తెదేపా ఇచ్చిన అవిశ్వాస తీర్మానంతో ఈ వర్షాకాల సమావేశాల్లో ఎలాంటి పరిణామాలు చోటుచేసుకుంటాయనే దానిపై ఆసక్తి నెలకొంది.

## ఏపీలో ఐపీఎస్‌ల బదిలీలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో ఐపీఎస్ అధికారుల బదిలీలు జరిగాయి. ఏపీ ప్రభుత్వం 9 మంది ఐపీఎస్‌లను ట్రాన్స్‌ఫర్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. విజయవాడ నగర పోలీస్ కమిషనర్‌గా సీఐడీ చీఫ్ ద్వారకా తిరుమలరావు నియమితులయ్యారు. దీంతో గౌతమ్ సవాంగ్ బదిలీతో విజయవాడ పోలీస్ కమిషనర్‌గా ఎవరు నియమితులవుతారనే ఉత్కంఠకు ప్రభుత్వం మంగళవారం తెరదించింది. కొంత కాలంగా ఐపీఎస్ అధికారుల బదిలీలపై చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. డీజీపీగా ఆర్పీ ఠాకూర్ నియామకంతో బదిలీల్లో ఎట్టకేలకు కదలిక వచ్చింది.

**విజయవాడ కమిషనర్ - ద్వారకా తిరుమలరావు**
**విశాఖపట్నం కమిషనర్- మహేశ్ చంద్రా లడ్డా**
**విజయవాడ అడిషనల్ సీపీ- యోగానంద్**
**ఏలూరు రేంజ్ డీఐజీ - రవికుమార్ మూర్తి**
**తుళ్లూరు ఏఎస్పీగ- బి.కృష్ణారావు**
**రంపచోడవరం ఏఎస్పీ- రాహుల్ దేవ్ సింగ్**
**రాజమహేంద్రవరం అర్బన్ ఎస్పీ షేమూషి**
**విజయవాడ క్రైమ్ డీసీపీ- రాజకుమారి**
**రాజమహేంద్రవరం అర్బన్ ఏఎస్పీగా**
**అజితలు** బదిలీ అయ్యారు.

చదవండి..
చదివించండి..
**విజయభాను**

**LOANS / లోన్స్**
**HAPPY HOMES**
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
**94902 33750**

## టాప్-10లో విరాట్ కోహ్లి

లీడ్స్: టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి మరో అరుదైన క్లబ్‌లో చేరిపోయాడు. వన్డేల్లో అత్యధిక ఫిఫ్టీ ప్లస్ స్కోర్లు సాధించిన జాబితాలో కోహ్లి పదో స్థానాన్ని ఆక్రమించాడు. ఇంగ్లండ్‌తో మూడో వన్డేలో కోహ్లి హాఫ్ సెంచరీ సాధించాడు. 56 బంతుల్లో అర్ధ శతకం? నమోదు చేసిన కోహ్లి.. వన్డేల్లో యాభైకి పైగా పరుగుల్ని 83 సార్లు సాధించాడు. ఫలితంగా టాప్-10లో కోహ్లి నిలిచాడు. ఈ క?మంలోనే వెస్టిండీస్ దిగ్గజ ఆటగాడు బ్రియాన్ లారా(82) రికార్డును కోహ్లి బ్రే?క్ చేశాడు. కోహ్లి సాధించిన 83 అత్యధిక యాభైకి పైగా స్కోర?లో 35 సెంచరీలు ఉండగా, 48 హాఫ్ సెంచరీలున్నాయి.

ఈ జాబితాలో సచిన్ టెండూల్కర్ (145) తొలి స్థానంలో ఉండగా, సంగక్కార(118) రెండో స్థానంలో ఉన్నాడు.

ఆపై రికీ పాంటింగ్(112), కల్లిస్(103), మహేల జయవర్ధనే(96), జయసూర్య(96), రాహుల్ ద్రవిడ్(95), సౌరవ్ గంగూలీ(94), ఇంజమాముల్ హక్(93)లు ఉన్నారు. ఇంగ్లండ్‌తో మూడో వన్డేలో కోహ్లి(71బీ 72 బంతుల్లో 8 ఫోర్లు) నాల్గో వికెట్‌గా పెవిలియన్ చేరాడు.

# ఉపాధి హామీ కింద గ్రామాలకు బి.టి.రోడ్లు

**- 100 కి.మి.బి.టిరోడ్ల నిర్మాణానికి శాసనసభ్యులు, సర్పంచ్‌ల ఆమోదంతో ప్రతిపాదనలు**

**- సిసిరోడ్లు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామ పంచాయితీ భవనాల నిర్మాణాలను వేగవంతం చేయాలి**

**- జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్**



విశాఖపట్నం: జిల్లాలో రోడ్లు సౌక ర్యాలు లేని గ్రామాలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద బి.టి.రోడ్ల నిర్మాణాలకై ప్రతి పాదనలు వెంటనే అందజేయాలని జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్ పంచాయితీ రాజ్‌శాఖ ఇంజనీర్లను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డ్వామా, పంచాయితీరాజ్, గిరిజన సంక్షేమం, చిన్ననీటి పారుదలశాఖ అధికారులతో ఆయన సమావేశమై ఉపాధి హామీ పనుల ప్రగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద జిల్లాలో ఈ ఏడాది 100 కి.మి.మేర బి.టిరోడ్లను నిర్మాంచాలనే లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందన్నారు. ఉపాధిహామీ పనుల నిర్వహణకు ఎటువంటి నిధుల కొరత లేదని, మంజూరు చేసిన పనులన్నింటినీ సకాలంలో పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో డ్వామా పి.డి.కల్యాణ చక్రవర్తి, వేణుగోపాల్, రోడ్లు, భవనాలశాఖ ఎస్ఇ, చిన్న, మధ్య తరహా నీటిపారుదలశాఖ ఎస్ఇ తదితరులతో పాటు ఆయా శాఖలకు చెందిన ఇఇలు, డిఇలు పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com